# రాపిడ్

## సామర్థ్యలోపాలను గుర్తించుటకు సమీపించుట మరియు ప్రోగ్రామింగ్

### బాల్యంలో సామర్థ్యలోపాల తొలిదశ గుర్తింపు మరియు నివారణకై మూలస్థాయి కార్యకర్తలకొఱకు ప్యాకేజి


రచయితలు

డా॥ అమర్‌జ్యోతి పెర్సా

శ్రీ టి.సి. శివకుమార్

డా॥ జయంతి నారాయణ్

శ్రీమతి మాధవీ లతాకారి



**జాతీయ మానసిక వికలాంగుల సంస్థ**

(సామాజిక న్యాయ మరియు అధికారిత మంత్రాలయము, భారత ప్రభుత్వము)

మనోవికాస్‌నగర్, సికింద్రాబాద్ - 500 009. ఆంధ్రప్రదేశ్, భారతదేశము.

తంతి : మనోవికాస్ దూరవాణి : 040-27751741 ఫ్యాక్స్ : 040-27750198

ఇ-మేల్ :hyd1_nimhldhk@sancharnet.in వెబ్‌సైట్ :www.nimhindia.org

రాపిడ్ - సామర్థ్యలోపాలను గుర్తించుటకు సమీపించుట మరియు ప్రోగ్రామింగ్

రచయితలు డా॥ అమర్‌జ్యోతి పెర్షా
శ్రీ టి.సి. శివకుమార్
డా॥ జయంతి నారాయణ్
శ్రీమతి మాధవీ లతాకారి

కాపీరైట్ © 2003
జాతీయ మానసిక వికలాంగుల సంస్థ
సికింద్రాబాదు - 500 009.

సర్వహక్కులు సురక్షితము

ISBN 81 89001 16 7

Printed at : Sree Ramana Process Pvt. Ltd.,
Secunderabad - 500 003. Ph : 040-27811750

# విషయ సూచిక


| క్రమసంఖ్య | విషయము | పుటసంఖ్య |
|---|---|---|
| | భూమిక | V |
| | ఉపోద్ఘాతము | VII |
| | పుస్తకాన్నిగూర్చి... | IX |
| | కృతజ్ఞతలు | XI |
| | పరిచయము | XIII |
| 1. | సామర్థ్యలోపాలు | 01 |
| 2. | సామర్థ్యలోపాలకు గల కారణాలు | 05 |
| 3. | సామర్థ్యలోపాలను నిరోధించు విధానము | 15 |
| 4. | దృష్టిలోపము | 24 |
| 5. | వినికిడిలోపము (చెవుడు) | 35 |
| 6. | పిల్లలలో మాట్లడడంలో లోపం | 49 |
| 7. | శిశువులలో చలనాంగాల లోపం | 54 |
| 8. | సెరిబ్రల్ పాల్సీ | 58 |
| 9. | బుద్ధిమాంద్యత | 64 |

10. అనుబంధం - 1 71

శిశుపోషణా పద్ధతులపై సమాచార సూచనా బ్రోచర్లు

- మీ పసిబిడ్డ (పుట్టుక - 1వ నెల)
- బిడ్డ పరిశీలనా శక్తిని గమనించండి (2-6 నెలలు)
- అవకాశం కల్పించండి నేర్చుకోవడం గమనించండి (6-12 నెలలు)
- నా ఆటపాటలు (12 - 18 నెలలు)
- శిశుపోషణ
- పసిపిల్లలకు తీసుకోవలసిన జాగ్రత్తలు
- గృహ పరిసర శుభ్రత
- బాల్యంలో వచ్చు సాధారణ వ్యాధులు
- కుటుంబ నియంత్రణ
- మంచి తల్లి అగుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు
- మీ బిడ్డ వినికిడి శక్తిని పరీక్షించుకోండి
- ఆట పాటలు
- ప్రథమ చికిత్స

11. అనుబంధం - 2

వ్యాధినిరోధక కార్డు 119

12. అనుబంధం - 3

ప్రభుత్వమిచ్చే ప్రయోజనాలు 125

13. అనుబంధం - 4

ప్రారంభిక గుర్తింపునకు పరీక్షా పట్టిక 139

डॉ. एल. गोविन्द राव
निदेशक
Dr. L. GOVINDA RAO
Director

राष्ट्रीय मानसिक विकलांग संस्थान
(सामाजिक न्याय और अधिकारिता मंत्रालय, भारत सरकार)
NATIONAL INSTITUTE FOR THE MENTALLY HANDICAPPED
(Ministry of Social Justice and Empowerment, Government of India)

20th August 2003

# భూమిక

బివాకో మిలీనియం ఫ్రేమ్‌వర్క్ ప్రకారము, ఆసియా మరియు పసఫిక్ మహాసముద్ర క్షేత్రంలో వికలాంగులైన వ్యక్తులకు నిర్వహింపబడిన సమావేశంలో, అవరోధరహిత మరియు హక్కుల ఆధారిత సమాజంలో వికలాంగుల ద్వితీయ ఆసియా మరియు పసఫిక్ మహాసముద్ర దశాబ్ది (2003-2012) సందర్భంలో ప్రారంభిక గుర్తింపు, ప్రారంభిక మధ్యవర్తిత్వము మరియు శిక్షణా ప్రాధాన్యత ప్రాముఖ్యతను సంతరించుకొని, కాంతిప్రసారము గావింపబడిన ఏడింటిలో నొక్కటైనది. దీనివలన సామర్థ్యలోపంగల శిశువులకు గరిష్ఠస్థాయిలో ప్రయోజనం కలిగించుటకు తల్లిదండ్రులకు మరియు వారి కుటుంబాలకు సహాయము మరియు శిక్షణావకాశమును అందించడానికి వీలు కలుగుతుంది. కార్యాచరణ ఫ్రేంవర్కులో ఇది పేర్కొనబడినది. సామర్థ్యలోపంగల శిశువులు మరియు చిన్న పిల్లలలో ప్రాథమిక పరిశీలన, గుర్తింపు మరియు మధ్యవర్తిత్వమునందించుటకుగాను వారి తల్లిదండ్రులు, సంరక్షకులకు సహాయము, శిక్షణనిచ్చుటలో విఫలమైన యెడల రెండవమారు సామర్థ్యలోపములు గలిగే పరిస్థితి యుత్పన్నమై, వారు నిత్యావసరములను అందుకునే సామర్థ్యము పరిమితమవుతుంది.

ఫ్రేంవర్క్‌లో నిర్దేశింపబడిన ఒక లక్ష్యము ప్రకారము దక్షిణాసియాలోని అన్నిప్రభుత్వముల ద్వారా 2012 కల్లా శిశువులు మరియు చిన్నపిల్లలందరికీ (పుట్టుక నుండి 4 సంవత్సరముల వయస్సువరకు) సామాజికాధారిత, ప్రారంభిక, మధ్యవర్తిత్వ సేవలన్నీ లభ్యం కావింపబడతాయి. వారి కుటుంబాలకందింపబడిన సహాయము, ప్రశిక్షణవలన వారి జీవితానికి సమర్థత లభిస్తుంది. అతిచిన్నవయస్సులోనే బాల్యములోని సామర్థ్యలోపములను ప్రభుత్వాలు గుర్తించాలని లక్ష్యము 9లో నిర్దేశింపబడినది.

వికలాంగులైన శిశువులలో ప్రారంభిక గుర్తింపు మరియు ప్రాథమిక మధ్యవర్తిత్వము భారత ప్రభుత్వానికి ఒక ప్రధానాంశము. ప్రారంభిక గుర్తింపు మరియు ప్రారంభిక మధ్యవర్తిత్వ రంగములో ముందు గుర్తింపు మరియు ముందు మధ్యవర్తిత్వము ద్వారా సామర్థ్యాల కల్పనపై వెలుగు ప్రసరింపబడింది. ప్రారంభిక గుర్తింపు మరియు ప్రాథమిక మధ్యవర్తిత్వముల మీద గత రెండు దశాబ్దములుగా NIMH లో మేము పనిచేస్తున్నాము. మేము ముందు గుర్తింపునకు సేవానమూనాలను, ముందు పరీక్షణకై సామగ్రిని, అంగవైకల్యముగల శిశువులలో మధ్యవర్తిత్వమునకు శిక్షణ సామగ్రిని అభివృద్ధి చేయగలిగాము.

ఈ దిశలో వెలువడిన ప్రాజెక్టులలో "బాల్యములోని సామర్థ్యలోపనివారణ మరియు ప్రాథమిక గుర్తింపునందు మూలస్థాయి కార్యకర్తల కొరకు శిక్షణా నమూనాలను అభివృద్ధి పరచుట కొరకు తయారుచేయబడిన ఈ పుస్తకము" ఒకటి. ప్రస్తుతము నివారణ మరియు ప్రాథమిక గుర్తింపు పై కాంతి ప్రసారము గావింపబడినందున ఈ పుస్తకము ప్రాధాన్యతను సంతరించుకున్నది. సామర్థ్యలోప సంభవమును అణచివేయుటకు తోడ్పడునుగాన, నివారణ మిక్కిలి యుపయుక్తమైనది. మున్ముందు రాబోయే ఇబ్బందులను తొలగించుటలోనిది జాగ్రత్తకు బాటలు వేయును. ప్రాథమిక గుర్తింపు ప్రారంభిక మధ్యవర్తిత్వ సేవలను పొందుటకు సహాయపడుతుంది. అభివృద్ధిలోపమును అధిగమించి జీవనస్థాయిని పెంచి, సమస్యానిర్మూలనములో దీర్ఘకాలిక ప్రభావమును చూపిస్తుంది. ఇంతవరకు సమీపించలేకపోయిన వికలాంగులను సమీపించడమే మన ప్రస్తుత కర్తవ్యము. ఈ లక్ష్యసాధనలో బాల్యకాలములో శిశువుల సామర్థ్యలోపాల నివారణ మరియు ముందుగుర్తింపు ఇలాంటి ప్రధానమైన అంశాలపై మూలస్థాయి కార్యకర్తలకు సాధికారితను అప్పగించడం అత్యావశ్యకం. మూలస్థాయి కార్యకర్తలకు, సంరక్షకులకు, తల్లిదండ్రులకు మరియు కుటుంబీకులకు ఈ విషయాలపై శిక్షణనిప్పించి, అవగాహన కలిగించుట సామాజిక ఆధారిత పునరావాసానికి ముఖ్యమైన అంశమైయున్నది.

ఈ పుస్తకము అనుకూలమైన పరిమాణములో తయారుగావింపబడినది. సమాజంలో సత్వర సంప్రదింపునకుపయోగపడుతుంది. మూలస్థాయి కార్యకర్తలకు సంరక్షకులకు మరియు కుటుంబీకులకు, ఈ విషయములపై శిక్షణనిప్పించి, అవగాహన కలిగించుటకు సామాజిక ఆధారిత పునరావాసమునకు ముఖ్యమైన అంశమైయున్నది. గుర్తించిన తరువాత సేవలను పొందడం మిక్కిలి అవసరం. అందువలన ఈ పుస్తకము, సంప్రదించవలసిన సందర్భాలను గూర్చి తెలుసుకోవడానికి, ప్రభుత్వము అందజేసే ప్రయోజనాలను పొందడానికి కావలసిన సమాచారాన్ని అందిస్తుంది.

ఈ పుస్తకము సామర్థ్యలోపముగల శిశువుల యొక్క మూలస్థాయి కార్యకర్తలకు, సంరక్షకులకు, తలిదండ్రులకు, వికలాంగులున్న కుటుంబాలకు శిక్షణ సామగ్రిగాను, మార్గదర్శిగాను సమాజంలో ఉపయోగపడుతుంది. వివిధ స్థాయిలలోని, ప్రత్యేకించి సమాజస్థాయిలో శిశు సంక్షేమ పథకాలను అమలుచేసే ప్రభుత్వమిషనరీలకు కూడా ఈ పుస్తకము ఉపయుక్తమగును. అభివృద్ధికి అవకాశము కలదను సిద్ధాంతాన్ని మేము నమ్ముతాం. పరిగణింపదగిన సలహాలున్నచో మాకు అందజేయగలరు.

డా॥ ఎల్. గోవిందరావు

मनोविकास नगर, सिकंदराबाद - 500 009 तार : मनोविकास
दूरभाषा : (का) 27759267 (नि) 27757715 फेक्स : 0091 (40) 27758817
Manovikasnagar, Secunderabad - 500 009. Grams : MANOVIKAS
Phones : (O) 27759267 (R) 27757715 Fax : 0091 (40) 27758817
E-mail : dirnimh@hd2.vsnl.net.in lan_gra@rediffmail.com Website : nimhindia.org

# ఉపోద్ఘాతము

వికలాంగ పునరావాస రంగంలో నివారణ మరియు ముందుగా గుర్తించుట అనేవి ప్రధానంగా కాంతి ప్రసారం చేయదగిన అంశాలు. సామర్థ్యలోపం గల శిశువు ఎవరికైనాకలుగవచ్చుననే విషయం అందరికీ తెలిసిన సత్యం. కావున నివారణ ప్రతి మనుష్యునికి సంబంధించిన విషయం. బాల్యదశలో వచ్చే సామర్థ్యలోపాలను సరిదిద్దుటకై వివిధ నివారణోపాయములను గూర్చి ప్రజలలో అవగాహన కలిగించుట ముఖ్యమైన మెట్టు. ఒకవేళ సామర్థ్యలోపం సంభవించినట్లయితే దానిని ముందుగా గుర్తించి తగిన చర్యను చేపట్టవలసి యుంటుంది. మనదేశం విశాలంగా వుండడంవలన, ప్రతిగ్రామానికి వెళ్లడానికి నిపుణుల కొరత ఏర్పడుటవలనను నివారణ మరియు గుర్తింపు కష్టముగానున్నది. దీన్ని సాధ్యపరచడానికి లభ్యమైన వనరులను అత్యధిక ప్రయోజనాత్మకంగా వినియోగింపవలసియున్నది. ప్రస్తుతము దేశములోనున్న ఆరోగ్య సంక్షేమ రంగంలో మాతా శిశుసంక్షేమ కార్యక్రమములకు పోషణ, వ్యాధినిరోధకము, మౌలిక అక్షరాస్యత మొదలగువానిని దేశపు నలుమూలలోనున్న ప్రజలకందించుటకు బాధ్యతాయుతులైన మూలస్థాయి కార్యకర్తలు ఎందరోకలరు. నివారణ, ముందు గుర్తింపు, సంప్రదింపులకు సంబంధించిన సమాచారమును అందజేయుటలో అట్టి ప్రాథమికస్థాయి కార్యకర్తలను సమర్థవంతంగా తయారుచేయాలి.

ఈ విషయాన్ని దృష్టిలోనుంచుకొని "బాల్యంలోని సామర్థ్యలోపాలను అరికట్టుట మరియు మూలస్థాయి కార్యకర్తలలో శిక్షణా పద్ధతులను అభివృద్ధి పరచడానికి" సాంఘిక న్యాయ మరియు సాధికారిత మంత్రిత్వశాఖ ఆదేశానుసారము ఈ ప్రాజెక్టు చేపట్టబడినది. ఈ ప్రాజెక్టు యొక్క పరిణామ ఫలితమే రాపిడ్ 6 బాల్యంలోని సామర్థ్యలోపములను ప్రారంభ దశలోనే గుర్తించుట మరియు నివారణపై మూలస్థాయి కార్యకర్తల కొరకు ప్యాకేజి పేరుతో నున్న పుస్తకము. సామర్థ్యలోపాలను ప్రారంభదశలోనే గుర్తించుట ముఖ్యమైనది. ఎందుకంటే ఇది శిశువుకు ప్రాథమిక మధ్యవర్తిత్వ సేవల ద్వారా వారు ఈ ప్రయోజనాన్ని స్వీకరించడానికి అవకాశాన్ని కలిగిస్తుంది. ప్రాథమిక మధ్యవర్తిత్వముకూడా అవసరము. ఎందుకంటే ఇది శిశువులో ముందు పెరిగే సామర్థ్యలోపాలను నివారించి, అతనిలో చాలావరకు వికాసాన్ని తీసుకురావడానికి సహకరిస్తుంది. అందువలన పేరుగాంచిన ఉపాధ్యాయులచేత శిక్షణ పొందిన తరువాత సమాజము ఉపయోగించడానికి మూలస్థాయి కార్యకర్తలకు ఈ పుస్తకం తోడ్పడుతుంది.

ఈ పుస్తకంలోని విషయాలు సులభశైలిలో అందింపబడినవి. వివిధ వికలాంగ రంగాలకు చెందిన నిపుణుల యొక్క వ్యాఖ్యానాలు దీనిలో పొందుపరచబడినవి. 40 మంది అంగన్‌వాడీ కార్యకర్తలపై ఈ పుస్తకంతో క్షేత్ర పరీక్షజరిపారు. గణాంక విశ్లేషణలు ఈ పుస్తకంలోని విషయాలపై ముఖ్యమైన సమాచారాన్ని వెల్లడించాయి. దేశమంతటా విస్తృతంగా వినియోగపడడానికి ఈ పుస్తకం హిందీలోకూడా అనువదింపబడింది. వికలాంగతలు సంభవించినట్లయితే వాటిని బాగుగా నివారించే అవకాశములను పెంచుట మరియు వాటిని దేశములోని మారుమూల ప్రాంతాలకు చేర్చాలనే సదుద్దేశ్యంతో ఈ పుస్తకం వెలువరింపబడింది. అందువలన ఈ పుస్తకం సమాజంలో ఉపయోగించడానికి పనికివస్తుందని నిరూపించుకొంటుంది.


**డా॥ అమర్‌జ్యోతి పెర్శా**

హెడ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్

# పుస్తకాన్ని గూర్చి....

- ఈ పుస్తకము వికలాంగత యొక్క రెండు ప్రధానాంశములైన నిరోధము మరియు ముందు గుర్తింపులపై కాంతిని ప్రసరిస్తుంది.

- ఈ పుస్తకమును శిక్షణకు వాడటానికి, సమాజంలో మూలస్థాయి కార్యకర్తలకు మార్గదర్శకంగా వుండడానికి ఉపయోగింపవచ్చును.

- ఈ పుస్తకాన్ని సులభమైన భాషలోను మరియు సులభశైలిలోను అందించడానికి ప్రయత్నాలు జరిగాయి.

- సులభంగా అర్థం చేసుకోవడానికి మరియు గ్రహించడానికి చిత్రములతో కూడిన ఉదాహరణములు ఇవ్వబడినవి.

- వికలాంగతను ప్రారంభంలోనే సులభంగా గుర్తించడానికి వీలుగా, వరుసక్రమ పద్ధతిలో పుస్తకములోని విషయము తెలియజేయడమైనది. దృష్టిలోపము, వినికిడిలోపము, చలనాంగాలలోపము, బుద్ధిమాంద్యము మొదలగు ప్రధానమైన సామర్థ్యతా లోపాలు ఈ పుస్తకంలో పొందుపర్చబడ్డాయి.

- ప్రతి ప్రకరణములోను ప్రశ్నోత్తరములు జోడింపబడిన చిన్నకథ పేర్కొనబడినది.

# కృతజ్ఞతలు

రాపిడ్ అనగా సామర్థ్యలోపాలను గుర్తించుట కొరకు చేరుట మరియు కార్యక్రమ నిర్వహణ విధానము అనియర్థము. *Reaching And Programming for Identification of Disability - RAPID* అంటారు. మూలస్థాయి కార్యకర్తలు ప్రారంభ దశలోనే సామర్థ్యలోపాలను గుర్తించి, నిర్వహణ విధానమును చేపట్టడానికి, వాటిని తమ అదుపులో వుంచుకోవడానికి, సత్వర ఉపయోగానికి వీలుకలిగిస్తుంది. ఈ రాపిడ్ సామర్థ్యలోపాన్ని కలిగియుండి చేరుటకు దూరముగానున్న వ్యక్తులను చేరుటకై వివిధ పథకములు ప్రవేశపెట్టబడిన సందర్భములో సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖ ఈ పథకము యొక్క సామాజిక ప్రాధాన్యతను గుర్తించినది. మంత్రిత్వ శాఖ యొక్క సదుద్ధేశ్యాన్ని చక్కగా గ్రహించి, దాన్ని మరింత అర్థవంతంగా వ్యాప్తివంతంచేసి ఆచరణలోపెట్టే శక్తిసామర్థ్యాలు జాతీయ మానసిక వికలాంగుల సంస్థ డైరెక్టర్ డా॥ ఎల్. గోవిందరావుగారిలో కనిపిస్తాయి. వారియొక్క నిరంతర వివేచనాత్మక సహాయంవలన ఎలా వెలువరించాలో అలా వెలువరించగలిగాం ఈ పుస్తకాన్ని.

దేశంలోని వివిధ రంగాలకు చెందిన పునరావాస నిపుణులయొక్క అమూల్యమైన సలహాలు, వ్యాఖ్యానాల ద్వారా ఈ పుస్తకము పరిష్కృతమైంది. ఈ విషయంలో నిజాయితీగా వారందించిన సహాయానికి మా ధన్యవాదములు. జాతీయ మానసిక వికలాంగుల సంస్థలోని మా సహోద్యోగుల సలహాలు, వ్యాఖ్యానాలు బహు అమూల్యములైనవి. మాకృషిలో సహకరించినందుకు మాధన్యవాదాలు తెలుపుతున్నాం.

కార్యక్షేత్ర పరీక్షణా నిర్వహణలో ఎంపిక గావింపబడిన అంగన్‌వాడీ అధ్యాపక బృందం ఈ పుస్తకాన్ని వినియోగించడంలో ఎంతో ఉత్సాహాన్ని కనబరిచింది. వారి సూచనలు మా శ్రమకు తగిన సాధికారతను నిరూపించుకొనుటకు సహాయ పడినందునకు వారికి మా కృతజ్ఞతలు.

మాకార్యాలయ సిబ్బంది ఇదే విధమైన బాధ్యతను వహించి ఈ పుస్తకం ఈ రూపంలో రావడానికి తోడ్పడింది. వ్రాత ప్రతిని టైపు చేయడంలో శ్రీ జి. సుధాకర్ గారి కృషి ప్రశంసనీయం. శ్రీ రమణా ప్రొసెస్, సికింద్రాబాదు వారు ఈ పుస్తకాన్ని కళాత్మకంగా తీర్చిదిద్ది ముద్రించి సహకరించారు. పైన పేర్కొనబడిన వారందరికి మా ధన్యవాదాలను తెలియజేస్తున్నాం. మానసిక వైకల్యంగల వ్యక్తుల ప్రయోజన పరిరక్షణకై వెలువడిన ఈ పుస్తక ప్రచురణలో తోడ్పడిన వారందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు.

– రచయితలు

# పరిచయము

భారతదేశంలో వికలాంగ పునరావాస కార్యక్రమాలను అమలు చేయడంలో ఎంతో ప్రగతి శీలకమైన మార్పువచ్చింది. గత ఒకటిన్నర దశాబ్దముల నుండి వికలాంగ పునరావాస క్షేత్రాన్ని స్థూలంగా పరిశీలించినట్లయితే వికలాంగులకు అనగా సామర్థ్యలోపం గలవారికి మంచి సేవాకార్యక్రమములు అందించడంలో ప్రభుత్వము మరియు ప్రభుత్వేతర సంస్థల కృషి సకారాత్మకంగాను, సమన్వయాత్మకంగాను ఉన్నది. వికలాంగ పునరావాస కార్యక్రమాలను చక్కగా గుర్తించి, చర్యతీసుకొని నిరోధించుటకు అంతర్గత క్రమశిక్షణ ఒక మార్గము. ఈ ప్రయత్నాలకు తోడ్పడడానికి ఇలాభావింపబడింది. ఏమంటే మూలస్థాయి కార్యకర్తలు మన దేశపు నైసర్గిక స్వరూపమును దృష్టిలోనుంచుకొని సామాన్యమానవునకు మధ్యవర్తిగా రెండవ స్థాయి కార్యకర్తల సహాయముతో ప్రముఖపాత్రను పోషిస్తున్నారు. వికలాంగ పునరావాసానికి, సామూహిక ఆధారిత పునరావాసము ద్వారా సేవలను అందించుటకు మూలస్థాయి కార్యకర్తలను ముందుకు తీసుకొని వచ్చుట సేవలను అందించుటలో అధిక ప్రభావమును చూపినది.

1991లో నిర్వహించబడిన (NSSO) సర్వేప్రకారము సామర్థ్యలోపము యొక్క తీవ్రత 1.9 శాతంగా భావింపబడింది. మనవిధానంలో మూలస్థాయి కార్యకర్తల యొక్క సమన్వయపూర్వక కార్యకలాపాలు, సామర్థ్యలోప సమాచార వ్యాప్తికి సర్వోత్తమ మాధ్యమముగా భావింపవచ్చును. సామర్థ్యలోపనివారణతోపాటు ప్రాథమిక గుర్తింపునకు ఈ సామాజిక కార్యకర్తలను సులభంగా తయారు చేయవచ్చును. “రాపిడ్” అనే శీర్షికతోనున్న ఈ పుస్తకము మూలస్థాయి కార్యకర్తలలో ఈ క్రింది విషయములపై అవగాహన కలిగించుటకు రూపకల్పన గావింపబడినది.

- సామర్థ్యలోపాలపై సమాచారము
- సామర్థ్యలోపాలను ప్రారంభదశలో గుర్తించుటకు తగిన యోగ్యత.
- సామర్థ్యలోపాలపై సమాజంలో అవగాహనా కార్యక్రమములను నిర్వహించుటకు సమాచారము.
- సామాజిక వనరులనుపయోగించుటలో మార్గదర్శనము.

సంప్రదించండి : ది ఇండియన్ చైల్డ్ : ఎ ప్రొఫైల్ 2002, శిశుసంక్షేమ విభాగము, మానవవనరుల మంత్రిత్వశాఖ, భారతప్రభుత్వము.

1 వ
ప్రకరణము

# అశక్తత (లేదా) సామర్థ్యలోపాలు

ఒకరోజు రాములు భార్యకు మొగపిల్లవాడు పుట్టాడు కుటుంబంలోనివారంతా ఎంతో సంతోషించారు. రోజులు గడిచేకొద్దీ బాలుడు వెలుతురును చూచి కనురెప్పలు ఆడించడం, తల్లిముఖంవైపు చూడటం, తన చుట్టూవున్న వస్తువులను చూడటం మొదలగువాటిని చేయటంలేదు. రాములు అతని భార్య తమ బాలుడు అందరు పిల్లలకన్న వేరుగా వున్నాడని గ్రహించి, దగ్గరలోవున్న వైద్యుడి దగ్గరికి తీసికొనివెళ్లారు. డాక్టరు బాలుని పరీక్షించి కంటికి సంబంధించిన సమస్యవలన తనచుట్టూవున్న వస్తువులను, మనుష్యులను చూడలేకపోతున్నాడని చెప్పాడు. దీనికి దృష్టికి సంబంధించిన సమస్య కారణమన్నాడు. మొదట్లోనే తగిన శ్రద్ధ తీసుకొనకపోతే ఈ సమస్యలు వైకల్యానికి, సామర్థ్యలోపానికి మరియు వికలత్వానికి దారితీయవచ్చునని తెలిపాడు.

ప్రశ్న : మీకు (వైకల్యం) లోపం *(Impairment)*, సామర్థ్యలోపం *(Disability)*, వికలత్వం *(Handicap)*, (వికలాంగత), (నిస్సహాయత) పదాలకు అర్థంతెలుసా?

వైకల్యం (లోపం) అనగా శరీరంలోని కొన్ని అవయవాలు లేకపోవటం లేదా లోపాలతో వుండటం.

ఉదా : కళ్లు, చెవులు, కాళ్లు, చేతులు మెదడు మొదలగువాటి లోపాలు.


సామర్థ్యలోపం అనగా పైనపేర్కొనబడిన లోపాలవలన పనులు చేయలేకపోవటం. వికలాంగత అనగా లోపాల కారణంగా కొన్ని అంశాలలో స్వతంత్రంగా పనులు చేసుకోలేని పరిస్థితి

ఉదాహరణకు దిగువ చూపబడిన పట్టికను పరిశీలించండి :

| వైకల్యం (లోపం) → | సామర్థ్యలోపం → | వికలత్వం |
|---|---|---|
| (Impairment) | (Disability) | (Handicap) |
| అంధత్వం (గుడ్డితనం) | చూడలేకపోవడం/ కష్టంతో చూడడం | చదువలేరు |
| బధిరత్వం (చెవుడు) | వినలేరు/ కష్టంగా వినడం | మార్గాన్నిగూర్చి అడగలేరు |
| అంగవైకల్యం | నడవలేరు/ అతికష్టంగా నడవడం | మెట్లు ఎక్కలేరు |
| బుద్ధిమాంద్యం | సొంతంగా బట్టలను తొడుక్కోలేకపోవటం మొదలైనవి | ఇతరులపై ఆధారపడుట |

వైకల్యం, సామర్థ్యలోపం, వికలత్వములను వివరించుటకు ఇవికొన్ని ఉదాహరణములు


వైకల్యమువల్ల సామర్థ్యలోపం కలుగుతుంది. సామర్థ్యలోపంగలవారికి సరియైన సహాయము లభించనిచో వికలాంగస్థితి వస్తుంది. ఇది పరిసరాల అవరోధాల వల్ల, సామర్థ్యలోపంగల వ్యక్తులకు కలిగే దుస్థితి. సామర్థ్యలోపంగలవ్యక్తి వికలాంగుడు కాకుండా చూచే బాధ్యత మనందరిది.



దీనిని మనం ఏవిధంగా చేయగలమో కొన్ని ఉదాహరణముల ద్వారా చూద్దాం.

| | సామర్థ్యలోపం → | వికలాంగతరాని స్థితి |
|---|---|---|
| 1. | గుడ్డివ్యక్తి చదువలేదు | బ్రెయిలీ లిపిలో చదివే ఏర్పాటు చేస్తే చదవగలడు. |
| 2. | చెవిటివారు ఇతరులు మాట్లాడితే వినలేరు | వ్రాత పూర్వకంగా సందేశాన్ని ఇచ్చినా, సైగలద్వారా సూచించినా గ్రహించగలరు. |
| 3. | అంగవైకల్యంగల వ్యక్తి 4వ అంతస్థుకు చేరలేడు (నడిచి) | లిఫ్ట్ లేదా ర్యాంప్ ఏర్పాటు చేస్తే చేరుకోగలడు |
| 4. | బుద్ధి మాంద్యుడు స్వయంగా దుస్తులు ఎలా వేసుకోవాలో తెలుసుకోలేడు | ఎలాస్టిక్ వెల్క్రోతోగల దుస్తులను ధరించగలడు. |

పైన మీరు తెలుసుకున్నవి కేవలం కొన్ని స్థితులకు ఉదాహరణాలు మాత్రమే. ఒకవేళ సమాజం సరియైన రీతిలో అవగాహన చేసుకొని సామర్థ్యలోపంగలవారికి చేయూతనందిస్తే ఇతర సమాజ వ్యక్తులవలె సౌకర్యాలను పొందగలరు.



ప్రశ్న : శిశువుకు సామర్థ్యలోపం వున్నప్పుడు ఏం చేయాలి?

జవాబు : వైకల్యం లేక సామర్థ్యలోపం కనపడగానే దానిని తల్లిదండ్రులు లేదా ఇరుగుపొరుగువారు ముందుగా గుర్తించాలి.


ప్రశ్న : "ముందుగా గుర్తించుట" అనగా ?

జవాబు : "ముందుగా గుర్తించుట" అనగా సమస్యలను ప్రారంభ దశలో గుర్తించుట.

ప్రశ్న : సమస్యను గుర్తుపట్టిన పిదప ఏమిచేయాలి?

జవాబు : సమస్యను గుర్తించిన వెంటనే శిశువును సంబంధిత నిపుణునికి చూపించాలి. ఆ నిపుణుడు

- శిశువును పరీక్షించాలి
- చికిత్సను సూచించాలి
- దీర్ఘకాలిక నిర్వహణ ప్రణాళికను ఏర్పాటు చేయాలి
- సమాచారాన్ని అందించి మార్గాన్ని చూపించాలి




2 వ ప్రకరణము

# సామర్థ్యలోపాలకుగల కారణాలు

కిషన్ తనభార్య గర్భవతి అని తెలిసి చాలా సంతోషించాడు. ఆమెను దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకొనివెళ్లి డాక్టర్‌చేత పరీక్ష చేయించాడు. ఆమెను పరీక్షించిన డాక్టరు మంచి ఆహారాన్ని తీసుకోవాలని ఆమెకు సలహానిచ్చాడు. సీత గర్భవతిగా వున్నన్నాళ్లు డాక్టర్ సలహా పాటించి ఆరోగ్యవంతమైన శిశువునుకన్నది. ఒకవేళ సీత వైద్యుని దగ్గరకు పరీక్షకై వెళ్లకపోయినా, వైద్యుని సలహా తీసుకోకపోయినా ఏమి జరిగేదో తెలుసా?

సీతకు గర్భసంబంధమైన సమస్యలు లేదా ప్రసవ సంబంధమైన సమస్యలు వచ్చి ప్రత్యక్షంగానో పరోక్షంగానో గర్భస్థశిశువు ఎదుగుదలపై ప్రభావం చూపి ఏదో ఒక రకమైన సామర్థ్యలోపం వచ్చే అవకాశం వుంది.

గర్భవతిగా వున్నప్పుడు ప్రతిస్త్రీ ఆరోగ్యవంతమైన శిశువును కనడానికి శ్రద్ధ తీసుకోవాలి. గర్భస్థశిశువు యొక్క ఎదుగుదల మరియు పుట్టిన శిశువులో సామర్థ్యలోపాలు కలగడానికి కారణాలైన కొన్ని అంశాలు దిగువ పేర్కొనబడ్డాయి.




- **పోషకాహారలోపం మరియు తల్లియొక్క అనారోగ్య స్థితి :** తల్లి సరియైన ఆహారాన్ని తీసుకోకపోవడం వల్ల ఆమె ఆరోగ్యం దెబ్బతినవచ్చు. తల్లినుండి గర్భస్థశిశువు ఆహారాన్ని గ్రహించాలి కనుక దానివలన శిశువు యొక్క ఎదుగుదల సరిగా వుండకపోవచ్చు.




- **నెరవేరని గర్భస్రావ ప్రయత్నాలు :** సరియైన శిక్షణలేని వ్యక్తుల ద్వారా గర్భస్రావ ప్రయత్నం వల్ల తల్లికి, శిశువుకు హానికలుగవచ్చు. ఇది సామర్థ్య లోపానికి దారితీయవచ్చు.

- **తల్లిలో గల వ్యాధికారకాలు :** తల్లిలోగల వ్యాధికారకములైన క్షయ, అమ్మవారు, రుబెల్లా (వైరస్ ఇన్‌ఫెక్షన్) మొదలగునవి గర్భస్థ శిశువుకు ప్రమాదకరములగును. వీటివలన శిశువుకు అంగవైకల్యము మరియు సామర్థ్యలోపము కలుగవచ్చును.




☩ **తల్లికిగల అనారోగ్యస్థితి మరియు దీర్ఘకాలిక రోగాలు :** తల్లి గర్భస్థదశలో మధుమేహము (షుగర్‌వ్యాధి) క్షయ, అధిక రక్తపుపోటు (బి.పి.) గుండె, మూత్ర పిండాలు మొదలగు సమస్యలవలన అసాధారణమైన శిశువు పుట్టవచ్చును.





☩ **కవలలుగల గర్భము :** గర్భములో కవలలుగల తల్లికి ప్రసవసమయంలో చాలా కష్టం కలుగడం, తక్కువ బరువుగల శిశువు పుట్టడం, సమయానికన్నా ముందే ప్రసవించడం మొదలగునవి కలుగుటచే సామర్థ్యలోపం ఏర్పడే అవకాశాలు ఎక్కువగా వుంటాయి.

☩ **గర్భవతిగానున్నప్పుడు కలిగే గాయాలు మరియు ప్రమాదాలు :** వీటివలన గర్భస్థశిశువుకు హాని కలుగవచ్చును లేదా గర్భస్రావము కలుగవచ్చును.



☩ **తల్లియొక్క వయస్సు :** 18 సంవత్సారాలకన్నా తక్కువ వయస్సుగల స్త్రీ పిల్లలను పొందడానికి తగిన శారీరిక పరిపక్వత కలిగియుండదు. తల్లివయస్సు 35 సంవత్సరాలకన్నా పైబడితే గర్భ సంబంధమైన చిక్కులు ఎక్కువై గర్భంలో శిశువును ధరించడం చాలా కష్టమవుతుంది. 20 నుండి 30 సంవత్సరాల మధ్యగల సమయమే శిశువులను పొందుటకు సరియైన వయస్సు.



⊕ **తల్లికి ఎక్కువ మార్లు గర్భం రావడం లేదా వెంటవెంట గర్భం దాల్చడం :** వీటివలన తల్లి బలహీనపడుతుంది. ఈ ప్రభావం శిశువు ఆరోగ్యంపై అధికంగా పడుతుంది.




⊕ **ప్రసవపూర్వం జరిపే పరీక్షలు :** గర్భిణీ స్త్రీ ప్రసవ పూర్వం క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు జరిపించడం చాలా ముఖ్యం. సరియైన ఆరోగ్యం, వ్యాధినిరోధం మరియు ఏవైనా మమస్యలుంటే గుర్తించడం దీనివల్ల వీలవుతుంది. సమస్యలను ముందుగా గుర్తించక పోయినట్లయితే గర్భస్థ సమస్యలు ఎక్కువై శిశువులో సామర్థ్యలోపం ఏర్పడవచ్చు.




⊞ చెడ్డ ప్రభావాన్ని చూపేవి :

- ఎక్స్‌రే కిరణాలు
- రసాయనాలు
- విషపదార్థాలు
- పొగత్రాగడం
- మత్తుపదార్థాలు
- స్వంతవైద్యం



ఇవన్నీ గర్భస్థ శిశువుకు ప్రమాదకరములు



ఈ క్రింద పేర్కొనబడిన ఇబ్బందులను అధిగమించుటకు ప్రసవము శిక్షణపొందిన నిపుణులచే పరిశుభ్రమైన వాతావరణంలో జరగాలి.


- **సుదీర్ఘప్రసవము :** ప్రసవ సమయము 24 గంటలకు మించరాదు. సమయము ఎక్కువైతే శిశువుకు చిక్కులు కలుగవచ్చును.

- **కష్టమైన ప్రసవము :** శిశువు పెద్దగా వున్నా, ప్రసవ మార్గము ఇరుకుగా వున్నా లేక శిశువు అసాధారణ స్థితిలోవున్నా ప్రసవము కష్టమవుతుంది.

- **ఘనప్రసవము :** ప్రసవమునకు ముందుగానే వుమ్మనీరు పోవుటచే ప్రసవము కష్టమవుతుంది. శిశువుకు గాయాలు కూడా కావచ్చును.

- **పేగు తలను చుట్టుకొనుట :** ప్రసవసమయములో శిశువు మెడచుట్టు పేగు పెనవేసుకొనివున్నచో అది తాడులాగా చుట్టుకొని శిశువును వుక్కిరిబిక్కిరి చేస్తుంది.

ఇవన్నీ పిల్లలలో సామర్థ్యలోపాన్ని కలిగించే పరిస్థితులను ఎక్కువ చేస్తాయి.




శిశువు జన్మించగానే తల్లి మరియు కుటుంబ సభ్యులు శిశువు ఎదుగుదల, అభివృద్ధికై మంచి శ్రద్ధతీసుకోవాలి. క్రింద పేర్కొనబడిన ఏ సమస్యలైనా శిశువు జన్మించగానే ఉన్నా, మొదటి నెలలోనే కలిగినా వెంటనే వైద్యుని వద్దకు వెళ్లి చికిత్స జరిపించి సామర్థ్యలోపం కలుగకుండా చూడాలి.

ఈ క్రింది లక్షణములు ఉన్నప్పుడు శిశువుయెడల జాగ్రత్త వహించాలి :

- పుట్టగానే ఏడ్వడంలో ఆలస్యం.
- శిశువుదేహం నీలి, పసుపు, పాలిపోయిన రంగులలో వుండడం.
- ప్రసవానంతరము శ్వాస మరియు ఊపిరి సమస్యలు.






✠ మూర్ఛలు లేక అసాధారణ శారీరిక కదలికలు.



✠ ఆహారము తీసుకోవడంలో కష్టాలు : ఆహారం తీసుకోకపోవడం, పాలు త్రాగడం, మింగడంలో కష్టం లేదా వెంట వెంట వాంతులు కావడం.



- మబ్బుగా సోమరిగా వుండడం లేక ఎక్కువగా ఏడ్వడం.




- పుట్టుకతో వచ్చే వైకల్యాలు : అంగవైకల్యము, తల పరిమాణతలో అసాధారణత, వెన్నుపూసలో వంకర, కళ్లలో లోపం మొదలైన వాటితో పుట్టిన శిశువులు.



- అసాధారణ ముఖకవళికలు : చిన్న చెవులు, మెల్ల, చీలిన పెదవులు, చీలిన అంగిలి.

పెరిగేదశలో వ్యాధికారకములైన మెదడువాపు జ్వరము, విరోచనములు, ఆహారలోపము, గాయములు, ప్రమాదములు, విషాహారము మొదలైనవి సామర్థ్యలోపానికి దారితీస్తాయి.



**3 వ ప్రకరణము**

# సామర్థ్యలోపాలను నిరోధించు విధానము


ఏ స్త్రీయైనా గర్భవతిగానున్నప్పుడు తనకు కలిగే సంతానము ఆరోగ్యవంతంగా వుండాలని కలలుగంటుంది. అదే అనుభవానికి వచ్చి శిశువుయొక్క ఎదుగుదల, అభివృద్ధి సాధారణరీతిలోనున్నప్పుడు ఆమె సంతోషం అధికమవుతుంది. అందువలననే గంగ గర్భవతికాగానే, ఆమె భర్త క్రమం తప్పకుండా వైద్యపరీక్షలకై ఆమెను ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకొనివెళ్లాడు. గర్భధారణ సమయములో తగిన శ్రద్ధ తీసుకోవాలని ఆమెకు సలహాయివ్వబడింది.

ప్రశ్న : గర్భవతిగావున్న గంగకు జాగ్రత్తకై సలహా ఎందుకు ఇవ్వబడినదో మీకు తెలుసా?

జవాబు : గర్భస్థదశలో తీసుకునే జాగ్రత్తలను పాటించటం వలన ఆరోగ్యవంతమైన శిశువు జన్మించడమే కాకుండా సామర్థ్యలోపాలనుండి రక్షణ పొందవచ్చును.


ప్రశ్న : సామర్థ్యలోపాలు కలుగకుండా ఎలా నిరోధించాలి ?

జవాబు : సామర్థ్యలోపాలు కలుగకుండా వుండడానికి గర్భస్థ దశలో, ప్రసవ సమయంలో మరియు శిశువు జన్మించిన పిమ్మట జాగ్రత్తలు తీసుకోవాలి.



1. గర్భస్థదశలో తీసుకోవలసిన జాగ్రత్తలు క్రింద ఇవ్వబడినవి :

⊞ **పోషకాహారాన్ని తీసుకోవాలి :** కేవలం తినడమే సరిపోదు. తినే ఆహారం తగిన పరిమాణంలో వుండాలి. నాణ్యమైనదిగా వుండాలి. ఇందులో సరిపోయినంత వరి లేదా పప్పు, లేక మాంసము, నెయ్యి లేక నూనె, కూరగాయలు, పండ్లు, పాలు, పాలపదార్థాలు ఉండాలి.




⊞ **శుభ్రమైన ఆరోగ్యవంతమైన పరిసరాలు కలిగి ఉండాలి :** స్త్రీ పరిసరాలను పరిశుభ్రముగాను ఆరోగ్యవంతంగాను ఉంచాలి. ఆమె చేతులు శుభ్రంగా కడుక్కోవడం, మంచి ఆహారాన్ని, నీటిని తీసుకోవడం ద్వారా మంచి అలవాట్లను పాటించాలి. ఇలాంటి శుభ్రమైన అలవాట్ల ద్వారా అంటువ్యాధులను నిరోధించవచ్చును.




✠ **ఆరోగ్య పరిరక్షణ :** గర్భస్థదశలో ఆరోగ్యాన్ని కాపాడుకోదానికి స్త్రీ క్రమం తప్పకుండా ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలి. మంచి ఆరోగ్యమనగా స్త్రీ రోగకారకములు మరియు రోగలక్షణములైన అధిక దాహము, కాళ్లవాపు, అతి మూత్రము, తలత్రిప్పుట, ఆకలి లేకపోవుట మున్నగు లక్షణములను కలిగియుండకపోవుట. మంచి ఆరోగ్యపరిరక్షణకు ఆమె తగురీతిలో వ్యాయామము చేయాలి. మంచిగా భుజించాలి.





☩ క్రిందివాటిని నివారించండి :

- అనవసరమైన మందులు వేసుకోవడం మరియు సొంతవైద్యము.
- గర్భస్రావ ప్రయత్నాలు.
- అంటువ్యాధులపాలగుట.
- ఎక్స్‌రేలు తీయించుట.
- హానికర విషపదార్థములకు దగ్గరగా వుండుట.
- పొగత్రాగటం, పొగాకు నమలడం.
- మద్యపానము.
- గాయాలు, ప్రమాదాలు.
- అతిగా శ్రమించి అలసిపోవుట.
- అతికష్టమైన దూరప్రయాణాలు ముఖ్యంగా ప్రసవానికి దగ్గర రోజులలో.



**2. ప్రసవ సమయంలో జాగ్రత్తలు**

ప్రసవం పరిశుభ్ర వాతావరణంలో నిపుణుల (శిక్షణ పొందిన) సమక్షంలో జరగాలి. శిశువును సున్నితంగా చూచుకోవాలి. జరాయువు (బొడ్డు)ను శుభ్రపరిచిన కత్తితో కోసివేయాలి. ఏవైనా సమస్యలున్నా. అసాధారణ ప్రసవమనిపించినా వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తీసికొని వెళ్లాలి. బిడ్డ జన్మించగానే మాయపడడం మరియు రక్తస్రావం ఆగడానికి జాగ్రత్త వహించాలి. తల్లికి ప్రసవానంతరం కొన్ని గంటల విశ్రాంతినివ్వాలి.

**3. అప్పుడే పుట్టిన శిశువుపట్ల జాగ్రత్తలు**


జన్మించగానే బిడ్డకు తగిన జాగ్రత్త అవసరం. పుట్టగానే తల్లిపాలు పట్టాలి. బిడ్డకు జ్వరం, కామెర్లు, మూర్ఛలు మొదలైన సమస్యలేవైనా ఉంటే వెంటనే ఆస్పత్రికి చేర్చాలి. ఆహారం తీసికోకున్నా, అతిగా నిద్రిస్తున్నా, ఊపిరి సమస్యలున్నా, మలమూత్రాలు అసాధారణరీతిలో విసర్జిస్తున్నా వెంటనే వైద్యుణ్ణి సంప్రదించాలి. ఇలా చేయడంవల్ల మున్ముందు సామర్థ్యలోపాలు రాకుండా, పెరుగుదలలో లోపంరాకుండా కాపాడుకోవచ్చు.



**సామర్థ్యలోపాలను నివారించడానికి ప్రసవసమయంలో తగినంత శ్రద్ధతీసుకోవడం, నూతన శిశువును జాగ్రత్తగా చూచుకొనుట అత్యవసరం**


4. శిశువుపట్ల శ్రద్ధ

⊞ క్రమాభివృద్ధి పరిశీలన మంచిది - సంతులనమైన ఆహారం ఇవ్వడంవలన సహజరీతి పెరుగుదల, అభివృద్ధి కలుగుతుంది. శిశువులో బరువుపెరిగేటట్లు మరియు చురుకుగా వుండేటట్లు చూడటము ఎంతో అవసరము. శిశువులో సామర్థ్యలోపం లేకుండా చూడటానికి ఇది తల్లిదండ్రులకు ఎంతో ఉపకరిస్తుంది.







⊞ **సరియైనపోషక ఆహారం** – శిశువుకుతగినంత ఆహారము ఇవ్వనియెడల పుష్టిలోపించి అనారోగ్యము కలుగవచ్చును. అలాంటి శిశువు ఎప్పుడూ జబ్బుపడును, పరిసరాలపైన ఎలాంటి ఆసక్తి చూపించదు. ఇది పిల్లవాడిలో మెదడు పెరుగుదలపై ప్రభావాన్నిచూపి సామర్థ్యలోపాలకు దారితీయవచ్చును.



⊞ **శిశుపోషణ పద్ధతులు** – అనగా పిల్లవాడిని పోషించటం తల్లికి బాగా తెలపాలి. పిల్లవాని అభివృద్ధికి స్నానం చేయించాలి, ఆహారం అందించాలి, ఎలాచూసుకోవాలో అనే విషయాలు తల్లికి బాగా తెలవాలి. అలాగే పిల్లవాని క్రమశిక్షణలో పెట్టడం, అతడికి ఏదిమంచిదో అది చేయడం తల్లికి తెలిసివుండాలి.★

---

★ మిగిలిన సమాచారానికి అనుబంధం 1 (పేజి 71) చూడండి.




⊕ **వ్యాధినిరోధకాలు** – అనేకరకాల హానికారక క్రిములనుండి వ్యాధినిరోధకాల ద్వారా పిల్లలను కాపాడే విధానం తల్లికి తెలియాలి. తల్లిదండ్రులు క్రమంతప్పకుండా శిశువుకు వ్యాధినిరోధకాలు ఇప్పించాలి. సామర్థ్యలోపాలను నిరోధించటంలో ఇవి ప్రముఖపాత్రను పోషిస్తాయి.★




---

★ మిగిలిన సమాచారానికి అనుబంధం 2 (పేజి 119) చూడండి.



- గాయాలు, ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు, నీటిలో మునగటం మొదలగు శారీరిక బాధలను నివారించుట - శారీరిక బాధలవలన తలకుగాయములు కావచ్చును. అవి సామర్థ్యలోపాలకు దారితీయవచ్చును.



- దగ్గరి రక్తసంబంధీకులైన బంధువులలో వివాహాలు - ముఖ్యంగా గుర్తుంచుకోదగిన విషయమేమిటంటే రక్తసంబంధ వివాహాలు, అలాంటి వాటిలో సామర్థ్యలోపంగల కుటుంబాలమధ్య రక్తసంబంధాల వివాహాలను నిరోధించాలి. అలాంటి సందర్భాలలో జంటలు తప్పకుండా జన్యుమార్గదర్శక కేంద్రాలకు వెళ్లాలి. ఇది సామర్థ్యలోపాలు సంభవించటాన్ని తగ్గిస్తుంది.

- జన్యుమార్గదర్శక సలహాకేంద్రాలు - సామర్థ్యలోపంగల శిశుజననానికి సంబంధించిన రిస్కు ఎక్కువగా నున్నట్లయితే జన్యుమార్గ దర్శకసలహా కేంద్రాల అవసరమెంతగానో వుంది. వంశపారంపర్యంగా వస్తున్న సామర్థ్యలోపాలు సంభవించటాన్ని నిరోధింపవచ్చును.



**ప్రతి తల్లి పైన పేర్కొనబడిన అంశాలలో విద్యావంతురాలైన యెడల సామర్థ్యలోపాలు సంభవించడాన్ని చాలావరకు తగ్గించటానికి తోడ్పడుతుంది.**

4 వ
ప్రకరణము

# దృష్టిలోపం

ఒకరోజు రాధ తన 4 నెలల బిడ్డ తనవైపు చూడడం లేదని, నవ్వడంలేదని చెప్పింది. ఆమె ఆ బిడ్డను స్థానిక ప్రాథమిక కేంద్రానికి తీసుకొనివెళ్లగా బిడ్డచూడలేదని తెలిసింది. ఆమె వైద్యునితో బిడ్డచూడడానికి బాగానే వున్నాడని చెప్పి, అతని మాటలను నమ్మలేదు. డాక్టరు బాలునికిగల లోపాన్ని గూర్చి పూర్తిగా వివరించి, ముందు చేయవలసిన పనులను గూర్చి తెలియజేసాడు.

ప్రశ్న : దృష్టిలోపము అనగానేమి?

జవాబు : అంధత్వము/దృష్టిలోపము అనగా పూర్తిగా చూపులేకపోవడం లేదా చూడడానికి తీవ్ర అవరోధాలు వుండడం.

ప్రశ్న : దృష్టిలోపము శిశువుపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తుంది?

జవాబు : గ్రుడ్డితనము లేదా దృష్టిలోపమువలన బాలుడిలో ఈ లక్షణాలు వుంటాయి:

- ఎదుగుదలలో వెనుకబాటుతనము (అందుకోవలసిన మైలురాళ్లను పొందలేకపోవడం).
- దైనందిన కార్యక్రమాలు చేసుకోవడంలో ఇబ్బంది.
- నేర్చుకోడంలో వెనుకబడిపోవటం మరియు ఆలస్యం కావడం.

ప్రశ్న : చూపు ఎందుకు ముఖ్యమో మీకు తెలియునా?

జవాబు : చూడటానికి కళ్లు ప్రధానమని మనందరికీ తెలుసు. చూపుద్వారా మనము చూచి అర్థం చేసుకొని అభివ్యక్తీకరించి నేర్చుకొని అభివృద్ధి చెందుతాం.

ప్రశ్న : దృష్టిదోషము ఎందుకు కలుగుతుంది?

జవాబు : చాలావాట్లలో అంటువ్యాధులు, పోషకాహార లోపము గ్రుడ్డితనానికి దారితీస్తాయి.

- పోషకాహారలోపమువలన కలిగే గ్రుడ్డి తనానిని దీర్ఘకాలము వరకు విటమిన్ 'ఎ' లేకపోవడం. తగినంతగా ఆకుకూరలను తినకపోవడం మరియు పిల్లల ఆహారములో పండ్లు లేకపోవడం వలన ఇది జరుగుతుంది. చాలావాటిల్లో

శిశువు చాలావరకు తల్లిపాలమీదనే ఆధారపడతాడు. తల్లులు చాలావరుక ఆహారమును పరిపూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

- కంటి పైభాగము పాడుకావటానికి తట్టువ్యాధి ఇంకొక కారణము.
- శిశువు జన్మించేటప్పుడు మెదడు పాడుకావడం లేదా ప్రసవ సమయంలో శిశువు ఆలస్యంగా ఏడ్వడం లేక తల్లిలోని అంటురోగముల వలన కన్ను లేదా దృష్టి దెబ్బతినవచ్చును.
- కంటిగాయాలు కూడా గ్రుడ్డితనానికి దారితీయవచ్చును.★

ప్రశ్న : దృష్టిలోపమని ఎప్పుడు అనుమానించాలి?

జవాబు :

- కళ్లు వాచినట్లుండి నీటితో నిండినా, గుల్లబారినా.
- తెల్లగుడ్డు భాగము ఎండిపోయి మురికిగాఉన్నా.
- కళ్లు కదులుతున్నా లేక ఎగురుతున్నా.
- కళ్లు పెద్దవిగా/చిన్నవిగా, ఉబ్బినట్లున్నా, కనుగుడ్లు లేకున్నా లేదా చిన్న కనుపాప ఉన్నా.
- కనుపాప పారదర్శకంగా లేకున్నా లేదా తెల్లబడినా (దానిని శుక్లాలు అంటారు).
- కళ్లు నిలకడగా ఒకేస్థితిలో ఉడడం, అవి కాంతి లేకుండా నాలుగువైపులా తిరుగుతూవుండడం.
- మెల్లకన్ను ఉండడం, కంటిగ్రుడ్డు అసాధారణ దిక్కుల్లో కదలడం. (కనుగ్రుడ్డు ముక్కువైపు లేదా చెవివైపు కదలడం).
- కంటిరెప్పలు మూతపడిపోయి తెరచి చూడలేకపోవడం (నిద్రపోయినప్పుడున్నట్లు).
- కంటిలోని ఏ భాగములోనైనా పుండు లేదా గాయాలు ఉండడం.

---


★ రెండవ ప్రకరణములోని పేజి 5-12లో ఇవ్వబడిన కారణములను కూడా పరిశీలించండి.

ప్రశ్న : దృష్టిలోపంగల శిశువు ఏవిధంగా ప్రవర్తిస్తాడు?

జవాబు : గ్రుడ్డితనంవల్ల లేదా చూపులో లోపంవల్ల పిల్లలు ప్రవర్తనలో, అభివృద్ధిలో మార్పుచూపుతారు. సాధారణంగా ఈ విషయంలో తల్లిదండ్రులు చేసే ఆరోపణలు ఇలా వుంటాయి.

- కళ్లలో కళ్లు కలపలేరు.
- తల్లిదండ్రులను/ఇతరులను/వస్తువులను గుర్తించక పోవడం.





✠ వ్యక్తులను, వస్తువులను చూచేటప్పుడు తలను అతి క్లిష్టమైనరీతిలో ఉంచడం, తలను ఊపడం, కంటియొక్క మూలలనుండి చూడడం, వస్తువులను లేదా వ్యక్తులను స్పష్టంగా చూడలేకపోవడం.




✠ ఏదైనా వస్తువును ఇచ్చినప్పుడు వేరే వైపు చూడడం.




✠ మాటిమాటికి కళ్లను రుద్దడం.




- పరిసరాలపట్ల ఆసక్తిచూపకపోవడం.



- క్రిందపడిన లేక కదిలే వస్తువులను గుర్తించడం / పట్టుకోవడంలో కష్టం.



- వస్తువులను మరియు బొమ్మలను కళ్లకు దగ్గరగా పెట్టుకొని చూడడం.



⊞ కూర్చోవడం, ప్రాకడం, నిలబడడం, నడవడం, ఎక్కడం, సంతులనంగా వుండడంలో ఆలస్యం కావడం లేదా కష్టపడడం జరుగుతుంది. అమాయకంగా వుండడం జరుగును.



⊞ తరచుగా కళ్లుమూయడం లేక మిటకరించడం.

⊞ ఆడే స్వభావము బలహీనంగాను, పరిమితంగాను ఉండడం. బొమ్మలతో ఆడుకోడంగాని, బంతి విసరడంలోగాని లేక పట్టుకోవడంలోగాని, బొమ్మలతో ఇల్లు కట్టడంలాంటి వాటిలో వెనుకబడియుండడం, ఇతరులను చూచి నేర్చుకోవడం కూడా పరిమితంగానే వుంటుంది.




* దారిలోవున్న వస్తువుల మీది నుండి దాటిపోవడం.



* శరీరం ఊపడం, అవయవాల్ని కదలించడం, తలవాల్చడం, కళ్లదగ్గరగా చేతులు పెట్టుకొని ఆడడం.

* స్వయంగా చేసుకునే పనుల్లో
అంటే తినడం,
దుస్తులు వేసుకోవడం,
స్నానంచేయడం
మొదలగువాటిల్లో
వేరుగా వుంటారు.





వయస్సునుబట్టి దిగువ అంశాలను పరిశీలించండి

| వయస్సు | సాధారణ శిశువుయొక్క ప్రవర్తన | దృష్టిలోపముగల శిశువుయొక్క ప్రవర్తన |
|---|---|---|
| 0-3 నెలలు | శిశువు కళ్లతో ప్రకాశవంతమైన వస్తువు లేక కాంతిని వెంబడించగలదు. | శిశువు కళ్లతో ప్రకాశవంతమైన వస్తువును లేదా కాంతిని వెంబడించలేదు. |
| | శిశువు ధ్వని వచ్చిన ఆధారమువైపు చూచును. | శిశువు ధ్వనివచ్చిన ఆధారమువైపు చూడదు. |
| 3-6 నెలలు | ఆటబొమ్మలను చూచినప్పుడు శిశువు వాటిని చేరుటకు ప్రయత్నించును. | శిశువు వాటివైపు చూడదు. |
| | శిశువు కళ్లలో కళ్లు పెట్టి చూస్తాడు. | శిశువు కళ్లలో కళ్లుపెట్టి చూడలేదు. |
| 6-9 నెలలు | శిశువు అద్దంలో ప్రతిబింబాన్ని చూసి నవ్వుతాడు. | శిశువు అద్దపు ప్రతిబింబాన్ని చూసి నవ్వదు. |
| | శిశువు పూసలు, గింజలు లేదా గోళీ కాయలు మొదలగు చిన్న చిన్న వస్తువులను ఏరుకొనగలదు. | శిశువు చిన్న చిన్న వస్తువులను ఏరుకొనుటలో కష్టముగలదు. |
| 9-12 నెలలు | శిశువు చేతులుపయోగించి వస్తువులను మార్చుట/పని చేయించుట మరియు వాటి వివరాలను గమనిస్తాడు. | శిశువు ఇటువంటి అనుకరణములను చేయుటలో కష్టము కలదు. |
| | శిశువు నమస్తే, బైబై వంటి చిన్న చిన్న చేష్టలను అనుకరిస్తాడు. | శిశువు ఇటువంటి అనుకరణములను చేయుటలో కష్టము కలదు. |
| | శిశువు అడ్డంకులను నివారించుకొని స్వేచ్ఛగా తిరుగుతాడు. | శిశువు అడ్డంకులను నివారించుకోడు స్వేచ్ఛగా తిరుగుటలో కష్టము కలదు. |
| 12-24 నెలలు | శిశువు బొమ్మల పుస్తకాలంటే ఆసక్తి చూపును. | శిశువు పుస్తకములోని బొమ్మలను చూచుటకు ఆసక్తికనబరచడు. |
| | శిశువు నిలువుగీతలు మరియు అడ్డంగీతలు గీయగలడు. | శిశువు గీతలు గీయుటలో కష్టపడును. |

| | | |
|---|---|---|
| 24-36 | శిశువు వృత్తము త్రిభుజము, చతురస్రము మొదలగు సరళరూపములను పోల్చుకోగలడు. | శిశువు రూపములను పోల్చుకొనుటలో కష్టపడును. |
| | శిశువు వృత్తము చూసి గీయగలడు. | శిశువు వృత్తము చూసి గీయుటలో కష్టపడును. |

**మీరు ఇలా చేసి పరిశీలించండి :**

ఈలోపములను వీలయినంత ముందుగానే అనుమానించడం చాలా అవసరం. దృష్టిలోపములను అనుమానించుటకు తల్లులు లేక మౌలిక స్థాయి సిబ్బంది ఈ క్రింది వాటిని చేయవలెను.

| | ఏమిచేయవలెను | సాధారణ స్పందన | అనుమానించదగిన దృష్టిలోపము |
|---|---|---|---|
| 1. | శిశువు ముఖమును మీ ముఖానికి దగ్గరగా వుంచండి | శిశువుకళ్లలో కళ్లుపెట్టి చూస్తాడు | కళ్లలో కళ్లుపెట్టి చూడదు |
| 2. | కళ్లమీద కాంతిని ప్రసరించుట | వెంటనే కళ్లు మూసుకుంటాడు (కళ్లు మిటకరించుట) | కళ్లుమిటకరించదు |
| 3. | బ్యాటరీ లైటు ప్రక్కలకు కిందికీ మీదికీ కదుపుట | కాంతిని అనుకరిస్తాడు | కాంతిని అనుకరించదు |
| 4. | మీ చూపుడువేలును శిశువు కంటివద్దకు (పొడిచే విధంగా) మెల్లగా ముందుకు తీసుకువెళ్లండి | వెంటనే కళ్లు మిటకరిస్తాడు | మిటకరించుట ఉండదు |
| 5. | శబ్దము చేయకుండా ఆటబొమ్మను ఇవ్వండి | శిశువు చూచి దానిని చేరును | చూడదు లేక దానిని చేరదు |

శిశువుకు దృష్టిలోపం వుందని అనుమానించినప్పుడు తీసుకోవలసిన చర్యలలో ఈ క్రిందివి ఉన్నవి :

| అవసరమైన సేవలు | ఏవిధమైన సేవ | సహాయముకోసము వెళ్లవలసినచోటు |
|---|---|---|
| ✠ సంప్రదించుటకు<br>– ప్రాథమిక ఆరోగ్యకేంద్రము (PHC)<br>– నేత్ర వైద్య నిపుణుడు | సమస్యను గుర్తించుట<br>ఎటువంటి కంటి సమస్యకలదో గుర్తించి చికిత్స/నిర్వహణ/సహాయ సాధనాలు మరియు ఉపకరణములను గూర్చి సలహానిచ్చుట | – ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యుని వద్దకు<br>– జిల్లా కేంద్రానికి లేక దగ్గరలోనున్న పట్టణములోని సంబంధిత వైద్య నిపుణుని వద్దకు |
| ✠ విద్యకు<br>– బోధనోపకరణములుగల సాధారణపాఠశాలలు | బోధనోపకరణములు ఉపయోగించుట ద్వారా పాక్షికంగా చూడగలరో అటువంటి శిశువులకు ఈరకమైన విద్యతగియుండును | ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే పాఠశాలలు లేక ప్రభుత్వేతర పాఠశాలల వద్దకు |
| – ఒకటి లేక అంతకంటె ఎక్కువ విషయములను సమన్వయపరచిన ప్రత్యేక తరగతులు | పైవాటివలెనే | పైవాటివలెనే |
| – మామూలు పాఠశాలలో ప్రత్యేక తరగతులు | పైవాటివలెనే | పైవాటివలెనే |

| | | |
|---|---|---|
| – ప్రత్యేక ఉపాధ్యాయుడు | శిశువు యొక్క సామర్థ్యములను ఉపయోగించుటకు సహాయపడును మరియు స్థితి యొక్క తీవ్రతనుబట్టి శిశువుకు బోధించును. కొన్ని సందర్భాలలో బ్రెయిలీ వంటి ప్రత్యామ్నాయ పద్ధతులు, బోధనాపద్ధతులను నేర్పింతురు. | ఆయాజిల్లాలోని లేక సమీప పట్టణములలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర సంస్థలు నిర్వహించే ప్రత్యేకమైన పాఠశాలలకు |
| – సామూహిక ఆధారిత పునరావాస కార్యక్రమము | శిక్షణ మరియు నిర్వహణ కార్యక్రమము గృహ పరిమితము లేక కేంద్ర ఆధారితముగా ఈ కార్యక్రమములో లభ్యమగును. | ఆయాజిల్లాలోని లేక సమీప పట్టణములలోని ప్రభుత్వ లేక ప్రభుత్వేతర సంస్థలకు |
| ✠ మార్గదర్శకత/శిక్షణ<br>జాతీయ సంస్థలు/జిల్లా వికలాంగ పునరావాస కేంద్రాలు<br><br>జిల్లా పునరావాస కేంద్రం | – సమాచారము మరియు మార్గదర్శనము<br>– సరియగు శిక్షణ మరియు వృత్తి మార్గదర్శకాన్ని సూచిస్తాయి<br>– సాధనములను, ఉపకరణములను అందిస్తాయి | నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది విజుయల్లీ హ్యాండిక్యాప్, డెహరాడూన్<br>116, రాజ్‌పూర్ రోడ్, డెహరాడూన్, ఉత్తరప్రదేశ్<br>ఫోన్/ఫ్యాక్స్ 0135-748147 |

కొన్ని ఎంపికచేసిన జిల్లాలలో ఈ సౌకర్యముకలదు. రాష్ట్ర సంక్షేమ శాఖవద్ద తగిన సమాచారము లభిస్తుంది.

5 వ ప్రకరణము

# వినికిడిలోపం (చెవుడు)

సోను వినికిడిలోపంతో జన్మించాడు. అతనికి తల్లి మాటగాని తనచుట్టూవున్నవారి మాటగాని వినబడదు. అతడికప్పటికే ఐదు సంవత్సరముల వయస్సు వచ్చినా గ్రామములోని ఇతర పిల్లలవలె మాట్లాడలేడు. అతడు నిశ్శబ్దంగా సమయాన్ని గడుపుతాడు. ఆ చిన్న సోనుకు వినికిడిలోపము వుండవచ్చును.

ప్రశ్న : వినికిడిలోపం అంటే ఏమిటి?

జవాబు : వినికిడిలోపం అనగా చెవులలోని అసాధారణత వలన ధ్వనులను వినుటలో అశక్తత. తీవ్రతనుబట్టి వినికిడి పాక్షికంగాను సంపూర్ణముగాను ఉండవచ్చును.

ప్రశ్న : చెవులు ఎందుకు ముఖ్యమైనవో మీకు తెలియునా?

జవాబు : చెవులు పగలుగాని రాత్రిగాని మూసుకోవు. వ్యక్తిని ప్రమాదమునుండి కాపాడుటకు ముఖ్యముగా పనిచేయును. పర్యావరణములో మాటను మరియు ధ్వనిని వినుటకు చెవులు సహాయపడును. మనము చెవుల ద్వారా వింటాము కనుకనే పుట్టుక నుండే శిశువు ధ్వనులకు స్పందిస్తాడు. మాట్లాడడం నేర్చుకోవడానికి, శిశువుకు వినికిడి తోడ్పడుతుంది. ఏ కారణము వలననైనా శిశువుకు వినికిడి సమస్యవుంటే సాధారణంగా అతనిలో వినడంకాని, మాట్లాడడంగాని అభివృద్ధికాదు. ఈ వినికిడిలోపం పాక్షికంగాగాని లేదా పూర్తిగాగాని వుండవచ్చును. శిశువులో వినికిడిలోపము తీవ్రముగానున్నను లేదా పూర్తిగా వినలేకపోయినను లేదా అతనిలో **వినికిడిలోప**ము కలదని చెప్పవచ్చును.

దాదాపు మూడునెలల వయస్సు నుండి శిశువులో సాధారణ వినికిడి శక్తి ప్రారంభమై, శబ్దములు మొదలై మనం మాట్లాడించినప్పుడు కేరింతలు కొడతాడు. నిజానికి ఈ ధ్వనులే భాషణం మరియు భాష అభివృద్ధి చెందడానికి ఆధారమవుతాయి.

ప్రశ్న : వినికిడిలోపమున్నచో ఏమి జరుగును?

జవాబు : వినికిడిలోపము వలన :

- పర్యావరణములోగల ధ్వనులను వినలేడు.
- శిశువు ఇంటివద్ద ఎవరి స్వరమునుగాని మాట్లాడిన భాషణుగాని వినలేడు.
- శిశువు తల్లితోగాని మరియు ఇతర కుటుంబ సభ్యులతోగాని వ్యవహరించలేడు.
- శిశువు తన భావాలను వ్యక్తముచేయలేడు. కనుక అతడు ఏడ్వవచ్చును లేదా కోపమును ప్రకటింపవచ్చును.

ప్రశ్న : వినికిడోలోపముగల శిశువునకు ఎలాంటి సమస్యలుండవచ్చును?


జవాబు : శిశువుకు ఈ క్రింది నుదహరించి సమస్యలుండవచ్చును :

- భాష మరియు భాషణా సమస్యలు.
- నిస్సారమైన వ్యక్తీకరణ నైపుణ్యములు.
- ప్రవర్తనాత్మక సమస్యలు.

ప్రశ్న : శిశువులలో సాధారణ సంభాషణ మరియు భాషా సమస్యలేవి ?

జవాబు : సంభాషణ మరియు భాషణలోని సమస్యలు మరియు వ్యక్తీకరించుటలోని అశక్తత ఈ రూపములో ఉండవచ్చును :

- నిస్సారమైన ధ్వని ఉత్పత్తి లేక నిస్సారమైన ధ్వని అనుకరణ.
- భాషణ కేవలం పదాలు, చిన్నవాక్యాల నిర్మాణాలకే పరిమితం కావడం.
- వ్యక్తీకరణముల స్పష్టముగానుండక అభినయాలు మరియు సైగలతో కూడియుండును.



ప్రశ్న : వినికిడి ఎందుకు ప్రభావితమవుతుంది.?★

జవాబు : వినికిడిలోపమును ప్రభావితమొనరించు కారణాంశములు :

- ✠ వంశపారంపర్య కారణాంశములు - కొన్ని వంశానుగత కారణములు వినికిడిలోపమును కలిగింపవచ్చును. కుటుంబములో ఒకరికంటేగాని లేదా కుటుంబములకు వర్తించును.
- ✠ గర్భవతిగా నున్నప్పుడు తల్లిజబ్బుపడడం - తీవ్రమైన జ్వరముతో బాధపడుచున్నప్పుడు గర్భస్థ శిశువుకు వినికిడిలోపము వచ్చే అవకాశం ఎక్కువగా వుంటుంది.
- ✠ పుట్టగానే ఏడ్వడంలో ఆలస్యం - శిశువు పుట్టగానే ఏడ్వడంలో జరిగే ఆలస్యం వలన మెదడు దెబ్బతినే అవకాశముండి అది వినికిడిలోపమునకు దారితీయును.
- ✠ తలకు/చెవికి దెబ్బతగలడం - శిశువు క్రింద పడినప్పుడు తలకు లేక చెవికి గాయమైనచో వినికిడిపై ప్రభావము కలుగవచ్చును.
- ✠ చెవికి ఇన్‌ఫెక్షన్ - చెవికి సంబంధించిన తీవ్రమైనగాని లేక పునరావృత్తమైన ఇన్‌ఫెక్షన్ వలనగాని చెవి నిర్మాణము దెబ్బతినవచ్చును. అది వినికిడిలోపానికి దారితీయవచ్చును.
- ✠ దీర్ఘకాలము విపరీతమైన ధ్వనులు వినుట వలన చెవి పనిచేయటం దెబ్బతినవచ్చును.
- ✠ మందులు - ఎక్కువ మోతాదు లేదా కొన్ని మందులలోని విషపదార్థాల వలన వినికిడి లోపము కలుగవచ్చును.
- ✠ పుట్టిన మరునాడు కామెర్లు వచ్చుట.
- ✠ Rh పొసగక పోవటం★★

---

★★ Rh పొసగకపోవటం - తల్లి రక్తములోని నెగెటివ్ మరియు శిశువు రక్తములోని పాజిటివ్ రిసెస్ కారణాంశములు తీవ్రమైన కామెర్లకు దారితీసి తద్వారా మెదడును దెబ్బతీయును.

★ ప్రకరణము 2 పేజి 5-12 కూడా పరిశీలించుము.

ప్రశ్న : వినికిడిలోపాన్ని ఎలా తెసులుకోవాలి?


జవాబు : వినికిడిలోపాలను గూర్చి తెలుసుకోవడం చాలా ముఖ్యము. అందువలన సమస్యను ముందుగా గుర్తించి, శిశువుకు ముందుగా సహాయాన్ని అందిచవచ్చును. కనుక వీటిని గమనించండి :

- చెవినుండి చీము / రక్తము / నీరు మొదలైనవి కారడం.
- గుబిలి లేదా వ్యర్థ పదార్థాల వలన చెవికాలువ మూసుకుపోవడం.
- చెవి ఆకారలోపం, ధ్వని ప్రసరణకు అవరోధము కలిగించును.
- చెవితమ్మె లేకపోవచ్చును.
- చెవులలో నిర్మాణము ఒకేవిధంగా ఉండకపోవటం.


ప్రశ్న : వినికిడిలోపంగల శిశువు ఏవిధంగా ప్రవర్తించును ?

జవాబు : వినికిడిలోపముగల శిశువు వినికిడి సమస్యవల్ల భిన్నమైన ప్రవర్తనమును మరియు భిన్నమైన అభివృద్ధిని చూపవచ్చును. ఈ క్రింది వానిని బాగా గమనించండి :

- పెద్ద చప్పుళ్ళకు చలించదు.




⊞ తనపేరు పిలిచినా పలుకడు.




⊞ ధ్వని సంబంధమైన (ఘెళఘెళలు, సంగీతము) చర్యలలో పాల్గొనుట తక్కువగా నుండును.



⊞ శిశువు సులభమైన సూచనలను తెలుసుకోలేడు.




⊞ శిశువు మంచి చెవితో వినుటకు తలను ఒక ప్రక్కకు త్రిప్పవచ్చును.




- శిశువు యొక్క భాషణం మరియు భాష తక్కువగాను ఆలస్యంగాను నుండును.

- శిశువు వ్యక్తీకరించుటకు ఎక్కువగా అభినయించును.



- ఎవరైనా మాట్లాడుతున్నప్పుడు శిశువు అయోమయంగా కనిపిస్తాడు.



- శిశువు మందకొడిగాను / ఆవేశపరుడిగాను మారవచ్చును.
- శిశువు మాట్లాడుటకు ఆసక్తి కనబరచడు.





వినికిడిలోపంగల పిల్లవాని పనితనము మరియు ప్రవర్తన పరిసరాలలోని ధ్వనులను వినలేక పోవుటవల్ల, స్పందించకలేకపోవుటవల్ల ప్రభావితమగును.

వయస్సునుబట్టి దిగువ అంశాలను పరిశీలించండి

| వయస్సు | సాధారణ శిశువుయొక్క ప్రవర్తన | వినికిడిలోపముగల శిశువుయొక్క ప్రవర్తన |
|---|---|---|
| 0–3 నెలలు | శిశువు పెద్ద ధ్వనులకు మేల్కొనును | శిశువు పెద్ద ధ్వనులకు మేల్కొనడు |
| | శిశువు పెద్ద ధ్వనులకు బెదురును లేక ఏడ్చును | శిశువు పెద్ద ధ్వనులకు ఏడ్వడు |
| 3–6 నెలలు | శిశువు మృదువైన ధ్వనులను వినును | శిశువు మృదువైన ధ్వనులను వినడు |
| | శిశువు తల్లి గొంతును గుర్తించినట్లు కనబడును. | శిశువు తల్లిగొంతును గుర్తించినట్లు కనబడదు |
| | శిశువు ఆట ఆపి ధ్వనులను లేక భాషణ వినుచున్నట్లు కనిపించును | శిశువు ధ్వనులను లేక భాషణకు స్పందించకుండా ఆడుచునేయుండును. |
| | శిశువు మాట్లాడు వ్యక్తివైపు తిరుగుటకు ప్రయత్నించును. | శిశువు అయోమయంగా చూచును. |
| 6–9 నెలలు | శిశువు తనపేరుకు స్పందించును | శిశువు తన పేరును పిలిచనప్పుడు గుర్తించడు |
| | శిశువు శబ్దము వచ్చుచున్న దిక్కునకు తలను త్రిప్పును | శిశువు శబ్దము వచ్చుచున్న దిక్కునకు తలను త్రిప్పడు |

| | | |
|---|---|---|
| 9-12 నెలలు | క్రొత్త శబ్దములను విన్నప్పుడు శిశువు వాటికోసం వెతుకును లేక చుట్టూ చూచును | వేరే గదినుండి పిలిచిన శిశువు వినలేదు |
| | పిలిచినప్పుడు శిశువు తిరిగి చూచును | పిలిచినప్పుడు శిశువు గమనించదు |
| | ఇటురా, నీకు ఇంకా కావాలా వంటి సాధారణ ఆజ్ఞలు / అడిగి తెలుసుకొను వాటికి శిశువు స్పందించును. | శిశువు వినలేదు కాబట్టి, శిశువు ఆజ్ఞలను అర్థము చేసుకోలేనట్లు వ్యవహరించును |
| 12-18 నెలలు | డోర్‌బెల్, రైలు, కుక్క మొరగటం, కారు హారన్‌వంటి ధ్వనుల భేదములను తెలుసుకోగలడు | భిన్నమైన శబ్దముల భేదమును శిశువు తెలుకోలేడు |

- అభివృద్ధిలో ఆలస్యం వంటి సమస్యలు లేకపోతే, వినికిడిలోపంకల పిల్లలు మామూలు తెలివితేటలు కలిగి వుందురు. వారి వినికిడిలోపం మరియు పరిసరాల ధ్వనులకు స్పందించడం, వాని పనితనం మరియు ప్రవర్తనపై ప్రభావమును చూపును.

- వినికిడిలోపము యొక్క తీవ్రతనుబట్టి ప్రవర్తన మారును. పైన చెప్పబడిన ప్రవర్తనలు, తీవ్ర వినికిడిలోపంతోవున్న పిల్లలలో ఒకేమోస్తరుగా కనబడే లక్షణాలు.

మీరు ఇలా చేసి పరిశీలించండి

| | ఏమిచేయవలెను | సాధారణ స్పందన | అనుమానించదగిన వినికిడిలోపము |
|---|---|---|---|
| 1. | పిల్లవానికి కొంచెము దూరము గంటను మ్రోగించండి | బెదురును, ఏడ్వవచ్చును | బెదరడు లేక ఏడ్వడు |
| 2. | పిల్లవానికి కొంత దూరము నుండి పెద్దగా శబ్దము చేయండి | బెదురును లేక శబ్దము వచ్చిన దిక్కుకు చూచును | స్పందన లేదు |
| 3. | ప్రక్కకు నిలబడి గాని లేక వెనుకకు నిలబడిగాని పిల్లవానితో మాట్లాడుము | ధ్వని వచ్చిన వైపునకు చూచును | స్పందన లేదు |
| 4. | పిల్లవానిని పేరుపెట్టి పిలువుము | పిలిచినవానివైపు చూచును | స్పందన లేదు |
| 5. | తీసుకో, ఇయ్యి, దానిని వదులు వంటి మామూలు ఆదేశాలను అభినయము లేకుండా ఇవ్వండి | తగిన స్పందనతో ఆదేశాలను అనుసరించును | స్పందన లేదు |

ప్రశ్న : సమస్య ఉన్నదని అనుమానపడినప్పుడు ఏమి చేయవలెను ?

జవాబు : వినికిడిలోపమున్నదని అనుమానించినప్పుడు ఈ క్రింది చర్య తీసుకొనవలెను.

| అవసరమైన సేవలు | ఏవిధమైన సేవ | సహాయముకోసము వెళ్లవలసినచోటు |
|---|---|---|
| ⊞ సంప్రదించుటకు | | |
| – ప్రాథమిక ఆరోగ్యకేంద్రము (PHC) | సమస్యను గుర్తించుట | – ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యుని వద్దకు |
| – (చెవి, ముక్కు, గొంతు) వైద్య నిపుణుడు | ఎటువంటి వినికిడి సమస్యకలదో గుర్తించి చికిత్స/నిర్వహణ/సహాయ సాధనాలు మరియు ఉపకరణములను గూర్చి సలహానిచ్చుట | – జిల్లా కేంద్రానికి లేక దగ్గరలోనున్న పట్టణములోని సంబంధిత వైద్య నిపుణుని వద్దకు |
| – ఆడియోలజిస్టు / స్పీచ్ పాథాలజిస్టు | వినికిడిస్థాయి మదింపు / వినికిడిలోపం | పైవాటివలెనే |
| ⊞ విద్యకు | | |
| – బోధనోపకరణములుగల సాధారణపాఠశాలలు | బోధనోపకరణములు వినియోగించుటద్వారా పాక్షికంగా వినికిడిలోపంగల అటువంటి శిశువులకు ఈరకమైన విద్యతగియుండును | ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే పాఠశాలలు లేక ప్రభుత్వేతర పాఠశాలల వద్దకు |

| | | |
|---|---|---|
| – ఒకటి లేక అంతకంటె ఎక్కువ విషయములను సమన్వయపరచిన ప్రత్యేక తరగతులు | బోధనోపకరణములు వినియోగించుటద్వారా పాక్షికంగా వినికిడిలోపంగల అటువంటి శిశువులకు ఈరకమైన విద్యతగియుండును | ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే పాఠశాలలు లేక ప్రభుత్వేతర పాఠశాలల వద్దకు |
| – మామూలు పాఠశాలలో ప్రత్యేక తరగతి గది | పైవాటివలెనే | పైవాటివలెనే |
| – ప్రత్యేక ఉపాధ్యాయుడు | శిశువు యొక్క సామర్థ్యములను ఉపయోగించుటకు సహాయపడును మరియు స్థితి యొక్క తీవ్రతనుబట్టి శిశువుకు బోధించును. కొన్ని సందర్భాలలో సైగలభాష వంటి ప్రత్యామ్నాయ పద్ధతులు, బోధనాపద్ధతులను నేర్పింతురు. | ఆయాజిల్లాలోని లేక సమీప పట్టణములలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర సంస్థలు నిర్వహించే ప్రత్యేకమైన పాఠశాలలకు |
| – సామూహిక ఆధారిత పునరావాస కార్యక్రమము | శిక్షణ మరియు నిర్వహణ కార్యక్రమము గృహ పరిమితము లేక కేంద్ర ఆధారితముగా ఈ కార్యక్రమములో లభ్యమగును. | ఆయాజిల్లాలోని లేక సమీప పట్టణములలోని ప్రభుత్వ లేక ప్రభుత్వేతర సంస్థలకు |

| | | |
|---|---|---|
| ✠ మార్గదర్శకత/శిక్షణ<br>జాతీయ సంస్థలు/జిల్లా వికలాంగ పునరావాస కేంద్రాలు<br><br>జిల్లా పునరావాస కేంద్రం | - సమాచారము మరియు మార్గదర్శనము<br>- సాధనములను, ఉపకరణములను అందిస్తాయి<br>- సరియగు శిక్షణ మరియు వృత్తి మార్గదర్శకాన్ని సూచిస్తాయి | అలీయావర్‌జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ హియరింగ్ హేండికాప్డ్<br>కె.సి.మార్గ్, ముంబాయి-400 050.<br>ఫోన్ : 022-640-0215/0228/9176<br>ఫ్యాక్స్ 26422638<br>ఇ-మైల్ : director@giasdmol.vsnl.net.in |

కొన్ని ఎంపికచేసిన జిల్లాలలో ఈ సౌకర్యముకలదు. రాష్ట్ర సంక్షేమ శాఖవద్ద తగిన సమాచారము లభిస్తుంది.

6 వ ప్రకరణము

# పిల్లలలో మాట్లాడుటలో లోపం (భాషణా లోపం)

ప్రశ్న : మీకు పిల్లల మాటలకు, కూనిరాగాలకు అర్థం తెలుసా?

జవాబు : ఇది పిల్లవాడు సంభాషించుటకు చేసే ప్రయత్నం.

ప్రశ్న : సంభాషణ అంటే ఏమిటి?

జవాబు : సంభాషణ అనగా సందేశమును తెలియజేయడం మరియు భాషణ మరియు భాష, సంభాషణమునకు ఒకరకమైన సాధన.

ప్రశ్న : పిల్లలకు మాట్లాడుటలో లోపం ఎందుకు వస్తుందో మీకు తెలుసా?

జవాబు : ఈ క్రింది కారణములవలన శిశువులో మాట్లాడుటలో లోపములుండును.

- జన్యుసంబంధమైన – కొన్ని భాషణాలోపములు వంశానుగతమై యుండును.
- దెబ్బతిన్న మెదడు – మెదడు దెబ్బతిన్నచో మాట దెబ్బతినును.
- బుద్ధిమాంద్యత/సెరిబ్రల్ పాల్సీ – బుద్ధిమాంద్యత / సెరిబ్రల్ పాల్సీ వలన దెబ్బతినిన మెదడుగల శిశువునకు మాటకూడా దెబ్బతినును.
- వినికిడి లేకపోవటం – శిశువు వినలేకపోవటంలన, మాట్లాడలేక పోవటం లేక అస్పష్టతగా నుండును.
- చీలిన పై పెదవి (మొర్రి) మరియు అంగిలి – చీలిన పెదవి ఉన్నచో మాట అస్పష్టతగా నుండును.
- దెబ్బతిన్న స్వరపేటిక★ – స్వర ఉత్పత్తిలో సమస్యలు.
- తెలియని కారణములు – నిర్ణీతమైన మాట్లాడులోపము నుండి, నత్తి ఇతర సమస్యల వరకు మారవచ్చును.

---

★ స్వరపేటిక / లారనిక్స్ : స్వరపేటిక గొంతులో నుండును మరియు ధ్వనిని ఉత్పత్తి చేయును. ధ్వని ఉత్పత్తి మాట్లాడుటకు అవసరము.

ప్రశ్న : శిశువునకు మాట్లాడుటలో లోపమున్నచో ఏమగును?


జవాబు : శిశువునకు మాట్లాడుటలో లోపమున్నచో శిశువు మాటలుపయోగించి స్పష్టముగా సంభాషింపలేక పోవుటవలన శిశువు ప్రత్యామ్నాయ సంభాషణా పద్ధతిని ఉపయోగించును. భాషణద్వారా భావములను వ్యక్తపరచలేకపోవటం వలన శిశువు యొక్క సరిపెట్టుకొను పద్ధతులు ప్రభావితము కాగలవు వారిని చూస్తూ వేళాకోళము చేయుట మానసిక సమస్యలకు దారితీస్తుంది. (కోపమును వ్యక్తపరచుట, న్యూనతా భావము, వంటరితనము, సంఘంలో కలిసిమెలసి ఉండకపోవటం, మానసికంగా క్రుంగుట, ఆదుర్దా చెందుట మొదలైనవి.)

వయస్సునుబట్టి దిగువ అంశాలను పరిశీలించండి

| వయస్సు | మాట్లాడగల శిశువు | మాట్లాడలేని పిల్లలు |
|---|---|---|
| దాదాపు 6-8 నెలలు | శిశువు ఆయ్.... అష్... వంటి కూనిరాగాలు తీయగలడు | శిశువు అర్థంలేని / ఏవో శబ్దాలను ఉచ్చరించును |
| దాదాపు 9-10 నెలలు | ప్రశ్నించుటకు, కావలసినవి అడుగుట వగైరా శిశువు స్వంత భాషకు దగ్గరగానున్న ధ్వనులను అనటం / ఉచ్చరించటం చేస్తాడు | స్పష్టతలేని శబ్దములను శిశువు చేయగలడు |
| దాదాపు 10-12 నెలలు | శిశువు తాతా, మామా మొదలగు పదములను అనగలడు | శిశువు పదాలను ఉపయోగించలేదు |
| దాదాపు 12-18 నెలలు | శిశువు అవసరాలను పదాలతో తెలుపును | శిశువు పదాలను ఉపయోగించలేదు |
| | శిశువు రెండు పదాల వాక్యములను మాట్లాడగలడు | శిశువు పదములలోను/ వాక్యములలోను మాట్లాడలేదు పరిమిత పదసముదాయమును కలిగియుండును. |

| | | |
|---|---|---|
| దాదాపు 18-24 నెలలు | శిశువు బాగానున్న వాక్యములను మాట్లాడగలడు.<br><br>చుట్టుప్రక్కలనున్న వస్తువుల పేర్లను శిశువు చెప్పగలడు. | శిశువు బాగానున్న వాక్యములను మాట్లాడలేడు.<br><br>చుట్టుప్రక్కలనున్న వస్తువుల పేర్లను శిశువు చెప్పలేడు. |
| | పుస్తకంలోని సాధారణ బొమ్మల పేర్లను శిశువు చెప్పగలడు | పుస్తకంలోని బొమ్మల పేర్లను శిశువు చెప్పలేడు |
| దాదాపు 24-30 నెలలు | శిశువు తన పేరును చెప్పగలడు | శిశువు తన పేరును చెప్పలేడు |
| దాదాపు 30-36 నెలలు | పసివాడు చిన్న/పెద్ద, ఎత్తు/పొట్టి, చల్లని/వేడి వంటి భావనలను చెప్పగలడు | పిల్లవాడు సైగలను వాడును |

☩ ఈ పరిశీలిక పట్టిక పిల్లలలో మాట్లాడుటలో వినికిడి లోపం ఉన్న ఉపయోగపడును. ఇతర మాట్లాడుటలోని లోపాలను భాషా చికిత్సకుని సంప్రదించండి.



సమస్య ఉన్నదని అనుమానించినప్పుడు ఏమి చేయాలి?

శిశువుకు ఒక వేళ మాట్లాడుటలో లోపమున్న తీసుకొనవలసిన చర్యలలో ఇవి కలవు:

| అవసర సేవలు | సేవ ఎటువంటిది | సహాయంకోసం ఎక్కడికి వెళ్లాలి |
|---|---|---|
| ✠ సంప్రదించుటకు | | |
| – పాథ్రమిక ఆరోగ్యకేంద్రము | సమస్యను కనుగొంటాడు | ప్రాథమిక ఆరొగ్యకేంద్రవైద్యుని వద్దకు |
| – సంభాషణా చికిత్సకుడు<br>చెవి, ముక్కు మరియు గొంతు వైద్యుడు | ఎలాంటి భాషణాలోపమోకనుక్కొని, చికిత్స నిర్వహణలకు సలహానిచ్చును. | జిల్లాకేంద్రాలు లేక దగ్గరలోనున్న పట్టణంలోని సంబంధిత డాక్టరువద్దకు. |
| ✠ విద్యకు | | |
| – బోధనోపకరణములుగల సాధారణ పాఠశాలలు | భాషణా లోపం, వినికిడి లోపంతోవున్న పిల్లలకు ఈ రకమైన విద్య తగియున్నది. | ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే పాఠశాలలు లేదా ప్రభుత్వ పాఠశాలల వద్దకు |
| – ఒకటి లేక అంతవంటె ఎక్కువ విషయములను సమన్వయ పరచిన ప్రత్యేక తరగతులు | పైవాటివలెనే | పైవాటివలెనే |
| – మామూలు పాఠశాలల్లో ప్రత్యేక తరగతి గది | పైవాటివలెనే | పైవాటివలెనే |

| | | |
|---|---|---|
| – ప్రత్యేక ఉపాధ్యాయుడు | స్థితి యొక్కతీవ్రతను బట్టి శిశువుయొక్క సామర్థ్యమును, విద్యాబోధనకు సహాయపడతాడు. కొన్ని సందర్భములలో సైగల భాషవంటి ప్రత్యామ్నాయ బోధనా పద్ధతులతో నేర్పబడును. | సంబంధిత జిల్లాలలోని లేదా సమీప పట్టణములలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర సంస్థలు నిర్వహించే ప్రత్యేకమైన పాఠశాలలకు. |
| – సామూహిక ఆధారిత పునరావాస కార్యక్రమము | గృహపరిమిత లేక ఆధారిత శిక్షణ మరియు నిర్వహణ కార్యక్రమము క్రిందలభ్యమగును. | సంబంధిత జిల్లాలలోని లేదా సమీప పట్టణములలోని ప్రభుత్వ లేక ప్రభుత్వేతర సంస్థల వద్దకు. |
| ✠ మార్గదర్శకత / శిక్షణ<br>జాతీయ సంస్థలు / జిల్లా వికలాంగ పునరావాస కేంద్రాలు.<br>జిల్లా పునరావాస కేంద్రాలు. | సమాచారము మరియు మార్గదర్శనము సరియగు శిక్షణ మరియు వృత్తిలో సలహాలిస్తాయి.<br>సాధనములను, ఉపకరణములను అందిస్తాయి | అలీయావర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్‌ది హియరింగ్ హేండీ క్యాప్డ్<br>కే.సి.మార్గ్, ముంబయ్-400050<br>ఫోన్:022-640-0215/0228/9176<br>ఫాక్స్:26422638<br>ఇ-మేల్:director@giasdmol.vsnl.net.in |

కొన్ని ఎంపిక చేసిన జిల్లాలలో ఈ సౌకర్యముకలదు రాష్ట్ర సంక్షేమశాఖ వద్ద తగిన సమాచారము లభిస్తుంది.

7 వ
ప్రకరణము

# పిల్లలలో చలనాంగాల లోపం

కల్యాణికి ప్రసవ సమయంలో పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. ఆమెను ఆసుపత్రికి తీసుకొని వెళ్లిరి. డాక్టరు సహాయంతో ప్రసవించినది. కల్యాణికి చాలా సేపు పురిటి నొప్పులు ఉండెను. పుట్టిన వెంటనే బిడ్డ ఏడ్వలేదు. రెండు రోజుల తర్వాత జ్వరము మరియు ఫిట్స్‌తో అదేపనిగా ఏడ్చాడు. బిడ్డ యొక్క చురుకుదనపు స్థాయి తక్కువగా నుండెను. తదనుసారముగా బిడ్డకు చికిత్స చేసి పంపించివేసారు.

శిశువును ఇంటికి తీసుకువెళ్లాక శిశువు యొక్క కాళ్లు, చేతులు బిగుసుకుపోయి ఇతర పిల్లల వలె తన అవయవములను కదల్చలేకపోతున్నాడని కల్యాణి గ్రహించింది. ఆమె శిశువును స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకొని వెళ్లగా అక్కడ తన శిశువుకు కాళ్లు చేతులు కదిలించడంలో సమస్య వుందని తెలుసుకుంది. చలనాంగాల లోపం అని ఆసమస్యనంటారు.

ప్రశ్న: చలనాంగాల లోపమంటే ఏమిటి?

జవాబు: పిల్లలు తమ రెండు చేతులను మరియు కాళ్ళను తమంతటతాము కదలించ లేకపోవుట లేక వస్తువులను ఒకచోటినుండి వేరొక చోటికి తీసుకొని వెళ్లలేకపోవుట వంటి సామాన్యమైన పనులనుచేయలేని స్థితిని చలనాంగాల లోపమని అంటారు.

ప్రశ్న: అవయవములు ఎందుకు ముఖ్యమైనవో మీకు తెలియునా?

జవాబు: అంగములు మనము కదలుటకు మరియు కదిలించుటకు, దినచర్యలు నిర్వహించుటకు చాలా అవసరము. ఆడుటకు, ప్రాకుటకు, నిలచుటకు, నడచుటకు మొదులగువాటికి శిశువులకు కాళ్లు చేతులు అవసరము.

శిశువు కాళ్లు చేతులు కదల్చలేక పోతే, ఒక చోటు నుండి మరోకచోటుకు కదలడం తన చుట్టువున్న వస్తువులు మరియు బొమ్మలతో ఆడుకోవడం చేయలేడు.

ప్రశ్న: చలనాంగాల లోపం పసివానిపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?

జవాబు: చలనాంగాల లోపం వలన

- పసివాడు కదలలేక పోవటం వలన ఇతరులపై ఆధారపడతాడు.
- శిశువు యొక్క చురుగుతనం తగ్గుతుంది.
- శిశువు వస్తువులు మరియు బొమ్మలతో ఆడుకొనలేక పోవచ్చును.
- శిశువు పరిసరాలను శోధించలేడు.

ప్రశ్న: కదలికలు ఎలా ప్రభావితమవుతాయి?

జవాబు: శరీరములోని అంగములు, ఇతర భాగములు ప్రభావితమయినప్పుడు, సంరక్షకుడు లేదాతల్లి ఆసమస్యను స్పష్టముగా గుర్తించును. క్రింది కారణముల వలన కదలికలు ప్రభావితమవుతాయి;

- వెన్నెముక దెబ్బతిన్నప్పుడు.
- చేతులు మరియు కాళ్ల కండరాలు బిగుసుకు పోయినప్పుడు.
- శరీరములోని వేరువేరు భాగములలోకల ఎముకలు, కీళ్లు ప్రభావితమైనప్పుడు.
- చేతులవేళ్లు, కాలివేళ్లు అతుక్కు పోయినట్లైతే.
- తల ఒక ప్రక్కకు తిరిగి యుండటం.
- తుంటి ఎముకలు సరిగా అతుకుకొనియండకపోవటం.
- పాదాలు ప్రభావితంకావటం మరియు చీలమందదగ్గర వంగి వుండవచ్చును.
- కాళ్లు చేతులలో స్పర్శలేకపోవడం.
- కండరాలలోపం లేదా బలహీనత.
- ప్రభావితమైన అంగముల ఎముకలు మరియు కండరాలు ఇతర అంగములకంటె సన్నగానుండును.
- కండరాలు చిన్నగానగుటవలన ప్రభావితమైన అంగము చిన్నగా చేయబడలేదు.
- మెదడు దెబ్బతినడం.

ప్రశ్న: చలనాంగాల లోపానికి కారణములేవి?

జవాబు: కారణములు సంభవించవచ్చును

గర్భస్థ సమయంలో వీటి వలన

- సెరిబ్రల్ పాల్సీకి దారితీయవచ్చును.
- పోషకాహార లోపము-గర్భిణిగానున్నప్పుడు తల్లి సంతులనమైన ఆహారము సరిగాతినక పోవడం.
- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తీసుకున్న మందులు శిశువు యొక్క పెరుగుదలను ప్రభావితము చేయవచ్చును.
- అసంగతమైన (5వ ప్రకరణములోని పేజి నెం. 37 చూడండి)

ప్రసవసమయంలో

- కాన్పు కష్టమగుట వలన మెదడు దెబ్బతినడం.
- పుట్టగానే ఏడ్వడం ఆలస్యమైనందువలన మెదడులోని కణాలు దెబ్బతినడం.

శిశువుపుట్టిన తర్వాత

- శిశువు నెలలు నిండకముందే పుట్టిన (30 నెలలకు ముందు) లేదా పుట్టినప్పటి బరువు 2 కిలోల కన్నాతక్కువున్న.
- శిశువుకు పోలియో టీకాలు వేయించక పోయినను లేదా అతనికి పోలియో వచ్చినను.
- శిశువుకు ఆహారంలో విటమిన్ 'D' లోపించిన యెడల అది రికెట్స్★ దానివలన చలనాంగలోపము సంభవించును.

---

★ రికెట్స్: అంగాలలోని ఎముకలు విస్తరించి శరీరము యొక్క బరువుచేవంగి పోవచ్చును. పుర్రెకూడా బలహీనముగా నుండును.

ప్రశ్న: చలనాంగాల లోపం ఎందుకు వస్తుంది?

జవాబు: ఈ క్రింది కారణముల వలన చలనాంగాల లోపం కలుగవచ్చును :

- పోలియో – శిశువుకు పోలియో వైరస్ సోకినప్పుడు. అవయవాలలోని కండరాలు దెబ్బతింటాయి.
- సెరిబ్రల్ పాల్సీ – సెరిబ్రల్ పాల్సీ వలన కదలికలపై ప్రభావంపడుతుంది.
- పుట్టకతో వచ్చే వెన్నెముకలోపాలు – వెన్నెముక దెబ్బతిన్నప్పుడు అవయవాల కదలిక కష్టమవుతుంది.
- ప్రమాదాల వలన గాయాలు – ప్రమాదవశమున అవయవాలు దెబ్బతిన్నపుడు కదలికలకు వీలుకాకపోవచ్చును.
- చలనావయవాల అభివృద్ధిలోపం – జన్యు సంబంధమైన లేదా వంశానుగతమైన సమస్యలవలన చేతులు కాళ్లు అభివృద్ధి చెందకపోవడము.
- విటమిన్ 'D' లోపము – శిశువు యొక్క ఆహారములో
- విటమిన్ 'D' లోపించినచో ఎముకలపై ప్రభావము పడును.
- ఎముకలు మరియు కీళ్లలోపాలు – ఎముకలు, కీళ్లు ప్రభావితమైనప్పుడు కదలిక కష్టమవుతుంది.
- కండరాలలోపాలు – మస్క్యులర్ డిస్ట్రోఫీ వంటి సమస్యల వలన కండరాలు బలహీనపడి కదలికలకు కష్టమగును.

8 వ
ప్రకరణము

# సెరిబ్రల్ పాల్సీ

ప్రశ్న: మీకు సెరిబ్రల్ పాల్సీ అంటే తెలుసా?

జవాబు: శరీరంలోని కండరాలు నాడులు పనిచేసే పద్ధతి అసాధారణంగా వుంటే దాన్ని సెరిబ్రల్ పాల్సీ అంటారు. శరీరంలో నాడులు మరియు కండరాల సమన్వయం లేకుండా కదలికలను ప్రభావితం చేస్తాయి. పెరిగే మెదడు దెబ్బతినటం వలన ఇలా జరుగుతుంది.

ప్రశ్న: సెరిబ్రల్ పాల్సీ (కాళ్లు చేతులు బరువుగా వుండి కదలలేకపోవటం) గల బాలుడు ఎలా వుంటాడు?

జవాబు: ఈస్థితి యెక్క లక్షణాలు ఇలా ఉంటాయి;

- నియంత్రణ సరిగాలేని కండరాలు బలహీనమైన సమన్వయానికి దారి తీస్తాయి.
- శరీరంలోని కండరాలు బిగుసుకొని లేదా వ్రేలాడుతూ వుంటాయి.
- కొన్ని సార్లు నియంత్రించ లేని కదలికలుంటాయి.

ప్రశ్న: సెరిబ్రల్ పాల్సీ గల బాలుడికి ఎలాంటి సమస్యలుంటాయి?


జవాబు: పై లక్షణాల వలన బాలుడికి ఈ క్రింది సమస్యలు మరియు కష్టాలుండ వచ్చును.

- ఆలస్యమైన మోటారు మైలురాళ్లు వుండవచ్చును. అనగా శారీరిక అవయవాల అభివృద్ధి ఆలస్యం అవుతుంది. తల నిలపడంలోను, కూర్చోడంలోను, నిలబడడంలోను, నడవడంలోను, ఎక్కడంలోను మరియు పరిగెత్తడంలోను ఆలస్యం జరుగుతుంది.



- శరీరిక సంతులనత సరిగా వుండదు. కదలికలు మెల్లగా మరియు అస్తవ్యస్తంగా వుండడం వలన సంతులనత దెబ్బతిని క్రిందపడే అవకాశమున్నది.

- బాలుడికి ఒక వైపు నుండి మరొకవైపు కదలడంలోను మరియు ఒక వైపు నుండి మరోకవైపు మారడంలోను కష్టము కలుగవచ్చును. బాలుడికి వెనక్కుతిరగడం, ప్రాకడంలోను ఇబ్బంది కలుగ వచ్చును.



- శిశువుకు పాలు త్రాగటానికి సంబంధించిన పీల్చటం, మ్రింగడం నమలడం మరియు చొంగకార్చడం వంటి వాటిలో ఇబ్బంది కలుగ వచ్చును.




- శ్వాసపీల్చుటం, ఏడ్వడం, ధ్వనిచేయడం, మాట్లాడడం మరియు వ్యక్తీకరించడంలో కూడా ఇబ్బంది కలుగవచ్చును.

- శిశువు తనకు సంబంధించిన దినచర్యలగు పండ్లు తోముకోవడం, అన్నం తినడం మొదలగు వాటిలో ఇబ్బందులు కలుగవచ్చును.



- అప్పుడప్పుడు అసాధారణము మరియు నియంత్రించలేని కదలికలవలన శిశువు దైనందిన కార్యక్రమములను సరిగాచేసుకోలేదు.

- సెరిబ్రల్ పాల్సీ గల శిశువులకు ఈ లక్షణములుండ వచ్చును.
  - సగటు తెలివి
  - సగటుకు పైబడ్డ తెలివితేటలు లేదా
  - బుద్ధిమాంద్యత



వయస్సునుబట్టి దీనిని పరిశీలించండి

| వయస్సు | సెరిబ్రల్ పాల్సీ లేని శిశువు | సెరిబ్రల్ పాల్సీ ఉన్న శిశువు |
|---|---|---|
| 2-6 నెలలు | మెడ నిటారుగా నిలుపును | మెడ నిటారుగా నిలుపలేడు |
| 5-10 నెలలు | సహాయం లేకుండా కూర్చుండును | అసాధారణ స్థితిలో కూర్చుంటాడు |
| 9-12 నెలలు | సహాయం లేకుండా నిలబడును | అసాధారణ స్థితిలో నిలబడును |
| 10-20 నెలలు | బాగా నడుచును | అసాధారణ పద్ధతిలో నడుస్తాడు |

మీరు ఇలా చేసి పరిశీలించండి

| ఏమి చేయవలెను | సెరిబ్రల్ పాల్సీ | |
|---|---|---|
| | బిరుసుగా ఉండడం | వ్రేలాడడం |
| శిశువు చేయిపట్టి సున్నితంగా ఊపండి | కదలిక తగ్గుతుంది | వ్రేలాడే బలహీనమైన కదలిక |
| కీళ్లను ముందుకు కదిలించండి | కీళ్లకదలికలో బిగుతుతనం | కీళ్లుసులువుగా కదులుతాయి |
| ఒక బొమ్మను ఇచ్చి శిశువు యొక్క కదలికలను చూడండి | చేరుకోవడంలో, గ్రహించడంలో మరియు మార్పు చేయడంలో ఇబ్బంది | చేరుకోవడంలో, పట్టుకోవడంలో లేక మార్పుచేయడంలో సహాయం అవసరం. |



సెరిబ్రల్ పాల్సీ కలిగిన పిల్లలలో
బుద్ధిమాంద్యత ఉండవచ్చు - లేకపోవచ్చు

## సమస్య ఉందని అనుమానించినపుడు ఏం చేయాలి?

శిశువుకు సెరిబ్రల్ పాల్సీవుందని అనుమానించినపుడు తీసుకోవలసిన చర్యలలో ఈ క్రిందివి ఉన్నవి;

| అవసరమైన సేవలు | ఏవిధమైన సేవ | సహాయముకోసము వెళ్లవలసినచోటు |
|---|---|---|
| ⊞ సంప్రదించుటకు<br>– ప్రాధమిక ఆరోగ్యకేంద్రము (పిహెచ్‌సి)<br>– ఆర్థోపెడిక్ సర్జన్ & ఫిజియోథెరాపిస్ట్ | సమస్యను గుర్తించుట స్థితి యొక్క తీవ్రతను గుర్తించి చికిత్స (నిర్వహణ) సహాయసాధనాలు మరియు ఉపకరణములను గూర్చి సలహానిచ్చుట | ప్రాధమిక ఆరోగ్యకేంద్రవైద్యుని వద్దకు జిల్లా కేంద్రానికి లేక దగ్గరలోనున్న పట్టణములోని సంబంధిత వైద్యనిపుణని వద్దకు |
| ⊞ విద్యకు<br>– బోధనోపకరణములు గల సాధారణ పాఠశాలలు | సహాయసాధనములు, ఉపకరణములు ఉపయోగించుట ద్వారా తమతెలివి తేటల సామర్థ్యమునకు ఎలాంటిఇబ్బంది కలుగదో అట్టివిద్యార్థులకు ఈ రకమైన విద్య తగియున్నది. | ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే పాఠశాలలు లేక ప్రభుత్వ పాఠశాలలవద్దకు. |
| – ఒకటి లేక అంతకంటె ఎక్కువ విషయములను సమన్వయపరచిన ప్రత్యేక తరగతులు. | పైవాటివలెనే | పైవాటివలెనే |

| | | |
|---|---|---|
| – మామూలు పాఠశాలలో ప్రత్యేక తరగతులు<br>– ప్రత్యేక ఉపాధ్యాయుడు | పైవాటివలెనే<br>శిశువుల తెలివి తేటల సామర్థ్యముపై<br>ప్రభావముంటుందో వారికి<br>ఈ చదువు తగిమున్నది | పైవాటివలెనే<br>ఆయాజిల్లాలలోని లేక సమీప<br>పట్టణములలోని<br>ప్రభుత్వ లేక ప్రభుత్వేతర సంస్థలకు. |
| – సామూహిక ఆధారిత పునరావాస<br>కార్యక్రమము (సిబిఆర్ కార్యక్రమము) | శిక్షణ మరియు నిర్వహణ కార్యక్రమము<br>గృహపరిమితము లేక కేంద్ర ఆధారితంగా<br>ఈ సిబిఆర్ కార్యక్రమములోలభ్యమగును. | ఆయాజిల్లాలలోని లేక సమీప<br>పట్టణములలోని ప్రభుత్వ లేక<br>ప్రభుత్వేతర సంస్థలకు. |
| ☩ మార్గదర్శకత / శిక్షణ<br>జాతీయ సంస్థలు/జిల్లా వికలాంగ<br>పునరావాస కేంద్రాలు<br>జిల్లా పునరావాస కేంద్రాలు | సమాచారము మరియు మార్గదర్శనము.<br>సాధనములను, ఉపకరణములను<br>అందిస్తాయి.<br>సరియగు శిక్షణ మరియు వృత్తి<br>మార్గదర్శకాన్ని సూచిస్తాయి. | ఎన్ఐఓహెచ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌ఫర్‌ది<br>ఆర్థోపెడికల్లీ హ్యాండిక్యాప్డ్<br>బి.టి.రోడ్, కలకత్తా, వెస్ట్‌బెంగాల్.<br>దూరవాణి: 033-5567279, 5580789<br>ఫ్యాక్స్; 033-25578379<br>ఇ-మేల్; miloh@,vsnlnet.in |

కొన్ని ఎంపిక చేసిన జిల్లాలలో ఈ సౌకర్యముకలదు. రాష్ట్రసంక్షేమశాఖ వద్ద తగిన సమాచారము లభించును.

9 వ
ప్రకరణము

# బుద్ధిమాంద్యత

రాజుకు రెండు సంవత్సరాల వయస్సుంది. కాని తల సరిగ్గా నిలపలేదు. రాజు తల్లికి అందరిలాగా అతడెందుకు తల నిలపలేడో? ఎందుకు మాట్లాడలేడో తెలయదు. రాజు ఎపుడూ మబ్బుగా సోమరిగా కనబడతాడు. అపుడపుడు అతడికి మూర్ఛలు కూడావస్తాయి. ఇవన్నీ తల్లిదండ్రులకు ఎంతో బాధకలిగించాయి. ఏంచేయాలో తెలియలేదు. అతడు తలబాదు కుంటాడు. ఇరుగు పొరుగు వారు రాజును పట్టణంలోని వైద్యనిపుణునికి చూపించమని చెప్పారు. వారు చెప్పిన ప్రకారము రాజును వైద్యుని దగ్గరికి తీసికొని వెళ్లారు. వైద్యుడు రాజు తల్లిని ఆమె గర్భవతిగా వున్న సమయలోని పరిస్థితి, ఎదుగుదలలోని వెనుక బాటుతనమును గూర్చి తెలుసుకొని దానిని బుద్ధి మాంద్యతగా పేర్కొన్నాడు.

రాజు తల్లికి తన శిశువు యొక్క పరిస్థితిని గూర్చి తెలుసుకోవాలని ఎంతో ఆత్రుతగావున్నది. ఇంకా ఎంతో తెలుసుకోవలసివుంది.

ప్రశ్న: *బుద్ధి మాంద్యత అనగా ఏమి?*

జవాబు: పిల్లల శరీరంతో సమానంగా బుద్ధి వికసింపక పోవడమనే స్థితి అంటే ఒక పిల్లవాడు 10 సంవత్సరాల వయస్సుగల పిల్లవాడైనా 3-5 సంవత్సరాల వయస్సుగల బాలుని వలె ప్రవర్తిస్తాడు.

ప్రశ్న: *బుద్ధి మాంద్యత ఎందుకు వస్తుంది?*

జవాబు: గాయాల వల్ల మెదడులోని ఒక భాగం దెబ్బతినబడం, అంటువ్యాధులు లేదా ప్రసవ సమయంలో తల్లికి కలిగే ఇబ్బందులు, కొన్ని సార్లు జన్యు సంబంధంగా కూడా బుద్ధి మాంద్యత వస్తుంది.

ప్రశ్న: బుద్ధి మాంద్యుడైన పిల్లవాడు ఎలా కన్పిస్తాడు?

జవాబు: బుద్ధి మాంద్యులు సాధారణంగా ఇతర పిల్లల మాదిరిగానే కన్పిస్తారు. కాని కొందరిలో మాత్రము ఈ క్రింది లక్షణములు వుంటాయి.

- తల చిన్నగా లేక పెద్దగా ఉండడం.
- పొట్టిగా ఉండడం.
- నాలుక చాపడం.
- మందకొడిగా నుండు లక్షణాలు.
- చొంగకార్చడం.
- సంతులనంతో నడవలేక పోవడం.

ప్రశ్న: బుద్ధి మాంద్యత పిల్లవానిపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తుంది?

జవాబు: బుద్ధి మాంద్యత పిల్లవాని మొత్తం అభివృద్ధి మీద ప్రభావం చూపుతుంది. పిల్లవాడు భాష, సామాజిక నైపుణ్యములను గ్రహించడంలో వెనకపడతాడు అర్థం చేసుకునే శక్తి అతనిలో తక్కువగా వుంటుంది. అతడి పనులు ఆలస్యంగాను, నిదానంగాను వుంటాయి. ఒక్కొక్కసారి వీరిలో వినికిడిలోపాలు, దృష్టిలో పాలు కూడా వుంటాయి. కొంతమందికి మూర్ఛలు కూడా వస్తాయి.

ప్రశ్న: బుద్ధి మాంద్యుడైన శిశువుకు చికిత్స చేయడానికి ఏదైనామందు వున్నదా?

జవాబు: బుద్ధి మాంద్యత ఒక జబ్బు కాదు కనుక మందులతో నయము కాదు. మెదడు పని చేయటలో ఆలస్యంగా జరిగిన పెరుగుదల వలన ఏర్పడిన స్థితి. దీనికి సంబంధించిక మూర్ఛలు మొదలగు వాటిని మందుల వల్ల తగ్గించవచ్చును.



**బుద్ధి మాంద్యత గల 40% పిల్లలు ఫిట్స్ / నరాలు బిగుసుకుపోయిన వారైయుంటారు.**


ప్రశ్న: బుద్ధి మాంద్యతగల శిశువును ఏవిధంగా బాగు చేస్తారు?

జవాబు: శిక్షణ రూపంలో పిల్లలకు చికిత్స అందజేయబడును తీవ్రత స్థాయికి అనుగుణముగా వారికి శిక్షణ ఇవ్వ బడుతుంది. బుద్ధి మాంద్యత తీవ్రత, మంద్ర, సాధారణ, తీవ్ర లోతైన స్థాయిలలోవుండును.

ప్రశ్న: బుద్ధి మాంద్యతగల పిల్లలు ఏవిధంగా ప్రవర్తిస్తారు?

జవాబు: నైపుణ్యాలోపాలు లేదా సమస్యాత్మక ప్రవర్తన ఈ బుద్ధి మాంద్యులైన పిల్లల ప్రవర్తవలో భిన్నముగా నుండును. అవి.


- వారి ఊహలను లేదా ఆలోచనలను స్పష్టముగా వ్యక్తము చేయలేరు.
- స్పందన ఆలస్యముగా నుండును.
- చెప్పబడిన విషయాలను వారు ఆలస్యంగా గ్రహిస్తారు.
- చిన్న చిన్న నిర్ణయాలను వారు తీసుకోలేరు.
- క్రొత్త పనులను ఆలస్యంగా నేర్చుకుంటారు.
- నిర్దేశింపబడిన పనిని, కొద్ది సేపటి వరకు కూడా అనుసరించలేరు.
- సమస్యాత్మక ప్రవర్తనలకు, మనోవికారములైన మొండి తనము, తలబాదు కొనుట, కొరుక్కోవటం లేదా ఇతరులను కొరకటం వంటివాటికి లోనగుదురు.
- విషయములను జ్ఞాపకముంచుకోలేకపోవడం.
- తినటం, బట్టలు వేసుకోవడం, మలమూత్రాలు విసర్జించడం లాంటి వారి స్వంత దినచర్యలలో సమస్యలుంటాయి.



వయస్సునుబట్టి దిగువ అంశాలను పరిశీలించండి (ఏదుగుదల) :

దిగువనిచ్చిన, ఎదుగుదల వయస్సు తగురీతిలో పిల్లవానిలో బుద్ధి మాంద్యత ఉన్నదని అనుమానింప వచ్చును. దిగువనిచ్చిన, ఎదుగుదల వయస్సుకు తగినరీతిలో చూడుదు;

| దశ సంఖ్య | పిల్లవాని అభివృద్ధి | సాధారణాభివృద్ధి వయస్సు పరిమితి | ఈ వయస్సు వరకు నేర్చుకోలేదంటే అభివృద్ధిలో వెనుకంజ |
|---|---|---|---|
| 1. | కంఠధ్వనికి, పేరుకు స్పందన | 01-03 నెలలు | 04వ నెల వరకు |
| 2. | ఇతరులను చూచి నవ్వుట | 01-04 నెలలు | 06వ నెల వరకు |
| 3. | తల నిలుపుట | 02-06 నెలలు | 06వ నెల వరకు |
| 4. | సహాయము లేకుండా కూర్చుండుట | 05-10 నెలలు | 12వ నెల వరకు |
| 5. | సహాయము లేకుండా నిల్చుండుట | 09-14 నెలలు | 18వ నెల వరకు |
| 6. | మంచిగా నడచుట | 10-20 నెలలు | 20వ నెల వరకు |
| 7. | 2-3 పదాల వాక్యము మాట్లాడుట | 16-30 నెలలు | 20వ నెల వరకు |
| 8. | స్వయంగా తినడం, త్రాగడం | 02-03 సం॥లు | 4వ సం॥రమువరకు |
| 9. | తన పేరు చెప్పుట | 02-03 సం॥లు | 4వ సం॥రమువరకు |
| 10. | విసర్జనలను తెలుసుకొనుట | 03-04 సం॥లు | 4వ సం॥రమువరకు |
| 11. | చిన్న ప్రమాదాలు నివారించుకొనుట | 03-04 సం॥లు | 4వ సం॥రమువరకు |



ఇలా చేసి పరిశీలించండి

| పరిశీలించవలసినవి | మామూలు పిల్లలు | బుద్ధిమాంద్యత గల పిల్లలు |
|---|---|---|
| పిల్లవాని ఎదుగుదలను పరిశీలించాలి | పిల్లవాని వయస్సుకుతగిన ఎదుగుదల వుంటుంది | పిల్లవాని ఎదుగుదలలో వెనుకబాటుతనం ఉంటుంది |
| పిల్లవాని సంభాషణ పరిశీలించుట | పిల్లవాని సంభాషణ సరియైన వయస్సులో ఆరంభిస్తాడు | పిల్లవాని వయస్సుకు తగిన పదాలను వ్యక్తపరచలేడు |
| 11/2 సం॥ వయస్సుగల పిల్లవాని అనుకరణ | పిల్లవాడు అనుకరిస్తూ బైబై లాంటి కొత్త పదాలు నేర్చుకుంటాడు | పిల్లవాడు అనుకరణలో అతిమెల్లగా వుంటాడు. కొన్ని మార్లు అనుకరిచకపోవచ్చు. |
| 3 సం॥ల వయస్సుగల పిల్లవాని వ్యక్తీకరణ | పిల్లవాడు ఆహారపదార్థాలు కావలసిన ఇతర అంశాలను అడుగగలడు | పిల్లవానికి తనకు కావలసినదేదో తెలయదు చెప్పలేడు. |
| ఎంత సమయము ఆడుకుంటాడో చూడండి | ఆనందం కలుగుతున్నంత వరకు పిల్లవాడు బొమ్మల ఆటను అనుసరిస్తాడు. | పిల్లవాడు ఏదో ఒక ఆటలో చాలా సేపు వుండడు. |
| 4-8 నెలల వయస్సులో ఆట బొమ్మలతో ఆడుకుంటాడేమో చూడాలి | పిల్లవాడు వయస్సునుబట్టి బొమ్మలను చేరడానికి, లాగడానికి, కొట్టడానికి, నోటితో పట్టుకోడానికి, ఆడుకోటానికి ప్రయత్నిస్తాడు. | పిల్లవాడు బొమ్మలను చేరలేడు, లాగలేడు మరియు ఆడుకోలేడు. |



**బుద్ధి మాంద్యత గల పిల్లలలో 60% వరకు ప్రవర్తనా సమస్యలుంటాయి**

బుద్ధి మాంద్యత కలదని అనుమానమున్న, తీసుకోవలసి చర్యలలో ఈ క్రిందివి కలిసియున్నవి

| అవసర సేవలు | ఏవిధమైన సేవ | సహాయంకోసం వెళ్లవలసినచోటు |
|---|---|---|
| ⊞ సంప్రదించుటకు | | |
| – ప్రాథమిక ఆరోగ్యకేంద్రము (పిహెచ్‌సి) | సమస్యను గుర్తిస్తాడు | ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని చికిత్సకుని వద్దకు |
| – నిపుణుల బృందము; పిడియాట్రీషియన్, స్పీచ్‌థెరాపిస్ట్ ఫిజియా థెరాపిస్ట్, ప్రత్యేక విద్యావేత్త ప్రత్యేక మనోవైజ్ఞానికుడు | స్థితి యొక్క తీవ్రతను గుర్తించి చికిత్స నిర్వహణ, సహాయసాధనాలు మరియు ఉపకరణములను గూర్చి సలహాలనిస్తారు. | సంబంధిత జిల్లాకేంద్రానికి దగ్గరలో నున్న పట్టణము లేక ప్రత్యేక పాఠశాలకు. |
| ⊞ విద్యకు | | |
| – బోధనోపకరణములు గల సాధారణ పాఠశాలలు | ఇటువంటి విద్య పాక్షికంగా బుద్ధిమాంద్యత గలిగి మరియు ఇంచు మించుగా అటువంటి వారికి ఈ రకమైన చదువు సరిపోవును. | ప్రభుత్వ పాఠశాలలు లేక ప్రభుత్వ సహాయమును పొందుచున్న పాఠశాలలకు. |
| – ఒకటి లేక అంతకంటె ఎక్కువ విషయము లను సమన్వయపరచిన ప్రత్యేక తరగతులు. | పైవాటివలెనే | పైవాటివలెనే |
| – మామూలు పాఠశాలలో ప్రత్యేక తరగతులు | పైవాటివలెనే | పైవాటివలెనే |

| | | |
|---|---|---|
| – ప్రత్యేక ఉపాధ్యాయుడు | ఇట్టి చదువు మితమైన, తీవ్రమైన మరియు అమితముగా బుద్ధి మాంద్యత గలవారికి అవసరము. | ఆయాజిల్లాలలోని లేక సమీప పట్టణములలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర సంస్థలు నిర్వహించే ప్రత్యేకమైన పాఠశాలలకు. |
| – సామూహిక ఆధారిత పునరావాస కార్యక్రమము | శిక్షణ మరియు నిర్వహణ కార్యక్రమము గృహపరిమితము లేక కేంద్ర ఆధారితంగా ఈ సిబిఆర్ కార్యక్రమములోలభ్యమగును. | ఆయాజిల్లాలలోని లేక సమీప పట్టణములలోని ప్రభుత్వ లేక ప్రభుత్వేతర సంస్థలకు |
| ✠ మార్గదర్శకత / శిక్షణ<br>జాతీయ సంస్థలు, జిల్లా వికలాంగ పునరావాస కేంద్రములు (డిబిఆర్‌సి)<br><br>సాధనములను, ఉపకరణములను | సమాచారము మరియు మార్గదర్శనము. సరియగు శిక్షణ మరియు వృత్తి మార్గదర్శ కాన్ని సూచిస్తాయి.<br>దూరవాణి: 040-27751741<br>అందిస్తాయి | జాతీయ మానసిక వికలాంగ సంస్థ NIMH మనోవికాస్‌నగర్, సికింద్రాబాద్-500009 ఆంధ్రప్రదేశ్, భారతదేశం.<br><br>ఫ్యాక్స్: 040-27750198<br>ఇమేల్ : hyd1_nimhldhk@sancharnet.in<br>Website : www.nimhindia.org |

కొన్ని ఎంపిక చేసిన జిల్లాలలో ఈ సౌకర్యముకలదు. రాష్ట్రసంక్షేమశాఖ వద్ద తగిన సమాచారము లభిస్తుంది.

# అనుబంధము - 1

## పిల్లల పెంపకంగూర్చి తెలిపే

## సూచనల బ్రోచర్లు

## మీ బిడ్డ మొదటి నెలలో ఏమేమి చేయగలదో తెలుసా మీకు?

### పుట్టుక నుండి 1వ నెల

మీరు ఇప్పుడు ఒక బిడ్డకు తల్లి దండ్రులు. మీ బిడ్డ మొదటి నెలలో ఏమేమి చేయగలదో తెలుసామీకు? ఈ క్రింది విషయములు మీ బిడ్డలో గమనించి ఆనందించండి.

1. పుట్టిన మొదటి రోజు నుండి మీ బిడ్డకు ఆకలి తెలియును.



2. తన అవసరములను (ఉదా: ఆకలి, భయము, ఇబ్బంది) ఏడవడం ద్వారా మీకు తెలియజేయును.



3. మీ బిడ్డ శబ్దము/చప్పుడు వినినప్పుడు ఆ దిక్కువైపు తిరిగి, చూడగలుగుతుంది. మిగిలిన శబ్దముల కంటే మనుషుల స్వరములు వినుటకు ఇష్టపడును.




ప్రారంభిక
మధ్యవర్తిత్వ
సీరీస్

# మీ పసిబిడ్డ


## పుట్టుక నుండి ఒక నెల వరకు (మొదటి నెలలో)

అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.

4. మొదటి నెలలోని రోజుల్లో ఎక్కువ సమయము మీ బిడ్డ నిద్రపోతూ, మధ్య మధ్యన సుమారు కొన్ని నిమిషముల సేపు మేలుకొని ఉండును.



5. మొదటి వారం తరువాత మీ బిడ్డ పెద్దవి మరియు ఆకర్షణీయమైన వస్తువుల మీద దృష్టి కేంద్రీకరించి చూడగలుగును.



6. మీ బిడ్డ మొదటి నెలలోనే వాసనలకు ప్రతిస్పందించగలదు. ఉదా: పాలవాసన వచ్చినపుడు రొమ్ము వైపు తిరుగును.



7. వివిధ రుచులకు వివిధ రకములుగా స్పందించును. ఉదా: చేదు లేక పుల్లని మందు త్రాగించినచో ముఖము చిట్లించును.



ఇది తొలి మెట్టు మాత్రమే. మీ బిడ్డ మేలుకొని, హుషారుగా ఉన్న సమయములో ఆకర్షణీయమైన వస్తువులను చూపించండి. ముచ్చట్లు చెప్పండి.

ప్రారంభిక మధ్యవర్తిత్వ సీరీస్

# బిడ్డ పరిశీలనా శక్తిని గమనించండి

## 2 నుండి 6 నెలలు

అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.

మీ బిడ్డ ఏమేమి పనులను చేయగలడో మీకు తెలుసా?

**2 నుండి 6 నెలలు:**

మీ బిడ్డకు ఇప్పుడు ఒక నెల నిండినది. ఇప్పుడు మీ బిడ్డ మరెన్నో పనులు జేసి మిమ్ములను ఆనందపరచగలడు.

1. మీరు మీ బిడ్డ ఎదుట బొమ్మలు వేలాడదీసినపుడు, వాటిని గమనించడం మొదలుపెట్టును. రెండు నెలల తరువాత కొద్ది దూరంలో ఉన్న వస్తువులను కూడా చూడగల్గును. నాలుగు నెలలు నిండిన తరువాత పెద్దలవలె చూడగలుగును.



2. మూడవ నెలలో మీరు మీ బిడ్డ వైపు చూసి నవ్వినచో తిరిగి నవ్వును.



3. చేతివేళ్లు, ఆట వస్తువులను నోట్లో పెట్టుకొని ఆడుకొనును.



4. కాళ్లు చేతులు ఆడిస్తూ ఆనందించును. బొమ్మలను చూసి గుర్తుపట్టును.



5. ఆట వస్తువులు, బొమ్మలు చూపించి ఆడిపించిన లేక తనతో మాట్లాడిన కేరింతలు కొడ్తూ గట్టిగా నవ్వును.



6. ఆట వస్తువులను లాగినపుడు లేదా ఊపినపుడు శబ్దమువచ్చినచో, దానిని నేర్చుకొని, తిరిగి అలాగే చేయుటకు ప్రయత్నించును.



7. నాలుగు నెలలు నిండిన తరువాత మీ బిడ్డ వస్తువులను బొమ్మలను ఒక నిమిషము కన్న ఎక్కువ సేపు గమనించడం మొదలు పెట్టును.



8. ఐదు నెలల వయస్సు నుండి బిడ్డ తనను ఆకర్షించిన వస్తువులను అందుకొనుటకు ప్రయత్నించును.




9. మీ ఒడిలో బిడ్డ కూర్చొనియున్నపుడు ఏదేని వస్తువు చేతి నుండి క్రిందపడిన, అది ఎక్కడ పడునో అని చూచును.



10. ఆరు నెలల వయస్సులో బిడ్డ తెలిసిన ముఖములు గుర్తించుట మొదలు పెట్టి, కొత్తవారి దగ్గరకు వెళ్ళడానికి నిరాకరించును.



11. తల్లి లేదా కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపడానికి ఇష్టపడును.



**ఇవి అన్నియు మీ బిడ్డయందు మీరు గమనించవచ్చు మీ బిడ్డ ఎదుట ఆకర్షణీయమైన, రంగు రంగుల వస్తువులను, ఆట బొమ్మలను (గిలక, గంట మొ॥నవి. ఉంచి, వాటితో తను ఆడుకోవడంలో సహకరించాలి. ఆట వస్తువులు మీ బిడ్డ చేతిలో పట్టుకొనుటకు వీలుగా, హాని కలిగించనివి ఉండవలెను.**

## మీ బిడ్డ ఎన్నో క్రొత్త విషయాలను నేర్చుకోవడం మొదలు పెడతాడు.

## 6 నుండి 12 నెలలు

మీ పిల్లవానికి ఇప్పుడు ఆరు నెలలు నిండినవి. తన చుట్టూ ఉన్న వస్తువులను, మనుషుల పరిసరాల గురించి ఏ విధముగా నేర్చుకుంటాడో గమనించండి.

1. వస్తువులను చేతితో పట్టుకొని ఒక ఒక చేతినుంచి మరొక చేతికి మార్చును.



2. వస్తువులను పట్టుకొని లేదా నోటిలో పెట్టుకొని. క్రింద వేసి, నేలపై కొట్టి ఆనందించును.



3. మీ బిడ్డ తేలికైన అమరికలు చేయుటకు యిష్టపడును. ఉదా: ఒక వస్తువుపై మరి యొక్క వస్తువును అమర్చుట. ఒక్కొక్క బొమ్మతో 2 లేక 3 నిమిషాలు ఆడుకోవటం మొదలగునవి.



4. ఏడవనెల వచ్చేసరికి తన పేరును గుర్తుపట్టి, పిలిచినచో తిరిగి చూచును, 48వ నెలలో కుటుంబ సభ్యుల పేర్లను గుర్తుపట్టుట ప్రారంభించును.



ప్రారంభిక మధ్యవర్తిత్వ సీరీస్

# అవకాశం కలిపించండి నేర్చుకోవడం గమనించండి

(6 నుండి 12 నెలలు)

అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.

5. మీ బిడ్డ లక్ష్య సాధనకు ప్రయత్నిస్తాడు. ఉదా: ఆడుతున్న వస్తువు దూరంగా వెళ్ళినను తిరిగి తెచ్చు కొనును.



6. ఎనిమిదవ నెలలో కిందపడిన వస్తువులకోసము, దాచిన వస్తువులకోసము వెతకుటకు ప్రయత్నించును.



7. మీరు మాట్లాడే భాషలోని చిన్న చిన్న పదములు ఉచ్చరించుటకు ప్రయత్నించును.





8. ఆటవస్తువులను ఏ విధముగా ఉపయోగించవలెనో తెలిసికొనును. ఉదా: బంతిని తన్నుట, వస్తువులను క్రిందపడవేయుట మొదలగునవి.



9. మీ బిడ్డ పదాలయొక్క అర్థాన్ని గ్రహించి, చేతల / సంజ్ఞల ద్వారా చూపించగలుగుతాడు.




10. మీ బిడ్డ క్రొత్తవారిని చూస్తే జంకుతాడు మరియు తల్లినుండి వేరుచేసినపుడు ఏడుస్తాడు / భయపడతాడు.



11. మీ బిడ్డ తల్లి లేదా సంరక్షకుల చేష్టలను అనుకరించి వారి మెప్పు పొందదానికి ప్రయత్నిస్తాడు. ఉదా: ఆవలించుట, నవ్వుట మొదలగునవి.



మీ బిడ్డకు మీరు చాలా విషయాలు నేర్పించవచ్చు. మీ పిల్లలను ఆడుకోనివ్వండి. మీ పిల్లలకు సరైన ఆటవస్తువులు ఇవ్వటంద్వారా వారిలో గ్రహణశక్తి పెరుగుతుంది. ఉదా: మీ బిడ్డ చూస్తుండగా ఏదైన బొమ్మని గుడ్డతో కప్పినపుడు ఎలా వెతుకుతాడో గమనించండి.

## నేను పనులను స్వంతంగా ఎలా చేయగలనో గమనించండి.

### 12 నుండి 18 నెలలు

ఇప్పుడు నా మొదటి పుట్టిన రోజు అయినది కనుక నా పనులు నేను స్వంతంగా చేసుకోవటం మరియు నా కుటుంబ సభ్యులతో పాల్గొనటం చూడండి.

1. సులభ పద్ధతుల ద్వారా వస్తువు లను మరియు బొమ్మలను ఉపయోగించటం నేర్చుకొంటున్నాను.



2. నా పనులు నేను సొంతంగా చేసుకోవడం నేర్చుకొంటున్నాను. అందుకే వస్తువులు ఎలా పని చేస్తాయో తెల్సుకోవటానికి ఆసక్తి చూపిస్తాను.



3. నేను ఆడుకొనేటప్పుడు అమ్మ దగ్గర లేకపోతే ఏడుస్తాను.



4. నేను వస్తువులతో ఆడుకోవటం, లాగటం ద్వారా చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుట నేర్చుకొంటాను.
   ఉదా: సీసామూతను తెరవడం.



5. నాకు ఇంట్లోకి, బయటకు తిరగడం మరియు నా దృష్టిని ఆకర్షించు వస్తువులను గమనించడం ఇష్టం.




6. నాకు తినడం దగ్గడం, లాంటి చిన్న పనులు అనుకరించడం ఇష్టం.



7. అమ్మ, నాన్న భావాలని అర్థం చేసుకోగలుగుతాను. ఉదా: అమ్మ కోపంగా చూసినపుడు ఏడుస్తాను.



8. నేను ఏదైనా పనిని చేయగలిగినపుడు నాకు సంతోషం కలుగుతుంది.



9. నా వయస్సు పిల్లలతో ఆడుకోవటానికి ఇష్టపడతాను.



10. నాకు దాచిన వస్తువులను ఎలా వెతకాలో తెలుసు.



11. నేను చిన్న చిన్న ఆజ్ఞలను అర్థం చేసుకొంటాను. ఉదా: " నాకు బంతి ఇవ్వు "



12. నేను నా శరీర భాగాలు గుర్తిస్తాను. ఉదా: చెవి, ముక్కు



13. నేను ఏ వస్తువులను ఎలా వాడాలో నేర్చుకొంటున్నాను. ఉదా : చీపురు, దువ్వెన, ఆటవస్తువులు మొదలైనవి



14. నేను వస్తువుల రంగు, ఆకారం బట్టి వాటిని వేరు చేయగలను.



**మీ బిడ్డ ఆడుతూ, చిన్న చిన్న పొరపాట్లు చేస్తూ నూతన సమ్యసను పరిష్కరించుట నేర్చుకుంటాడు. మీ పిల్లలు నేర్చుకొనే అవకాశాలను కలిగించండి.**

## తల్లి పాలు పట్టుట

1. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించాలి.



2. ప్రతి తల్లి తన బిడ్డకు చను పాలు యివ్వాలి.



3. చాలా మంది తల్లులు బిడ్డలకు చను పాలు ఇచ్చుటకు ఉత్సాహం చూపించరు. వారికి ప్రోత్సాహం మరియు భర్త, యితర కుటుంబ సభ్యుల వద్ద నుండి తగిన సహకారం అవసరం.

4. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన పాలు సమృద్ధిగా వుంటాయి.

## తల్లి పాలు ఇచ్చుట వలన కలిగే లాభాలు

1. బిడ్డకు 4 నుండి 6 నెలలు వచ్చువరకు తల్లిపాలు ఒక్కటే సరిపోతాయి.
2. తల్లిపాలు బిడ్డకు ఎంతో మంచిది.
3. తల్లిపాలు సులువుగా జీర్ణమవుతాయి.
4. తల్లిపాలు బిడ్డను అంటువ్యాధుల నుండి రక్షిస్తాయి. ముఖ్యముగా బిడ్డను ప్రసవించిన మొదటి కొద్ది రోజుల పాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా వుంటుంది.
5. చనుబాలు యిచ్చు తల్లులకు బిడ్డ పుట్టిన తరువాత బహిష్టులు చాలా ఆలస్యంగా ప్రారంభమవుతాయి. దీని వల్ల యీ బిడ్డకు మరొక బిడ్డకు మధ్య వ్యవధి పెంచుకోవడానికి సహాయపడుతుంది.
6. ఆర్థికపరమైన అంశాలు

ఎ. బిడ్డకు నాలుగు నెలల వయస్సు వరకు ఇతర ఆహారం అవసరంలేదు.

బి. పాలడబ్బాలకు, పాలు త్రాగించు సీసాలకు, మరియు ఇతర ఆహారములకు ఖర్చు ఉండదు.

7. ఉద్వేగ పూరితమైన అంశాలు తల్లికి, బిడ్డకు, మధ్య శారీరక, మానసిక బంధాన్ని పెంపొందించుతాయి.

**బిడ్డకు తల్లిపాలు తగినంతగా లభించినట్లయితే:**

ఎ. తల్లిపాలు త్రాగిన బిడ్డ 2-3 గంటల సేపు హాయిగా నిద్రపోతుంది.

బి. అట్టి బిడ్డ రోజుకు 7 నుండి 8 సార్లు మలము విసర్జించును.

సి. బిడ్డ తగినంతగా ఎదుగును.

డి. బిడ్డ హుషారుగా ఆడుకొనును.

బిడ్డకు పాలు ఎప్పుడు అవసరమున్నదో గుర్తించి అప్పుడే పట్టవలెను. ఈ పద్ధతి బిడ్డకు 3 గంటల వ్యవధిలో పాలు యిచ్చు ప్రణాళిక కంటే మంచిది. తల్లి తన బిడ్డకు పాల నిచ్చు వ్యవధిని బట్టి గడియారం సరిదిద్దుకొనవలెను గాని కాలమును బట్టి బిడ్డకు పాలనిచ్చు పద్ధతి సరైనది కాదు. బిడ్డకు కనీసం 3 గంటలకొకసారి పాలు పట్టవలెను.

**బిడ్డకు పోత పాలు**

బిడ్డకు పాలను సీసాతోగాని చెంచాతోగాని పట్టవలెను.

పోత పాలు రెండు రకములుగా వుంటాయి:

1. పాడి పరిశ్రమ ఉత్పత్తులు: ఆవు పాలు, గేదె పాలు, మేక పాలు మొదలగునవి.

2. డబ్బా పాలు లాక్టోజిన్, లాక్టోడెక్స్, పొడరుతో తయారుచేయుపాలు. ఈ పోత పాలు పట్టడం డబ్బు మరియు శ్రమతో కూడుకున్నపని. అంతేగాక తల్లికి కూడ శ్రమ.

**సీసా పాలు పట్టడంలో కొన్ని సలహాలు**

1. పాలు పట్టుటకు ముందు సీసాను మరియు నిప్పలును (రబ్బరు పీక) సబ్బు నీళ్ళు ఉపయోగించి బ్రష్‌తో శుభ్రముగా కడుగవలెను.



2. పాల సీసాకు పది నిమిషములు మరియు రబ్బరు పీకను రెండు నిమిషముల పాటు వేడి నీళ్ళలో మరగనివ్వవలెను.




3. బిడ్డకు పాలు పట్టునప్పుడు సరైన పద్ధతిలో సీసాను పట్టుకొన వలయును.

తప్పు సరైనది



4. పాలు పట్టినతర్వాత బిడ్డను భుజంపై వేసుకొని నెమ్మదిగా తట్టాలి తేన్పేవరకు.

5. బిడ్డ పాలు త్రాగిన తరువాత సీసాలో మిగిలిన పాలను పారబోయవలెను.



6. బిడ్డ నిద్రపోతున్నప్పుడు పాలు త్రాగించరాదు.

**ఇవ్వాల్సిన పాల మోతాదులు**

| బిడ్డ వయస్సు | రోజుకు యివ్వాల్సిన పర్యాయములు |
|---|---|
| పుట్టినప్పటి నుండి నెలరోజుల వరకు | 6–8 పర్యాయములు |
| 1–3 మాసములు | 5–6 పర్యాయములు |
| 3–6 మాసములు | 4–5 పర్యాయములు |
| 6–12 మాసములు | 3–4 పర్యాయములు |

ప్రారంభిక మధ్యవర్తిత్వ సీరీస్

# శిశు పోషణ

అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.


### ఇవ్వాల్సిన పాల మోతాదులు

| వయస్సు | ప్రతి పర్యాయము ఇవ్వాల్సిన పాలసగటు కొలత |
|---|---|
| 1-2 వారములు | 50-75 మి.లీ. |
| 2 వారములు నుండి | 100-125 మి.లీ. |
| 2-3 వారములు | 125-150 మి.లీ. |
| 3-4 వారములు | 150-175 మి.లీ. |
| 5-12 వారములు | 175-225 మి.లీ. |

తల్లి, బిడ్డకు సీసాతో పాలు పట్టునపుడు తన ఒడిలో పడుకోబెట్టుకోవడం ద్వారా ఇద్దరి మధ్య అనుబంధాన్ని పెంచుతుంది.

### అనుబంధాహారము

బిడ్డకు పాలతో బాటు ఇతర ఘన ఆహార పదార్థములను ఇచ్చుట ప్రారంభించవలెను.




1. బిడ్డకు 4 నుండి 6 నెలల తరువాత తల్లి పాలతో బాటు యితర ఆహార పదార్థములు అవసరం.
2. పళ్లరసాలు, అరటిపండు, కూరగాయలు మరియు యితర ఘన ఆహార పదార్థములను గుజ్జులా చేసి బిడ్డకు సరిపడు ఆహారం గురించి డాక్టరును సంప్రదించండి.
3. మూడేళ్ళలోపు బిడ్డకు రోజుకు 5 నుండి 6 సార్లు ఆహారం అవసరం.
4. బిడ్డకు యిచ్చు ఆహారంలో ఆకుకూరలు, నెయ్యి పప్పుదినుసులు మరియు కోడి గ్రుడ్డు మొదలగునవి కలిపి పెట్టవలెను.

### ఆహారపు అలవాట్లు

1. 2 నుండి 5 సంవత్సరములలోపు పిల్లలకు సాధారణముగా ఏర్పడే ఆహారపు అలవాట్లకు తల్లిదండ్రులే బాధ్యులు.
2. బిడ్డకు ఇంట్లో తయారు చేసిన మిశ్రమ ఆహారం ఇవ్వవలెను.

3. బిడ్డ ఆకలిని గుర్తించి వివిధ ఆహార పదార్థములను ఒక దాని తర్వాత మరొకటి 15 రోజుల వ్యవధి యిచ్చి యివ్వవలెను. ఒక వేళ బిడ్డ ఏదైనా ఆహార పదార్థమును తినుటకు నిరాకరించినచో, తాత్కాలికంగా ఆపి వేసి కొన్ని రోజుల తరువాత మళ్ళీ ఇవ్వవలెను.

4. సరియైన వేళకు తినేటట్లు అలవాటు చేయాలి.

5. పిల్లలకు ఆహారం ఇచ్చునప్పుడు ఒక్కోసారి వారికి కథలు చెబుతూ తినిపించాల్సిన అవసరం ఉంటుంది.

6. పిల్లలను ఎత్తుకొని, బయటికి తిప్పుతూ తినిపించకూడదు.

7. పిల్లలకు అవసరానికన్నా ఎక్కువగా తినిపించకూడదు.


8. పిల్లలకు సాధారణముగా ఆహార పదార్థముల పట్ల ఇష్టాలు యితర కుటుంబ సభ్యుల వ్యాఖ్యల వల్ల ఏర్పడుతాయి. తల్లిదండ్రులకు మరియు బిడ్డకు సరైన సామరస్యం ఉన్నట్లయితే వివిధరకముల ఆహార పదార్థములను బిడ్డకు తినిపించుటకు సహాయపడుతుంది.

9. పిల్లలకు ఆహారం తినుటకు ఏవిధమైన పారితోషికం యిచ్చుట అలవాటు చేయకూడదు.

ప్రారంభిక మధ్యవర్తిత్వ సీరీస్

# పసిపిల్లలకు తీసుకోవలసిన జాగ్రత్తలు

అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.




పసిపిల్లలను ఒంటరిగా మెట్లవద్ద వదలరాదు.



పసిపిల్లలను పడిపోకుండా కాపాడుటకు చిన్న చెక్క తలుపును ద్వారమునకు అడ్డుగా అమర్చవలెను.



మనం వాడే మందులుగాని, చెట్ల, పురుగుల మందులుగాని మరియు ఇతర అపాయకరమైన వస్తువులు పసిపిల్లలకు అందుబాటులో ఉంచరాదు.




మనం వాడే మందులుగాని, చెట్ల, పురుగుల మందులుగాని మరియు ఇతర అపాయకరమైన వస్తువులను షెల్ఫులలో పెట్టి తాళము వేయాలి.

ప్రారంభిక మధ్యవర్తిత్వ సీరీస్

# పసిపిల్లలకు తీసుకోవలసిన జాగ్రత్తలు


అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.



పసిపిల్లలను ఒంటరిగా వంటపొయ్యి దగ్గర వదలరాదు మరియు వంటపొయ్యిని ఎట్టి పరిస్థితులలోనూ నేలమీద ఉంచరాదు.



వంటపొయ్యిని ఎత్తైన ప్లాట్‌ఫారమ్‌పై ఉంచాలి మరియు తల్లి ఎప్పుడూ పిల్లలను ఓకంట కనిపెడుతూ వుండాలి.



విద్యుత్ పరికరాలను పసిపిల్లల అందుబాటులో ఉంచరాదు మరియు ఎట్టి పరిస్థితులలోనూ విద్యుత్‌శక్తి పారే రంధ్రాలు (సాకెట్లు) తెరిచి ఉంచరాదు.




విద్యుత్ పరికరాలను ఎత్తైన ప్లాట్‌ఫారమ్ మీద ఉంచవలెను మరియు అవి ఉపయోగములో లేనప్పుడు స్విచ్‌లను ఆఫ్ చేయవలెను. విద్యుత్‌శక్తి పారే రంధ్రాలను (సాకెట్లను) మూసివేయవలెను.

ప్రారంభిక మధ్యవర్తిత్వ సీరీస్

# పసిపిల్లలకు తీసుకోవలసిన జాగ్రత్తలు

అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.




పసిపిల్లలను నీటిబావి దగ్గర వంటరిగా వదలరాదు.



నీటిబావి వద్ద ఎల్లప్పుడూ కంచె వేసి ఉంచాలి.



పసిపిల్లలను ఎప్పుడూ వంటరిగా, తెరిచి ఉంచిన మురికి కాలువల దగ్గర మరియు మురికికుంటలవద్ద వదలరాదు.



మురికి కాలువలు మరియు మురికికుంటలు ఎల్లప్పుడూ మూసి ఉంచాలి.

# గృహ పరిసర శుభ్రత


అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.

**ఈ దిగువ పేర్కొనబడిన గృహ పారిశుధ్యమును పాటించినచో రోగములు రాకుండా నివారించవచ్చును.**

1. ఆహారమును భుజించుటకు ముందు మరియు తరువాత చేతులను సబ్బుతో శుభ్రముగా కడుగ వలెను.



2. కడగడానికి మరియు వండుటకు పరిశుభ్రమైన నీరు వాడాలి.



3. కూరగాయలు మరియు పండ్లను శుభ్రంగా కడగాలి.



4. నీళ్ళను కాచి చల్లార్చి త్రాగవలెను.



5. ఆహార పదార్థములను శుభ్రముగా కప్పి ఉంచవలెను.



6. పిల్లలను పరిశుభ్రమైన ప్రదేశములందు మాత్రమే ఆటలాడునట్లు చూడవలెను.



7. మరుగుదొడ్లను ఉపయోగించవలెను.



8. ఇంట్లో వున్న చెత్తను మరియు ఇతర వ్యర్థ పదార్థములను తగుల బెట్టుటగాని లేక పూడ్చివేయుట గాని చేయవలెను.



9. దోమతెరను వాడాలి.



## సాధారణ వ్యాధులు

కొన్ని సాధారణ వ్యాధులు పిల్లలో తరచుగా వస్తుంటాయి. ఇవి బాక్టీరియా లేక వైరస్ మొదలగు సూక్ష్మక్రిముల వల్ల కలుగుతాయి. ఈ వ్యాధుల వలన జ్వరం, జలుబు మరియు చర్మంపై దద్దుర్లు కూడా రావచ్చును. అటువంటి కొన్ని వ్యాధుల గురించి క్రింద వివరించబడినది. ఉదా: జ్వరం, జలుబు, విరేచనాలు, చెవికి సంబంధమైన వ్యాధులు, పొంగు, ఆటలమ్మ , కోరింతదగ్గు, ధనుర్వాతం మరియు పోలియో మొదలగునవి.

### 1. జ్వరం




జ్వరము వచ్చినప్పుడు శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. దీని వలన శరీరం ద్రవపదార్థాలను కోల్పోతుంది. జ్వరంతో బాధపడుతున్న పిల్లలు ఎక్కువగా ఏడుస్తుంటారు.

తీవ్రమైన జ్వరంలో కొంతమందికి ఫిట్స్ వచ్చే అవకాశాలు కూడా వున్నాయి.

అందు చేత:

1. మందులు ఎక్కువగా వాడరాదు.
2. బిడ్డను సరిగ్గా కప్పి, వెచ్చగా ఉండునట్లు ఉంచాలి.
3. బిడ్డకు చల్లని గాలి వచ్చునట్లు చూడవలెను. శరీర ఉష్ణోగ్రత $100^0$ F కంటే ఎక్కువ ఉన్నచో నీళ్ళలో తడిపిన గుడ్డతో రుద్ది శరీరమును చల్లబర్చవలెను.
4. బిడ్డకు ఎక్కువగా ద్రవపదార్థాలను మరియు శక్తినిచ్చు ఆహారము ఇవ్వాలి.
5. వైద్యుని సంప్రదించవలెను.
6. వైద్యుని సలహా లేకుండా ఇంటివద్ద మందులు వాడకూడదు.

## 2. జలుబు



సాధారణ జలుబు ఏవిధమైన వైద్యం అవసరం లేకుండానే తగ్గిపోతుంది. జలుబుతోవున్న బిడ్డ కనపరిచే సాధారణ లక్షణాలు:

ఎ. కళ్ళలోనుండి నీరుకారుట

బి. ముక్కులోంచి నీరుకారుట

సి. ఎక్కువగా దగ్గు

డి. జ్వరము

తల్లి వైద్యుని సంప్రదించవలసినది ఎప్పుడనగా

1. రెండురోజులకన్నా ఎక్కువగా జ్వరం ఉన్నపుడు.
2. ఎగశ్వాస వున్నపుడు.
3. శ్వాసపీల్చడంలో కష్టమైనపుడు.
4. చాలా నీరసంగా కనిపించినపుడు.
5. ఆహారాన్ని స్వీకరించనపుడు.
6. సాధారణ వైద్యంతో ఫలితం కనిపించనపుడు.
7. తరచుగా వాంతులు చేసుకొన్నపుడు.

## 3. అతిసార వ్యాధి (నీళ్ళ విరేచనాలు) :

అతిసార వ్యాధి వచ్చినపుడు ఎక్కువసార్లు నీళ్ళలాంటి విరేచనములు కలుగుతాయి.

త్వరగా వైద్యుని సంప్రదించవలెను.

ఇంటివద్ద సంరక్షణ

1. అధికమోతాదులో ద్రవపదార్థాలను ఇవ్వాలి
   ఉదా : పంచదార - ఉప్పు కలిపిన నీళ్ళు

ఉప్పు: మూడుచిటికెలు పంచదార: చిన్న గుప్పెడు కాచి చల్లార్చిన అర్థలీటరు నీళ్ళలో ఉప్పు, పంచదార కలిపి తరచుగా ఇవ్వాలి.

2. తల్లిపాలు ఇవ్వాలి.
3. వ్యాధి నయమవుతున్నపుడు రోజూ కొంచెం ఎక్కువ ఆహారాన్ని ఒక వారందాకా ఇవ్వాలి.
4. ఇంటిని పరిశుభ్రంగా వుంచాలి.
5. అతిసార వ్యాధిని ఈ క్రింది విధంగా నిర్మూలించవచ్చును



1. తల్లి పాలు ఇచ్చుట
2. వ్యాధి నిరోధక టీకాలు వేయించుట
3. మరుగు దొడ్లను ఉపయోగించుట
4. ఆహార పదార్థములను మరియు నీటిని శుభ్రముగా ఉంచుట
5. ఆహారం తీసుకొను ముందు చేతులను శుభ్రముగా కడుగుట



## 4. చెవులకు సంబబంధించిన వ్యాధి: (ఒటిటిస్ మీడియా)



చెవులనుండి నీరు, రక్తం లేక దుర్వాసనతో కూడిన చీము స్రవించుచున్నచో చెవుడు రావచ్చును.

1. చెవినుండి చీము మొదలగునవి కారుతున్నప్పుడు దూది చుట్టిన పుల్లతో చెవిని శుభ్రపరచవలెను.
2. పదునైన వస్తువులను వాడరాదు.
3. చెవి పొడిగా ఉన్నచో వ్యాధి త్వరగా నయమవుతుంది.
4. చెవులలో నూనెను పోయరాదు.
5. వైద్యున్ని సంప్రదించవలెను.

## 5. పొంగు (మీసల్స్) :



ఈ వ్యాధి వైరస్ సూక్ష్మ జీవుల ద్వారా వస్తుంది. ఇది వారం రోజుల వరకు ఉంటుంది. ఈ వ్యాధి వచ్చినప్పుడు ఎర్రని దద్దుర్లు శరీరము మీద కనుబడును. ఇవి జ్వరం వచ్చిన 3 నుండి 5 రోజులకు కనబడును. ఈ దద్దుర్లు మొదట చెవుల వెనక కనబడుతాయి, తరువాత శరీరమంతా వ్యాపిస్తాయి. ఇది చర్మం పైన కనబడిన తరువాత కళ్ళల్లోను మరియు ప్రేగుల్లోకి కూడ వ్యాపించును. ఈ వ్యాధి వున్న బిడ్డ, దగ్గు, జలుబు మరియు కళ్ళనుండి నీళ్ళు కారుట మున్నగు లక్షణములతో బాధనడును.

ఈ పరిస్థితులలో తల్లిపాలు త్రాగు బిడ్డకు తల్లిపాలను మాత్రమే ఇవ్వవలెను. తల్లిపాలు అలవాటు లేని బిడ్డకు సాధరణముగా యిచ్చు ఆహారం ఇవ్వవలెను.


అటువంటి బిడ్డకు ఎక్కువ ద్రవ పదార్థములు మరియు ఇతర పౌష్టిక ఆహారము ఇవ్వవలెను.

బిడ్డకు, యీ దిగువ పేర్కొనబడిన లక్షణములు కనబడినప్పుడు డాక్టరును సంప్రదించవలెను.

- ఊపిరి వేగంగా పీల్చుచున్నప్పుడు.
- కళ్ళు లోపలికి పోయి, పీక్కుపోయినట్లు కనిపించినప్పుడు
- వ్యాధి దద్దుల నుండి రక్తం కారుచున్నప్పుడు
- బిడ్డ స్పృహకోల్పోతున్నప్పుడు
- ఫిట్స్ వచ్చినప్పుడు
- చెవుల నుండి చీము మున్నగునవి కారునప్పుడు
- వాంతుల చేసుకుంటున్నప్పుడు

పొంగు పూర్తిగా నయమగు వరకుబిడ్డను ఇంట్లోనుండి బయటకు పోనివ్వరాదు. లేనిచో యీ వ్యాధి ఇతర పిల్లలకు కూడ సంక్రమించే ప్రమాదముంది. అంతే గాక అట్టి బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండుటవలన ఇతర వ్యాధితో బాధపడు తున్న పిల్లలకు తొమ్మిదవ నెలలో పొంగు టీకాను ఇప్పించడం ద్వారా తగ్గించవచ్చును.

## 6. గొంతు వాపు వ్యాధి (డిఫ్తీరియా)




ఈ వ్యాధి వచ్చిన బిడ్డ జ్వరం, గొంతు నొప్పితో నలతగా కనబడును. అట్టి బిడ్డ ఆహారం నిరాకరించుట. మ్రింగలేక పోవుట మరియు వాంతులు చేసుకొనుట మొదలగు లక్షణములు కలిగి వుండును. ఈ వ్యాధి వలన గొంతు లోపల తెల్లని మచ్చలు కనబడును. ఈ మచ్చలను, రుద్దినపుడు రక్తం కారవచ్చు.

**ఏమి చేయ వలెను?**

వెంటనే డాక్టరును సంప్రదించండి. చాలా సందర్భాలలో వ్యాధి సోకిన బిడ్డను అనువత్రి నందే ఉంచి చికిత్స చేయనవలసి వచ్చును.

**నివారణ :**

డిఫ్తీరియా వంటి భయంకర వ్యాధులను వ్యాధి నిరోధక టీకాలు వేయంచుట వలన నివారింపవచ్చును.



## 7. కోరింత దగ్గు:

ఈ వ్యాధి కొద్దిగా జ్వరంతో ప్రారంభమై, బిడ్డకు ఊపిరి సలపనివ్వకుండా దగ్గు వచ్చును. ఈ దగ్గు క్రమముగా అధికమై, బిడ్డ నిమిషమునకు 10 నుండి 20 సార్లు దగ్గుట ద్వారా వ్యాధి ప్రకోపించును. అంతేగాక బిడ్డ ఏడ్చుట వలన. ఆహారం తీసుకొనక పోవుట వలన, మానసికమైన కలత కనబడును. ఈ వ్యాధితో పాటు బిడ్డకు వాంతులు మరియు ఫిట్స్ (మూర్ఛ) కూడ రావచ్చును.

**ఏమి చేయవలెను?**

వెంటనే డాక్టరును సంప్రదించి వైద్య సలహా పాటించవలెను.

ఏవిధముగా నివారింప వచ్చును?

వ్యాధి నిరోధక టీకాలు వేయించుట ద్వారా బిడ్డను కోరింత దగ్గు నుండి రక్షింపవచ్చును.

## 8. ధనుర్వాతం (టిటనస్)



సాధరణముగా ఈ వ్యాధిని రెండు రకములుగా విభజించవచ్చును.

1. పసి పిల్లలకు వచ్చు వ్యాధి : బిడ్డ పుట్టిన నాలుగు వారములలో కనబడును. అట్టి బిడ్డకు పాలు త్రాగుట కష్టమగును. కొద్ది ప్రేరణతో పొట్ట పైభాగం నందలి కండరములు బాగా బిగుసుకుపోయి, ఫిట్స్ రావచ్చును.
2. పెద్ద పిల్లలకు వచ్చు వ్యాధి : ఈ వ్యాధి లక్షణములు ఆలస్యముగా కనబడును. ఈ వ్యాధి సోకిన పిల్లల శరీరం బిగుసుకు పోయినట్లు ఉండును. క్రమముగా వ్యాధి తీవ్రమగును.

ఏమి చేయవలెను?

వెంటనే బిడ్డను డాక్టరు వద్దకు తీసుకువెళ్ళి వైద్యసలహా పొందవలెను.

నివారణ చర్య :

1. గర్భవతియైన తల్లికి టెటనస్ టాక్సాయిడ్ అను వ్యాధి నిరోధిక టీకా తగిన సమయములో వేయవలెను. రెండు డోసులమందు. ఒకటి 0.5 మి.లీ. 6-8 వారముల వ్యవధిలో 7 లేక 8 నెలల గర్భముతో ఉన్నప్పుడు ఇవ్వవలెను.
2. నాభి నాళము సూక్ష్మజీవులవలన కుళ్ళిపోకుండా (సెప్టిక్) తగు జాగ్రత్త తీసుకొనవలెను.
3. నాభి పుండుకు యాంటి సెప్టిక్, యాంటి బయాటిక్స్ మున్నగు మందులు, డాక్టరు సలహాపై జాగ్రత్తగా వాడవలెను.
4. బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు వరుస క్రమం ప్రకారం ఇప్పించవలెను.



## 9. ఆటలమ్మ వ్యాధి (చికెన్ పాక్స్)

ఈ వ్యాధి వచ్చిన 24 గంటలలో బిడ్డకు జ్వరం వచ్చును. మెడపై ముత్యాలలాంటి బొబ్బలు కనిపించును. మెడ, వీపు భాగం. ఆ తరువాత చేతులు మరియు కాళ్ళకు వ్యాపిస్తాయి. ఇది అంటువ్యాధి మరియు యీ బొబ్బలు దురద కలిగిస్తాయి.

### ఏమి చేయవలెను?

ఇది సాధారణముగా బాల్యమునందు వచ్చు వ్యాధి మరియు తక్కువ స్థాయిలో వస్తుంది. కాబట్టి భయపడవలసిన అవసరంలేదు.

1. వ్యాధితో కూడిన జ్వరం వచ్చినప్పుడు పారాసిటమాల్ సిరప్ వాడవలెను.
2. కాలమిన్ లోషను శరీరమునకు పూయుటవలన దురద తగ్గుతుంది. బిడ్డ చేతి గోళ్ళను తీసివేయవలెను.
3. వ్యాధి సోకిన బిడ్డను బొబ్బలు పూర్తిగా ఎండిపోవువరకు ఇంట్లోనే ఉంచవలెను.
4. బిడ్డకు ద్రవపదార్థములు, బలవర్థక మైన పళ్ళు మరియు ఆహారం ఇవ్వవలెను.

## 10. పోలియో మైలిటిస్ (పోలియో వ్యాధి)



పోలియో మైలిటిస్ వ్యాధి జ్వరంతో ప్రారంభమై వాంతులు, విరేచనములు వచ్చును. ఈ వ్యాధి వలన బిడ్డ బలహీనమై కండరములు నిస్సత్తువగా

మారును. ముఖ్యముగా కాళ్ళు మరియు చేతులు శక్తి కోల్పోయి బలహీనమగును. బిడ్డ మెడ సరిగా నిలపలేకపోతుంది. శ్వాసపీల్చుట కష్టమగుటవలన బిడ్డ చికాకుగా మరియు మగతగాను ఉంటుంది.

**ఏమిచేయవలెను ?**

1. వెంటనే బిడ్డను డాక్టరువద్దకు తీసుకెళ్ళి వైద్యసలహా పొందవలెను.
2. బిడ్డకు పూర్తి విశ్రాంతి అవసరం.

**నివారణ :**

1. మీ బిడ్డకు వ్యాధి సోకకుండా పోలియో టీకామందులు 5 డోసులు నియమానుసారంగా ఇప్పించ వలెను.
2. బి.సి.జి. టీకాతోపాటు పోలియో మందును బిడ్డ పుట్టిన వెంటనే వేయవలెను.

**ఎప్పుడు డాక్టరును సంప్రదించవలెను ?**

బిడ్డయొక్క వ్యాధి లక్షణములు మీకు ఆందోళన కల్గించినప్పుడు. డాక్టరును సంప్రదించి తగిన చికిత్స పొందవలెను. సాధారణముగా అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరము ఉండదు. కాని యీ దిగువపేర్కొనబడిన సందర్భాలలో వెంటనే డాక్టరు సలహా పొందవలసి వుంటుంది.

1. బిడ్డకు హఠాత్తుగా ఆకలినశించి. అది మామూలు పద్ధతికి భిన్నంగా ఉన్నచో
2. వరుసగా వాంతులు చేసుకుని ఆందోళన కల్గించినప్పుడు.
3. తరుచుగా విరేచనములు వచ్చినప్పుడు
4. బాధ వలన బిడ్డ ఆగకుండా ఏడ్చుచున్నప్పుడు.
5. ఒక్కసారిగా నొప్పి కలిగినప్పుడు
6. ఊపిరి పీల్చుటకు కష్టమయినప్పుడు
7. చెవుల నుండి చీము కారుతున్నప్పుడు
8. బిడ్డలో హఠాత్తుగా ఏదైనా మార్పు వచ్చి, అనారోగ్యముగా కనబడుతున్నప్పుడు.
9. ఏదైనా వస్తువులు, నోరు, చెవులు, గొంతు మరియు కళ్ళు మున్నగువానిలో కనబడినప్పుడు.
10. తీవ్రమైన జ్వరం వచ్చినప్పుడు
11. ఫిట్స్ వచ్చినప్పుడు
12. బిడ్డ మందకొడిగా మరియు నీరసంగా ఉన్నప్పుడు.

## కాన్పుల మధ్య కావాల్సిన కాల వ్యవధి

ఒక బిడ్డకు మధ్య కావాల్సిన అంతరము ఉంచుట వలన స్త్రీలు తమ ఆరోగ్యం పెంపొందించుకొనవచ్చును.

1. స్త్రీలు 18 సంవత్సరముల లోపుగాని లేక 35 సంవత్సరముల తరువాతగాని గర్భం ధరించిన అది తల్లికి మరియు బిడ్డకు కూడ ప్రమాదకరం.
2. కాన్పుకు, కాన్పుకు, మధ్య కాలవ్యవధి 2 సం॥ల కన్నా తక్కువయిన యెడల శిశువునకు. తల్లికి కూడ ప్రమాదం అనేక రెట్లు పెరుగును.

**కుటుంబ నియంత్రణ విషయములో ప్రధానమైన సందేశములు:**

సమగ్రమైన కుటుంబ నియంత్రణ పద్ధతుల ద్వారా, ఎప్పుడు బిడ్డను కనవచ్చునో, ఎంత మందిని కలిగి వుండవలెనో బిడ్డలకు మధ్య ఎంత కాల వ్యవధి పాటించవలెనో, మరియు ఎప్పుడు కుటుంబ నియంత్రణ పాటించవలెనో మన్నగు విషయములపై స్త్రీలకు చక్కటి అవగాహన కలుగును.

**కుటుంబ నియంత్రణ పద్ధతులు భార్యా భర్తలకు ఈ క్రింది విధంగా సహాయపడతాయి:**

1. అవసరం లేని గర్భమును నివారించుట
2. పరిమిత కుటుంబమును కల్గివుండుట
3. బిడ్డకు, బిడ్డకూ మధ్య కాలవ్యవధి పెంచుట
4. కాన్పులకు నడుమ కాలవ్యవధిని పెంచుట లేక కుటుంబ పరిమాణమును శాశ్వతముగా పరిమితిగావించుటకు ఇది ఒక తాత్కాలిక పద్ధతి.

**ఒకరు లేక ఇద్దరు బిడ్డలున్న తల్లులకు కుటుంబ నియంత్రణ గురించి బోధించుట: (తాత్కాలిక పద్ధతి)**

బిడ్డను ప్రసవించిన తరువాత తల్లికి ఎలాంటి ఆనారోగ్యం లేకున్నచో గర్భ సంచిలో వుంచు కుటుంబ నియంత్రణ సాధనము (IUD ఉదా: కాపర్ "టి") వేయించుకొనవచ్చును.

తల్లి పాటించవలసిన సలహాలు:

1. ఈ పరికరం బిడ్డకు ప్రసవించిన తరువాత ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చేముందు తల్లికి సులభముగా అమర్చవచ్చును. దీనికి ఆసుపత్రిలో ఉండాల్సిన అవసరం లేదు.
2. వేయించుకున్న కుటుంబ నియంత్రణ సాధనం (IUD) మూడేళ్ళ వరకు సురక్షితంగా వుంటుంది.
3. బిడ్డకు తల్లి పాలు తప్పని సరిగా ఇవ్వవలెను.
4. డాక్టరు చేత క్రమబద్ధముగా వైద్య పరీక్షలు చేయించు కొనవలెను.

**భార్య కుటుంబ నియంత్రణ పరికరం వాడుటకు వీలుగానిచో, భర్త నిరోధ్ వాడవచ్చును.**

శాశ్వతకుటుంబ నియంత్రణ పాటించాలనుకున్న భార్యా భర్తలకు సలహాలు:

తల్లి : లాప్రోస్కోపిక్ ఆపరేషను చేయించుకొనుట.

తండ్రి : వాసెక్టమి అపరేషను చేయించుకొనుట.

కుటుంబ నియంత్రణ కేంద్రముల చిరునామాలు:

1. ప్రభుత్వ ఆసుపత్రి
2. కుటుంబ సంక్షేమ కేంద్రము
3. మెటర్నిటి ఆసుపత్రి
4. కుటుంబ నియంత్రణ కేంద్రము
5. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము
6. తల్లి, బిడ్డల సంరక్షణ సంస్థలు

సంప్రదించవలసిన మీ స్థానిక కేంద్రములు :

1.

2.

3.

# మంచి తల్లి అగుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.

## 1. అప్పుడే పుట్టిన బిడ్డపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు

బిడ్డ తల్లిదండ్రులకు ప్రకృతి యిచ్చిన కానుక.

బిడ్డ యొక్క మంచి పెరుగుదల మరియు అభివృద్ధికి తగినంత శ్రద్ధ, ప్రేమ అవసరం.

పుట్టిన బిడ్డ తల్లి వద్దే సురక్షితంగా ఉంటుంది.



1. పుట్టిన బిడ్డను వెచ్చని వాతావరణంలో ఉంచవలెను.
2. బిడ్డ పుట్టిన వెంటనే శరీరమును శుభ్రముగా ఒక పొడి తుండుగుడ్డతోతుడిచి శరీరం చుట్టూ చుట్టవలెను.
3. బిడ్డను ఎల్లప్పుడు తల్లి వద్దే ఉంచవలెను. అందువలన తల్లీబిడ్డల మధ్య బంధం పెంపొందుతుంది.
4. కోయబడిన నాళం పొడిగా ఉంచవలెను. 5 నుండి పదిరోజులలో ఎండి పోయి పడిపోతుంది.
5. నాభి నాళం కోసిన ప్రదేశంలో చీముగాని, రక్తంగాని వచ్చుచున్నచో డాక్టరును / సంప్రదించవలెను.
6. బిడ్డ చర్మం పట్ల శ్రద్ధ - బిడ్డ శరీరంపైన ఉన్నరక్తపు మరకలు. జిగురులాంటి యితర ద్రవ పదిర్ధములను శుభ్రముగా తుడవాలి.
7. బిడ్డ పుట్టిన మరుసటి రోజు నుండి ప్రతిరోజు స్పాంజితో శరీరమును ముఖ్యముగా చంక, మెడ మరియు గజ్జ భాగములను శుభ్రముగా తుడవాలి.
8. బిడ్డ యొక్క మర్మావయవములను సబ్బుతో మరియు తడిగుడ్డతో శుభ్రపరచవలెను.
9. బిడ్డకు మృదువైన సబ్బును ఉపయోగించవలెను.
10. కళ్ళ పట్ల శ్రద్ధ - పుట్టిన బిడ్డ కళ్ళను సూక్ష్మజీవులు లేకుండా స్టెరలైస్ చేసిన దూదితో శుభ్ర పరచవలెను.

11. తల్లి, పుట్టిన బిడ్డకు పాలియస్టరు లేక నైలాను వంటి దుస్తులను వేయరాదు.
12. బిడ్డ కళ్ళకు కాటుక ఉపయోగించుట వలన కళ్ళకు సంబంధించిన వ్యాధులు రావచ్చును. కాబట్టి కాటుక వాడటం మంచిది కాదు.
13. బిడ్డ యొక్క చెవులు, ముక్కు మరియు బొడ్డు మున్నగు భాగములలో నూనె పోయరాదు.

## 2. అతి తక్కువ బరువుగల శిశువు సంరక్షణ

రెండు కిలోల కన్న తక్కువ బరువు ఉన్న బిడ్డకు ప్రత్యేక జాగ్రత్త అవసరం.

1. అటువంటి పసిబిడ్డకు స్నానం చేయించకూడదు. శరీరమును తుడిచి శుభ్రపరచవలెను. బిడ్డ యొక్కతల ఒక ప్రక్కకు ఉండునట్లు పడుకోబెట్టవలెను. బిడ్డ యొక్కతల ఒక ప్రక్కకు ఉండునట్లు పడుకోబెట్టవలెను. తరచుగా బిడ్డను కదల్చరాదు.
2. అట్టి బిడ్డను తల్లి ఒడిలోనే వెచ్చగా ఉంచవలెను లేక వెచ్చని ప్రదేశంలో ఉంచవలెను.
3. బిడ్డను ముట్టుకునేముందు ప్రతిసారి చేతులను శుభ్రముగా సబ్బుతో కడుగవలెను.



4. బిడ్డ, తల్లి పాలను పీల్చలేకపోయినచో డ్రాపరుతో గాని లేక చెంచాతోగాని పాలు పట్టవలెను. తల్లిపాలను శుభ్రమైన గిన్నెలో తీసుకుని చెంచాతో త్రాగించవలెను.



అట్టి బిడ్డ సరిగ్గా ఏడువకున్నా, పాలుత్రాగకున్నా, మ్రింగలేకపోయినా లేక రంగు పాలిపోయి నిస్తేజంగా పడివున్న యెడల డాక్టరును సంప్రదించవలెను.

## 3. కొన్ని సమస్యలకు ఏ విధమైన వైద్య చికిత్స లేదు

పుట్టిన మొదటి రెండు వారములలో బిడ్డలో యీ దిగువ నుదహరించిన లక్షణములు కనబడవచ్చును.

1. జననేంద్రియములనుండి రక్తస్రావం.
2. జననేంద్రియములనుండి జిగురు లాంటి వ్యర్థపదార్థం వచ్చుట.
3. స్తన ప్రదేశం (ఛాతీ) ఉబ్బిపోవుట.
4. చర్మంపై పచ్చ, నీలిరంగులో మచ్చలు కనబడుట

ఇటువంటి పరిస్థితులలో ఏ విధమైన చికిత్స అవసరం లేదు. చాలాసార్లు పసిబిడ్డకు మందులు వాడుట హాని కలగవచ్చును

## 4. బిడ్డ పాలు త్రాగడం మానినచో

బిడ్డ పాలు త్రాగడం మాని వేయదానికి గల కారణములను తల్లి కనుగొనవలెను.



1. స్తనములు గడ్డ కట్టుట
2. పాలు అతి వేగంగా వచ్చుటవలన బిడ్డ త్రాగలేకపోవుట.
3. బిడ్డ సీసాపాలు త్రాగుటకు అలవాటుపడుట.
4. ముక్కు నాళములు మూసుకుపోవుట.
5. బిడ్డ నోటిలో పొక్కులు వచ్చుట.
6. బిడ్డ బాగా అనారోగ్యముగా ఉన్న యెడల తల్లి, బిడ్డ ఎందుకు పాలు త్రాగలేకపోతుందో గుర్తించలేకపోయినచో డాక్టరును సంప్రదించవలెను.

## 5. బిడ్డ బరువులో వృద్ధి లేకపోవడం

తల్లికి బిడ్డ పెరుగుదలకు సంబంధించిన చార్టు చూపించి అర్థం చేసుకొనునట్లు చెప్పవలెను. బిడ్డ మొదటి ఆరు నెలల వరకు ప్రతి నెల అరకిలో బరువు పెరుగవలెను. బిడ్డ బరువులో వృద్ధి లేకపోవడంపై గల కారణములను కనుగొనవలెను.

ఈ క్రింది పరిస్థితులు ప్రమాదకరమైనవి.

1. బిడ్డ ఆనారోగ్యం లేక బలహీనముగా ఉండుటవలన పాలు త్రాగలేక పోవుట.
2. తల్లిపాలు బిడ్డకు సరిపోకపోవుట.
3. పోతపాలలో లోపం


కలిగివుండుట, పలుచటి పాలు / తక్కువ పాలు యిచ్చుట లేక పాలను పట్టడంలో సరైన విధానం అనుసరించకపోవుట.

4. పాలుతాగడంలో ఇబ్బంది.
5. బిడ్డ ప్రసవించు సమయంలో ఏర్పడిన క్లిష్టపరిస్థితుల వలన.
6. బిడ్డ బరువులో సరియైన అభివృద్ధి లేకపోయిన యెడల వెంటనే డాక్టరును సంప్రదించవలయును.



## ఆరోగ్యవంతమైన బిడ్డను గుర్తించుట

1. బిడ్డ చురుకుగా వుండి ఆడుకొనవలెను.
2. ఒక సంవత్సరం బిడ్డ యొక్క చేతి చుట్టు కొలత 14 సెంటిమీటర్లు ఉండవలెను.
3. పెదవులు మరియు కంటి రెప్పల లోపలి భాగం ఎరుపు రంగులో ఉండవలెను.
4. ఏ విధమైన వ్యాధి లక్షణములు లేకుండుట.
5. పూర్తి వ్యాధి నిరోధిక టీకాలు వేయించుట.
6. సరియైన పెరుగుదల.



ప్రారంభిక మధ్యవర్తిత్వ సీరీస్

# మీ బిడ్డ వినికిడి శక్తిని పరీక్షించుకోండి

అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.

పుట్టుక నుండి 3 నెలల వరకు

1. మీ పాప పెద్ద శబ్దాలకు నిద్ర లేస్తుందా? అవును / కాదు



2. మీ పాప శబ్దాలకు ఉలిక్కిపడటం / ఏడ్వడం కాని చేస్తుందా? అవును / కాదు



**3 నుండి 6 నెలల వరకు:**


1. మీ పాప చిన్న శబ్దాలు వింటుందా? అవును / కాదు



2. మీ పాప తల్లి గొంతు గుర్తిస్తుందా? అవును / కాదు




3. మీరు మాట్లాడటం విని మీ పాప ఆడుకోవడం ఆపి వింటుందా? అవును / కాదు



4. మీ పాప మీ మాటలు విన్నప్పుడు మీ వైపు తిరుగుతుందా? అవును / కాదు

ప్రారంభిక మధ్యవర్తిత్వ సీరీస్

# మీ బిడ్డ వినికిడి శక్తిని పరీక్షించుకోండి

అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.

**6 నుండి 9 నెలల వరకు:**

1. పాప పేరుతో పిలిచినపుడు వింటుందా?

అవును / కాదు




2. మీ పాప శబ్దం వచ్చేవైపు తల త్రిప్పి చూస్తుందా?


అవును / కాదు



**9 నుండి 12 నెలల వరకు:**

1. కొత్త శబ్దాలు వచ్చినపుడు మీ పాప అవెక్కడనుండి వస్తున్నాయో వెతకడానికి ప్రయత్నం చేస్తుందా?

అవును / కాదు



2. మీరు పిలిచినపుడు మీ పాప మీ వైపు చూస్తుందా?

అవును / కాదు




3. మీరిచ్చిన చిన్న చిన్న ఆజ్ఞలను పాటిస్తుందా ఉదా: ఇక్కడికి రా, ఇంకొంచెం కావాలా - వంటివి

అవును / కాదు

ప్రారంభిక మధ్యవర్తిత్వ సీరీస్

# మీ బిడ్డ వినికిడి శక్తిని పరీక్షించుకోండి

అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.

**12 నుండి 18 నెలల వరకు:**

1. పెద్దశబ్దాలు మధ్య మీ పాప తేడా గుర్తించగలదా? ఉదా: కుక్క అరుపు, కాలింగ్‌బెల్ చప్పుడు. కారు హారన్, రైలుచప్పుడు మొ॥

అవును / కాదు



2. మీ బిడ్డ మీరు వేరే గదిలో నుండి పిలిచినపుడు వింటాడా?

అవును / కాదు




గమినిక :

ఇచ్చిన ప్రశ్నలు చదివి అవును లేకకాదు అని రాయండి. చాలా జవాబులు అవును అని వస్తే మీ బిడ్డ బాగానే వింటున్నాడని అర్థం. చాలా జవాబులు 'కాదు' అని వస్తే వినికిడికి సంబంధించిన నిపుణులను సంప్రదించండి.

ప్రారంభిక
మధ్యవర్తిత్వ
సిరీస్

# ఆట పాటలు

అభివృద్ధిలోని ఆలస్యాలవల్ల రిస్కుకు గురయ్యే IUGR శిశువులకు ప్రారంభిక మధ్యవర్తిత్వము ప్రాజెక్టులోని అంతర్భాగంగా తయారుగావించబడినది.

పిల్లలు ఆటలద్వారా చాలా విషయాలు నేర్చుకుంటారు. సరైన సమయంలో పిల్లలకు ఆనందాన్నివ్వడమే కాకుండా కొత్త విషయాలు నేర్చుకోవడానికి. సహాయపడతాయి.

**ఆటవస్తువులు ఎంచుకొనేముందు ఈ క్రింది జాగ్రత్తలు గుర్తుంచుకోవాలి.**

- మొనదేలిన/కొసలున్న వస్తువులను ఎంచుకోకూడదు.
- లోహపు బొమ్మలను ఇవ్వకూడదు. అవి పాపనోట్లో పెట్టుకున్న తరువాత తుప్పుపట్టవచ్చు.
- చిన్న చిన్న వస్తువులు, చొక్క గుండిలు, పూసలు, బొమ్మలు ఇవ్వద్దు. అవి పాప మింగేయవచ్చు.
- విషపూరితమైన రంగులు వేసిన బొమ్మలు ఉండకూడదు.

**బొమ్మలు ఈ క్రింది విధంగా ఎంచుకోవాలి**

- ఆకర్షణీయమైన రంగులు కలవి
- విషపూరితము కానివి / హానికరము కానివి
- కడిగేవిగా / శుభ్రపరిచేవిగా ఉండాలి

ఈ క్రింది పట్టిక మీపాప/బాబు ఏ వయస్సులో ఏమి చేయగలడు మరియు వారికి ఎలాంటి ఆటవస్తువులు (కొన్నవి లేదా ఇంట్లో చేసినవి) ఇవ్వాలో సూచిస్తుంది.

| పిల్లాడి వయస్సు | ఆట |
|---|---|

**పుట్టిన నుండి 6 నెలలు**

1. అమ్మ లేదా ఇతరులతో అడుకోవడం ఇష్టపడును (అమ్మ, నాన్న, అమ్మమ్మ)



2. ఇచ్చిన చిన్న ఆట వస్తువును పట్టుకొని దానివైపు చూడటం.



3. ఇచ్చిన ఆట వస్తువును పూర్తిగా చేతితో (పిడికిలిలో) పట్టుకోవడం.



4. ఆటవస్తువులను కదిపి, నోట్లోపెట్టుకొని వదిలేయడం.



5. చేతిలోని వస్తువులు వదిలేయడం.



6. ఆటవస్తువును రెండుచేతుల మధ్యన పట్టుకోవడం.



కావలసిన బొమ్మలు: ఊయలపై కట్టే బొమ్మలు, శబ్దంచేసే గిలకలు, బంతి మొ॥

**6 నుండి 12 నెలలు**

1. కూర్చున్నప్పుడు ముందున్న బొమ్మను అందుకోవడానికి చేయి చాచడం.



2. చిన్న బొమ్మను లేదా ఆట వస్తువును రెండు చేతులతో పట్టుకోవడం.



3. బొమ్మను ఒక చేయినుండి మరొక చేయికి మార్చుకోవటం.



4. తన ముందు దాచిన వస్తువుకోసం వెతకడం



5. బొమ్మను వదిలేసి అది ఎక్కడ, ఎలా పడుతుందో చూడటం.



6. బొమ్మలను ఊపడం, బాదటం ద్వారా శబ్దాన్ని పుట్టించడం.



7. నేలపై ఉన్న చిన్న వస్తులను చేయితో పట్టుకోవడం.



8. చూపుడు వేలుతో బొమ్మను గుచ్చి ఆనందించడం.



9. చిన్న వస్తువును బొటన వేలు మరియు మిగతా వేళ్ల మధ్య పట్టు కోవడం.



10. ఫజిల్ (ఆకారపు ముక్కలు) బోర్డునుంచి వేరుచేయడం.



11. చిన్న వస్తువులను చూపుడువేలు బొటన వేళ్ళతో పట్టుకోవడం.



12. కుడి లేదా ఎడమచేయి (ప్రాధాన్యత చూపడం) కుడిచేయితో అన్నంతినడానికి ప్రయత్నించడం).



13. మూడు చక్రాల బండిని లాగడం లేదా తోయడం.



14. కప్పులో చెమ్చాతో తిప్పడం, గంటమోగించటం లాంటి చిన్నపనులను అనుకరించడం.



15. పుస్తకాలలోని బొమ్మల యందు ఆసక్తి చూపించడం.



కావలసిన బొమ్మలు: గిలకలు, కదిలే బొమ్మలు (కారు, బస్సు), చిన్నవస్తువులు, మెత్తటి బొమ్మలు, నొక్కితే శబ్దంచేసే బొమ్మలు, పజిల్ బోర్డులు (2,3 ఆకారాలు గలవి), కప్పు, చెంచా, గంట, పెద్ద బొమ్మలున్న పుస్తకాలు, మూడుచక్రాలబండి మొ॥

**12 నుండి 18 నెలలు**

1. పెన్సిల్‌తో గీతలు గీయడం (అనుకరించడం)



2. రెండు ముక్కలు కాని, గిన్నెలు కాని ఒకదానిపై ఒకటి పేర్చడం.



3. చిన్న చిన్న వస్తువులను గిన్నెలో వేయడం తీయడం.



4. బొమ్మలకు పాలుతాగించడం, తలదువ్వడం, బట్టలు వేయడం లాంటివి చేయడం.



5. శబ్దాలు చేసే బొమ్మలతో ఆడుకోవడం.



6. బొమ్మలున్న పుస్తకాలు చూసి ఆనందించడం మరియు చాలా పేజీలు ఒకేసారి తిరగేయడం.



7. పాటలు, పద్యాలు, అనుకరించడం.



8. సులభమైన ఆజ్ఞలు పాటించడం. కూర్చో, ఇక్కడికిరా లాంటివి.

**కావలసిన బొమ్మలు :** నోటుపుస్తకాలు, పెన్సిళ్లు, పేర్చేటటువంటి ప్లాస్టిక్ గిన్నెలు, డ్రమ్ము, టెలిఫోను, వంటసామాను, లోటపనిసామాను. పద్యాలు పాటలుగల క్యాసెట్లు / పుస్తకాలు మొ॥



ఇంకొన్ని చిట్కాలు:

1. బొమ్మల్ని ఎంచు కొనేప్పుడు అవిచాలా ఆటల్లో ఉపయోగ పడేలాంటివాటిని ఎంచుకోవాలి.
2. ఆడుకోవడానికి ఇంటిలోని వస్తువులు ఉపయోగించండి, మరియు భద్రత విషయాలు దృష్టిలో ఉంచుకోవడం మరిచిపోవద్దు.
3. ఇంట్లోలభించే వస్తువులతో బొమ్మలు తయారు చేయండి, అవి సులభము మరియు ఖర్చుతక్కువే కాకుండా మీ పాప వాటితో ఆడుకొనేప్పుడు మీకు గర్వంగా ఉంటుంది.

కోసుకున్నప్పుడు, దెబ్బ తగిలిన గాయములకు మరియు సాధారణ ప్రమాదములు సంభవించినప్పుడు చేయవల్సిన ప్రథమ చికిత్స:



1. కోసుకున్నప్పుడు ఏర్పడిన గాయములను మురికి లేదా దుమ్ము పోవునట్లు నీళ్ళతో నెమ్మదిగా శుభ్రము చేయవలెను.



2. చేతి వేళ్ళనుండి రక్తం కారుచున్నచో, వ్రేళ్ళను పైకెత్తి కుళాయి క్రింద చల్లటి నీళ్ళు పడునట్లు ఉంచవలెను.
3. అతి సూక్ష్మమైన గాజు లేక కర్ర ముక్కలను గాయములనుండి చిన్న పట్టుకారుతో తీసివేయవలెను.
4. కంటిలో ఇసుక లేక యితర నలక పడినప్పుడు, కనురెప్పలను వెనక్కి చుట్టి శుభ్రమైన గుడ్డ అంచు సాయంతో నలకను తొలగించాలి.
5. ముక్కు నుండి రక్తం కారునప్పుడు బిడ్డను సరిగ్గా కూర్చోబెట్టి ముక్కు మధ్య భాగమును 5-10 నిమిషములు ఒత్తి ఉంచినచో రక్తస్రావం ఆగిపోవును.
6. సాధారణముగా అనేక గాయములు గాలి తగులునట్లు వదిలిపెట్టినచో త్వరగా మానుతాయి. కానీ అవసరమయితే ప్లాస్టర్లు వాడవచ్చును.

వైద్యుని సంప్రదించాల్సినది ఎప్పుడనగా:

- అధిక రక్తస్రావము
- పరిమిత చలనము / కదలిక
- భరించలేని నొప్పి

పిల్లలకు ఫిట్స్ (మూర్ఛరోగం) వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

చేయవలసినవి:

1. తల్లికి భయపడవద్దని నచ్చ చెప్పవలెను.
2. ఫిట్సుకు గురైన బిడ్డను ఒక ప్రక్కకు పడుకోబెట్టవలెను.
3. తల భాగం, కాళ్ళ భాగం కంటె తక్కువ ఎత్తులో ఉండునట్లు పడుకోబెట్టవలెను.

4. నోటి నుండి కారుతున్న చొంగ (నురగ)ను మెత్తని గుడ్డతో శుభ్రం చేయవలెను.
5. బిడ్డ వేసుకున్న వస్త్రములను వదులు చేసి చుట్టు ప్రక్కల వున్న సామాగ్రిని తొలగించవలెను.
6. రోగి చుట్టూ జనం గుమికూడరాదు. గదిలోకి గాలి సులువుగా ప్రసరించునట్లు చూడవలెను.
7. వెంటనే డాక్టరును సంప్రదించవలెను.

చేయకూడనివి:


1. బిడ్డ నోటిని బలవంతముగా తెరచుటకు ప్రయత్నించకూడదు.
2. బిడ్డను కదలకుండా అదిమి పెట్టి ఉంచుటకు ప్రయత్నించ కూడదు.
3. బిడ్డ జ్వరంతో ఉన్నప్పుడు వేడి నీళ్ళతో కాపడం పెట్టకూడదు.
4. ఫిట్సు వచ్చునప్పుడు గాని స్పృహ లేనప్పుడు గాని మంచి నీళ్ళు త్రాగించకూడదు.
5. జనం చుట్టూ గుమిగూడుట.

శరీరం కాలినప్పుడు తీసుకొవాల్సిన జాగ్రత్తలు

1. కాలిన వెంటనే ఆ భాగముపై చల్లని నీళ్లు పోయవలెను.
2. కాలిన భాగమును గాలి తగులునట్లు ఉంచవలెను. కట్టు కట్టరాదు.
3. నోటి ద్వారా ఎక్కువ ద్రవపదార్థాలను ఇవ్వాలి.
4. అట్టి బిడ్డను దోమ తెరలోపల ఉంచవలెను.
5. అట్టి బిడ్డకు ఎక్కువ పోషకాహార విలువలు గల ఆహార పదార్థములను మరియు ఇతర ద్రవ పదార్థములను ఇవ్వవలెను.
6. కాలిన గాయములకు సరియైన అవగాహన లేకుండా ఇంటి వైద్యం చేయకూడదు.

నివారణ:

1. బిడ్డను నిప్పుకు / మంటకు దూరంగా ఉంచండి.



2. అగ్గి పెట్టెలు, కిరోసిను వంటి మండే వస్తువులను పిల్లలకు అందకుండా ఉంచాలి.
3. గ్యాసు, సిలిండరును వాడనప్పుడు ఆఫ్ చేసి వుంచాలి.

# అనుబంధము - 2

## వ్యాధి నిరోధక కార్డు

# ఇండియన్ అకాడమీ ఆఫ్ పిడియాట్రిక్స్
# వ్యాధి నిరోధక కార్డు

ఫోటో కొరకు స్థలము

శిశువు యొక్క పేరు : ..........................................................

పుట్టిన తేది : ..........................................................

నివాస చిరునామా : ..........................................................

..........................................................

..........................................................

డాక్టర్ పేరు : ..........................................................

క్లినిక్ చిరునామా : ..........................................................

..........................................................

..........................................................

# జన్మరికార్డు

పుట్టిన సమయము లింగము: పురుషుడు / స్త్రీ

ప్రసవము : సామాన్యము / వాక్యూమ్ / ఫోర్‌సిప్స్ / సిజేరియన్

ప్రసవానంతరస్థితి :

పుట్టినప్పటిబరువు :

పొడవు :

శిరస్సుయొక్క పరిధి :

రక్తపు గ్రూపు :

రిమార్కులు :

.....................................................................................................

.....................................................................................................

తల్లియొక్క పేరు :

తల్లి రక్తపు గ్రూపు :

తండ్రి పేరు :

తండ్రి రక్తపు గ్రూపు :

దానికి సంబంధించిన వివరములు : ....................................................

.....................................................................................................

# వ్యాధి నిరోధక కార్డు

| వయస్సు | వాక్సిన్ | ఇవ్వవలసిన రోజు | ఇచ్చిన రోజు | తయారీ | బ్యాచ్ |
|---|---|---|---|---|---|
| పుట్టుక | బిసిజి | | | | |
| | ఓరల్‌పోలియో వాక్సిన్-1వ డోస్ | | | | |
| | హెపటైటిస్ బి వాక్సిన్-1వ డోస్ | | | | |
| 6 వారాలు | డిపిటి-1వ డోస్ | | | | |
| | ఓరల్‌పోలియో వాక్సిన్-2వ డోస్ | | | | |
| | హెపటైటిస్ బి వాక్సిన్-2వ డోస్ | | | | |
| 10వారాలు | డిపిటి-2వ డోస్ | | | | |
| | ఓరల్‌పోలియో వాక్సిన్-3వ డోస్ | | | | |
| 14వారాలు | డిపిటి-3వ డోస్ | | | | |
| | ఓరల్‌పోలియో వాక్సిన్-4వ డోస్ | | | | |
| 6-9నెలలు | ఓరల్‌పోలియో వాక్సిన్-5వ డోస్ | | | | |
| | హెపటైటిస్ బి వాక్సిన్-3వ డోస్ | | | | |
| 9 నెలలు | మీజిల్స్ వాక్సిన్ | | | | |
| 15-18 | ఎమ్ ఎమ్ ఆర్ (మిజిల్స్, మమ్స్, రుబెల్లా) | | | | |
| నెలలు | డిపిటి-1వ బూస్టర్ డోస్ | | | | |
| | ఓరల్‌పోలియో వాక్సిన్-6వ డోస్ | | | | |
| 5 సం॥ | డిపిటి-2వ బూస్టర్ డోస్ | | | | |
| | ఓరల్‌పోలియో వాక్సిన్-7వ డోస్ | | | | |
| 10 సం॥ | టిటి (టెటానస్)- 3వ బూస్టర్‌డోస్ | | | | |
| 15-16సం॥ | టిటి (టెటానస్)- 4వ బూస్టర్‌డోస్ | | | | |

# ముఖ్యసందేశాలు

1. రకరకాలైన ప్రమాదకరమైన రోగములనుండి వ్యాధినిరోధకము రక్షిస్తుంది. వ్యాధినిరోధకమును తీసుకొనని శిశువునకు పోషకలోపము కలుగదానికి, సామర్థ్యలోపంకలుగడానికి లేదా చనిపోవడానికి ఎక్కువ అవకాశముంటుంది.

2. వ్యాధినిరోధకము అత్యవసరమైనది. మొదటి సంవత్సరంలోనే అన్ని ప్రాథమిక వ్యాధి నిరోధకములను పూర్తి చేయవలెను.

3. రోగనిరోధకము యొక్క బూస్టర్ డోస్‌లను సమయసూచన ప్రకారముగా ఇవ్వవలసియున్నది.

4. ఎప్పుడవసరమైతే అప్పుడు ప్రొఫిలాక్టిక్ రోగనిరోధకమును ఇవ్వవలెను.

5. డాక్టర్ సలహాప్రకారము స్వల్ప అనారోగ్యానికి గురైన శిశువుకు రోగనిరోధకమిప్పించడం ఎంతో సురక్షితమైనది.

6. 15 నుండి 44 సంవత్సరముల వయస్సుగల ప్రతి స్త్రీకి టెటానస్ మరియు రుబెల్లా నుండి రక్షణకై వ్యాధినిరోధకమునివ్వవలెను.

# అనుబంధము - 3

## ప్రభుత్వము చేత ఇవ్వబడిన ప్రయోజనాలు

### సామర్థ్యలోప సర్టిఫికేట్ / మెడికల్ బోర్డు సర్టిఫికేట్ అత్యవసరము

ప్రభుత్వము చేత ఇవ్వబడిన ప్రయోజనాలు (సామర్థ్యలోప సర్టిఫికేట్ / మెడికల్ బోర్డు సర్టిఫికేట్ అత్యవసరము)

| ప్రయోజనాలలోని రకాలు | ప్రభుత్వము సమకూర్చే ప్రయోజనాలు | ఎవరి వద్దకు వేళ్లాలి |
|---|---|---|
| 1. ప్రయాణప్రయోజనములు | | |
| రైల్వేలు | కేంద్ర ప్రభుత్వము రైల్వే రాయితీలనిస్తుంది | సంబంధిత రైల్వేస్టేషనులలోని స్టేషను మాస్టరు వద్దకు |
| బస్సు | సంబంధిత రాష్ట్రప్రభుత్వాలు రాయితీలు లేదా ఉచిత బస్సుపాసును మార్గరక్షకుడితో కలుపుకొని సమకూరుస్తాయి. | సంబంధిత బస్సుడిపో |

| | | |
|---|---|---|
| 2. • విద్య | | |
| • ప్రత్యేక పాఠశాల లేక ఒక సమీకృత పాఠశాలలో ఉచిత విద్య | కేంద్ర ప్రభుత్వము | ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ సహాయము పొందుచున్న పాఠశాలలు లేక ప్రభుత్వ ఆర్థిక సహాయమును పొందుచున్న ప్రభుత్వేతర సంస్థలు. |
| • సామర్థ్యలోపముగల శిశువు విద్యకై ఉపకారవేతనా పథకములు | రాష్ట్ర ప్రభుత్వము | జాల్లా పునరావాస కార్యాలయము, సాంఘిక సంక్షేమ కార్యాలయము, వికలాంగపునరావాస కార్యాలయము, |
| • ప్రత్యేక పాఠశాలలు | రాష్ట్ర ప్రభుత్వము | |
| 3. పునరావాసము • ప్రత్యేక పాఠశాలలు లేక శిక్షణా కేంద్రములను స్థాపించుటకు సహాయము | కేంద్ర ప్రభుత్వము | భారత ప్రభుత్వ సామాజిక న్యాయ మరియు సాధికారతామంత్రిత్వశాఖ (వికలాంగతా విభాగము) శాస్త్రిభవన్, న్యూఢిల్లీ. |
| • సహాయకములు మరియు సాధనోపకరణముల కొనుగోలుకైసహాయము | కేంద్ర ప్రభుత్వము | పైవలెనే |
| • వయస్సు రాయితీ మరియు వయస్సు సడలింపుతో ఉద్యోగ రక్షణ | కేంద్ర ప్రభుత్వము | ప్రభుత్వ మరియు పబ్లిక్ రంగ సంస్థల గ్రూప్ 'సి' మరియు 'డి' ఉద్యోగాలలో 1% రిజర్వుగావింపబడినది. |

| | | |
|---|---|---|
| 4. కస్టమ్స్ సుంకాలు<br>• సామర్థ్యలోపము గలవారికి ఉపయుక్తమైన ప్రత్యేక వస్తువులు కస్టమ్స్‌సుంకాలు నుండి మినహాయింపబడినవి. | కేంద్ర ప్రభుత్వము | సంబంధిత విమానాశ్రయము |
| 5. వివిధ సహాయాలు<br>• స్వయం ఉపాధి<br>21-30 సం॥ వయస్సు గలిగి మెట్రిక్యులేషను విద్యార్హత మరియు 50,000 వార్షికాదాయము కంటెతక్కువ గలవారికి పెట్రోలు బంకులు మరియు గ్యాస్ ఏజన్సీల కేటాయింపు. | కేంద్ర ప్రభుత్వము | సంబంధిత రాష్ట్ర ప్రభుత్వము యొక్క సంక్షేమ శాఖ యొక్క జిల్లా స్థాయి కార్యాలయము |
| • జాతీయ అవార్డుల పథకము | రాష్ట్ర మరియు కేంద్రప్రభుత్వము | పైవాటివలెనే |
| • ప్రత్యేక ఉపాధి కేంద్రము | రాష్ట్ర ప్రభుత్వము | పైవాటివలెనే |

| | | |
|---|---|---|
| • ఉపకార వేతనా పథకము విద్యార్థులకు ఉపకారవేతనములు ఇవ్వబడును | కేంద్రప్రభుత్వము | సంక్షేమ శాఖ |
| • భత్యములు<br>వికలాంగులైన పిల్లల తల్లిదండ్రులు, ప్రభుత్వ సంస్థలలో పనిచేయుచున్నయెడల వారికి చదువుల అలవెన్సు, ఆదాయపుపన్ను తగ్గింపు మరియు పింఛను ఇవ్వబడును. | కేంద్రప్రభుత్వము | ఆదాయపు పన్ను శాఖ |
| • గ్రుడ్డివారైన కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు ప్రయాణపు భత్యా. | | |
| 6. పోస్టేజి<br>సాహిత్య ప్యాకేజీలు (7 కి.గ్రా) పోస్టేజీ చెల్లింపు నుండి మినహాయింపడినవి (కేవలము రోడ్డు మార్గము ద్వారా) | కేంద్రప్రభుత్వము | సంబంధిత పోస్టాఫీసు |

| | | |
|---|---|---|
| 7. దూరసంచారము<br>సాధారణ టెలిఫోను రెంటులో 50% రాయితీతో టెలిఫోను కనెక్షన్<br><br>గ్రామీణ ప్రాంతాలలో మిడిల్ స్కూలు నగర ప్రాంతాలలో మెట్రిక్యులేషను ఉత్తీర్ణులై దృషిలోపముగల మరియు కండరాల లోపము గలిగిన వారికి ఎస్‌టి డీ / పీసీఓల కేటాయింపు | కేంద్రప్రభుత్వము | సంబంధిత ప్రాంతాలలోని టెలిఫోను శాఖ |

కేంద్రప్రభుత్వము / సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయానుసారము.

# వికలాంగులైన వ్యక్తుల కొఱకు పనిచేయు ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన అధిక సమాచారము

# భారతీయ పునరావాస పరిషత్

భారతీయ పునరావాస పరిషత్తు (RCI) 1993లో సంవిధాయక ప్రధానాంగరూపమున క్రింది ఉద్దేశ్యములతో సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రి శాఖ యొక్క పరిపాలనా నియంత్రణాంతర్గతముగా స్థాపింపబడినది.

1. సామర్థ్యలోపము గలవారి పునరావాస క్షేత్రంలో శిక్షణా పద్ధతులు మరియు కార్యక్రమములను క్రమబద్ధీకరించుట.

2. సామర్థ్యలోపము గలవారితో వ్యవహరించేవారికొరకు వివిధ వర్గాలకు చెందిన నిపుణులకు విద్య మరియు శిక్షణకు సంబంధించిన కనీస స్థాయి నిర్ధారించుట.

3. ఈ ప్రమాణాలు దేశమంతా వున్న అన్ని శిక్షణా సంస్థలలో ఒకే విధముగా నుండునట్లు క్రమబద్ధీకరించుట.

4. సామర్థ్యలోపము గలవారి పునరావాస రంగమున డిగ్రీ / డిప్లమా / సర్టిఫికెట్ కోర్సులను నిర్వహించే సంస్థలు / విశ్వవిద్యాలయములను గుర్తించుట మరియు ఎక్కడైనా సౌకర్యములు సంతృపిగా లేనియెడల వాటి గుర్తింపునురద్దుపరచుట.

5. పరస్పరము ఇచ్చి పుచ్చుకునే పద్ధతిలో విదేశీ విశ్వ విద్యాలయములు / సంస్థలు ప్రదానముగావించే డిగ్రీ / డిప్లమా / సర్టిఫికేట్లను గుర్తించుట.

6. క్వాలిఫికేషనుగల పునరావాస అర్హతా ఆధారితుల యొక్క కేంద్ర పునరావాస, రిజిష్టరును నిర్వహించుట.

7. వికలాంగతా రంగమున పనిచేయుచున్న సంస్థల యొక్క సహకారముతో పునరావాస విద్య కొనసాగేటట్లు ప్రోత్సహించుట.

మెంబర్ సెక్రటరీ
భారతీయ పునరావాస పరిషత్
23 'ఎ' శివాజీనగర్
న్యూఢిల్లీ - 110015
టెలి : 5911964 / 5911965
ఇ-మెయిల్: rehabstd@nde.vsnl.net.in

# వికలాంగుల జాతీయ నిధి

స్వయం శ్లాఘన, సెరిబ్రల్ పాల్సీ, బుద్ధిమాంద్యము మరియు బహుళ వికలాంగతలతో బాధితులైన వారి సంక్షేమం కొఱకు ఈ నడుమనే పార్లమెంటు ద్వారా జాతీయ నిధి ఏర్పాటు చేయబడినది.

## ఉద్దేశ్యములు:

- వికలాంగులైనవారు స్వతంత్రముగాను, వీలైననంత పరిపూర్ణిముగాను తమలోను మరియు తమ సమాజానికి అతి దగ్గరగాను నివరించడానికి యోగ్యులుగాను, సమర్థులుగాను చేయుట.
- తమకుటుంబములోనే, వికలాంగులైనవారిని ఉండేటట్లు చూడడానికి సౌకర్యములను కలిగించుట కొరకు బలపరచుట.
- వికలాంగులైనవారి కుటుంబములో సంకటస్థితి ఏర్పడి నపుడు సహాయ ఆధారిత సేవలనందించుట కొరకు రిజిష్టర్డు సంస్థలకు సహాయపడుట.
- కుటుంబ సహాయములేని వికలాంగులైన వ్యక్తుల సమస్యలను పరిష్కరించుట.
- వికలాంగులైన వ్యక్తుల యొక్క తల్లిదండ్రులు లేక సంరక్షకులు మరణించినయెడల వారిని చూచుకొనుట, సంరక్షించుటకొరకై మార్గములను వెదకుట.
- రక్షణ కావలసిన వికలాంగులైన వ్యక్తుల కొఱకు సంరక్షకులను మరియు ధర్మకర్తల నియామకమునకై విధానములను సిద్ధ పరచుట.
- వికలాంగులైన వ్యక్తుల హక్కుల పరిరక్షణ మరియు పరిపూర్ణభాగస్వామ్యమునకై సమానఅవకాశములను కలిగించుట సులభము చేయుట.

జాయింట్ సెక్రటరీ (డిడి)
సామాజికన్యాయ మరియు సాధికారతా మంత్రిత్వశాఖ
శాస్త్రి భవన్, న్యూఢిల్లీ-110 001
టెలి: 3381641 ఫ్యాక్స్: 3388152

# జాతీయ వికలాంగ ఆర్థికాభివృద్ధి సంస్థ

జాతీయ వికలాంగ ఆర్థికాభివృద్ధి సంస్థ 1997వ సంవత్సరము, జనవరి 24వ తేదిన భారత ప్రభుత్వముచే ఈ క్రింది ఉద్దేశ్యములతో స్థాపింపబడినది.

- వికలాంగలైన వ్యక్తుల యొక్క ప్రయోజనమునకై ఆర్థికాభివృద్ధి కార్యక్రమఘులను పెంపొందించుట.
- వికలాంగలైన వ్యక్తుల యొక్క ఆర్థిక పుసరావాసమునకై స్వయం ఉపాధి మరియు ఇతర కార్యక్రమములను ప్రాయోజిత పరచుట.
- గ్రాడ్యుయేట్ మరియు ఉన్నత స్థాయి వరకు గల సాధారణ / వృత్తి / సాంకేతిక విద్యా శిక్షణకై వికలాంగులైన వారికి, ఋణ సదుపాయములను సమకూర్చుట.
- ఉత్పాదన యూనిట్ల యొక్క సరియైన నైపుణ్యము, నిర్వహణ సామర్థ్యమును పెంచుటకు వికలాంగులలో తగిన సాంకేతిక నైపుణ్యములను, నేర్పులను ఉన్నతి గావించుటకై సహకరించుట.
- వికలాంగులైన వారికి, స్వయం ఉపాధి గలవారికి / రిజిష్టర్డు కర్మాగారముల యొక్క వృత్తుల సమూహామునకు / కంపెనీలకు / సహకార సంస్థలకు, వారిద్వారా తయారుగావింపబడిన వస్తువులకు మార్కెట్టును కల్పించుట మరియు ముడి పదార్థములను పొందుటలోగల, బలహీనతలను తొలగించుటకు సహాయపడుట.

18-55 సంవత్సరముల నడుమ వయస్సు మరియు 40% లేక అంతకంటె ఎక్కువ వికలాంగత కలిగి, నగర ప్రాంతములో 60,000/- రూపాయల వార్షికాదాయము మరియు గ్రామీణ ప్రాంతములో 55,000/- రూపాయల వార్షికాదాయము కలిగి మరియు తగిన విద్య / సాంకేతిక వృత్తి క్వాలిఫికేషను గల ఏ భారతీయ పౌరుడైనను అప్లయి చేయుటకు అర్హుడు.

సంప్రదించండి:
**జాతీయ వికలాంగ ఆర్థికాభివృద్ధి సంస్థ**
రెడ్‌క్రాస్ భవన్, సెక్టర్ 12, మినిసెక్రటరీ ఎదురుగా
ఫరీదాబాద్-121002 (284311)

# అనుబంధము - 4

## సామర్థ్యలోపాల ప్రారంభిక
## గుర్తింపునకు పరిశీలనాపట్టిక

# దృష్టి పరీక్షా పరిశీలనా పట్టిక

సరియైన స్పందనకు చుట్టు గుండ్రని గీతగీయుము (అవును / కాదు)

| వయస్సు | అంశము | స్పందన |
|---|---|---|
| 0-3 నెలలు | మీ శిశువు కళ్లతో కాంతిని వెంబడిస్తాడా? | అవును/కాదు |
| | మీ శిశువు వస్తువుల మరియు మనుష్యుల ముఖములవైపు చూస్తాడా? | అవును/కాదు |
| | మీ శిశువు ధ్వనివచ్చిన వైపు చూస్తాడా? | అవును/కాదు |
| 3-6 నెలలు | చూపించినప్పుడు మీ శిశువు బొమ్మవైపు సమీపిస్తాడా? | అవును/కాదు |
| | కళ్లలో కళ్లు పెట్టినప్పుడు మీ శిశువు చూపుకలుపుతాడా? | అవును/కాదు |
| 6-9 నెలలు | మీ శిశువు అద్దములో తన ప్రతిబింబాన్ని చూసుకొని నవ్వుతాడా? | అవును/కాదు |
| | మీ శిశువు పూసలు మరియు గోలీలవంటి చిన్న వస్తువులను తీయగలడా? | అవును/కాదు |
| 9-12 నెలలు | మీ శిశువు చేతులోనున్న వస్తువులను సంబాళించుకొని వాటి వివరములపై దృష్టినిలుపుతాడా? | అవును/కాదు |
| | మీ శిశువు నమస్తే లేదా బై బై వంటి చిన్నపనులను అనుకరిస్తాడా? | అవును/కాదు |
| | మీ శిశువు (ప్రాకుచున్నపుడు లేక కదలుచున్నప్పుడు) అవరోధములను అధిగమించగలడా? | అవును/కాదు |
| 12-24 నెలలు | మీ శిశువు అడిగినప్పుడు చిత్రముల మీద ఆసక్తి కనబరుస్తాడా? మరియు అడిగినపుడు వాటిని చూపిస్తాడా? | అవును/కాదు |
| | మీ శిశువు నిలువు మరియు అడ్డగీతలను అనుకరిస్తాడా? | అవును/కాదు |
| 24-36 నెలలు | మీ శిశువు వృత్తము మరియు త్రికోణము వంటి సరళ ఆకారములను పోల్చగలడా? | అవును/కాదు |
| | మీ శిశువు ఒక వృత్తాకారమును కాపీ చేయగలడా? | అవును/కాదు |

ఒక వేళ స్పందనలు “ కాదు” తో వున్నను లేదా మీరు దృష్టి సమస్యను అనుమానించినను వెంటనే శిశువును తీసుకొనివెళ్లి డాక్టరును సంప్రదించండి.

# శిశువులలో వినికిడి పరిశీలనాపట్టిక

సరియైన స్పందనకు చుట్టూ గుండ్రని గీతగీయుము (అవును/కాదు)

| వయస్సు | అంశము | స్పందన |
|---|---|---|
| 0-3 నెలలు | మీ శిశువు భయంకరమైన ధ్వనులను వినిమేలుకుంటాడా?<br>మీ శిశువు భీషణధ్వనులను వినిఉల్కిపడతాడా? లేక ఏడుస్తాడా? | అవును/కాదు<br>అవును/కాదు |
| 3-6 | మీ శిశువు మృదువైన ధ్వనులను వింటాడా?<br>మీ శిశువు తల్లి ధ్వనిని గుర్తిసాడా?<br>మీ శిశువు ఆడటము ఆపి మాట ధ్వనులను విన్నట్లు కనిపిస్తాడా?<br>మీ శిశువు మాట్లడే వ్యక్తి వైపు తిరుగుటకు ప్రయత్నిస్తాడా? | అవును/కాదు<br>అవును/కాదు<br>అవును/కాదు<br>అవును/కాదు |
| 6-9 నెలలు | మీ శిశువు తన పేరును పిలిచినపుడు ప్రతిక్రియ వ్యక్తముచేస్తాడా?<br>మీ శిశువు ఏవైపు నుండి ధ్వనివస్తున్నదో ఆవైపు తన తలను త్రిప్ప గలుగుతాడా? | అవును/కాదు<br>అవును/కాదు |
| 9-12 నెలలు | మీ శిశువు క్రొత్త ధ్వనులను విన్నపుడు అవి వచ్చినవైపు వెదకుట లేక చూడగలుగుతాడా?<br>మీరు పిలిచినపుడు శిశువు మీవైపు చూస్తాడా?<br>ఇక్కడికి రా, నీకు ఇంకా ఏమైనా కావాలా? వంటి సరళ ఆదేశాలకు మీ శిశువు స్పందిస్తాడా? | అవును/కాదు<br>అవును/కాదు<br>అవును/కాదు |
| 12-18 నెలలు | మీ శిశువు ఇంటి డోర్‌బెల్ / రైలు, మొరుగుతున్న కుక్క / కారు హారన్ యొక్క ధ్వనులలోని భేదాన్ని గమనిస్తాడా?<br>మీరు ఇంకొక గదిలో నుండి పిలిచినపుడు మీ శిశువు మీ ధ్వనిని వింటాడా? | అవును/కాదు<br>అవును/కాదు |

# శిశువులలో మాట పరిశీలనా పట్టిక

| వయస్సు | అంశము | స్పందన |
|---|---|---|
| సుమారు 6-8 | శిశువు ఆహ్ ... ఆయీ.. వంటి ధ్వనులను చేయగలడు | అవును/కాదు |
| సుమారు 9-10 నెలలు | శిశువు ధ్వనులను చేయగలడు, ప్రశ్నలడుగుట మరియు అధికారముతో అడుగుటకు భాషను సాధించే ధ్వనులను ఉచ్చరిస్తాడు | అవును/కాదు |
| సుమారు 10-12 నెలలు | శిశువు దాదా, మామావంటి మొదటి పదమును అర్ధముతో సహా మాట్లాడా గలుగుతాడు | అవును/కాదు |
| సుమారు 12-18 | తన అవసరాలు తెలియ జేయడానికి శిశువు మాటలను ఉపయోగిస్తాడు | అవును/కాదు |
| సుమారు 18-24 నెలలు | శిశువు చక్కగా అమర్చబడిన వాక్యాలలో మాట్లాడ గలుగుతాడు | అవును/కాదు |
| | శిశువు పరిసరాలలోనున్న వస్తువుల పేర్లు చెప్పగలుగుతాడు | అవును/కాదు |
| | శిశువు పుస్తకములోని సులభమైన బొమ్మలపేర్లు చెప్పగలుగుతాడు | అవును/కాదు |
| సుమారు 24-30 నెలలు | శిశువు అతని యొక్క లేదా ఆమె యొక్క పేరు చెప్పగలుగును | అవును/కాదు |
| సుమారు 30-36 నెలలు | చిన్న, పెద్ద, పొట్టి, పొడుగు, చల్లని, వెచ్చని వంటి సంకల్పాలను శిశువు చెప్పగలుగుతాడు | అవును/కాదు |

ఈ పరిశీలనాపట్టిక వినికిడిలోపము వలన మాట్లాడుటలో సమస్యలుగల శిశువులకు ప్రత్యేకముగా ఉపయోగింపవచ్చును.

# మోటారు మైలు రాళ్ల పరిశీలనా పట్టిక

| వయస్సు | అంశము | స్పందన |
|---|---|---|
| 2-6 నెలలు | శిశువు మెడను నిటారుగా నిలుపగలడా? | అవును/కాదు |
| 5-10 నెలలు | శిశువు సహాయము లేకుండా కూర్చోగలడా? | అవును/కాదు |
| 9-14 నెలలు | శిశువు సహాయము లేకుండా నిలబడగలడా? | అవును/కాదు |
| 10-20 నెలలు | శిశువు బాగా నడువగలడా? | అవును/కాదు |

## మానసిక వికలాంగతగల శిశువుల పరిశీలనా పట్టిక

| దశ సంఖ్య | శిశువు యొక్క అభివృద్ధి | సామాన్య అభివృద్ధి యొక్క ఆయుశ్రేణి | వరకు ప్రాప్తించని ఆలస్య అభివృద్ధి |
|---|---|---|---|
| 1 | పేరుకు/ ధ్వనికి/ శిశువు స్పందించగలడా? | 1-3 నెలలు | 4వ నెల |
| 2 | ఇతరులను చూచి శిశువు నవ్వగలడా? | 1-4 నెలలు | 6వ నెల |
| 3 | శిశువు తలను నిటారుగా నిలుపగలడా? | 2-6 నెలలు | 6వ నెల |
| 4. | శిశువు సహాయము లేకుండా కూర్చోగలడా? | 5-10 నెలలు | 12వ నెల |
| 5. | శిశువు సహాయము లేకుండా నిలబడగలడా? | 9-14 నెలలు | 18వ నెల |
| 6. | శిశువు బాగా నడువగలడా? | 10-20 నెలలు | 20వ నెల |
| 7. | 2-3 పదాల వాక్యాలను మాట్లాడగలడా? | 16-30 నెలలు | 20వ నెల |
| 8. | శిశువు స్వయంగా తిన/త్రాగ గలడా? | 2-3 సంవత్సరాలు | 4వ సంవత్సరము |
| 9. | శిశువు తన పేరు చెప్పగలడా? | 2-3 సంవత్సరాలు | 4వ సంవత్సరము |
| 10. | శిశువు దొడ్డికి వెళ్లగలడా? | 3-4 సంవత్సరాలు | 4వ సంవత్సరము |
| 11. | శిశువు సామాన్యబాధలను తప్పించుకొనగలడా? | 3-4 సంవత్సరాలు | 4వ సంవత్సరము |